అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 19-07-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 200 | Published fromHyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



యూపీలో రైలు ప్రమాదం

- నలుగురి మృతి.. 30 మందికి గాయాలు 6లో..



రైతు రుణమాఫీ చెక్కును అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి,మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, పొన్నం, తదితరులు

మాటిచ్చాం.. మాఫీ చేశాం

11 లక్షల మంది రైతులకు రూ.లక్షలోపు రుణాలు మాఫీ

- రూ.6,098.93 కోట్లు విడుదల
- ఆగస్టులోపు రెండు విడుతల్లో మిగతా రుణాలకూ చెల్లింపులు
- కాంగ్రెస్ మాటిస్తే శిలాశాసనమే
- వరంగల్‌లో రాహుల్ కృతజ్ఞత సభ : పంటరుణాల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

అన్నదాత కండ్లల్లో ఆనందం చూస్తున్నాం | **ఇది మన దేశ చరిత్రలో మైలురాయి**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"రైతును రాజును చేయాలనే సంకల్పంతో మా ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. వ్యవసాయం దండుగ కాదు.. పండుగ అనే విధంగా పరిస్థితిని మారుస్తున్నాం. మే 6, 2022న వరంగల్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఏక కాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తున్నాం. మొదటి విడతగా ఈ రోజు రాష్ట్రంలోని 10,84,050 రైతు కుటుంబాలకు చెందిన 11,50,193 రుణ ఖాతాల్లో రూ.6,098.93 కోట్లను జమ చేశాం. ఆగస్టులోపు రెండు విడుతల్లో మిగతా మొత్తాన్ని చెల్లించి రైతులను రుణ విముక్తుల్ని చేస్తాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో గురు వారం పంట రుణమాఫీ పథకం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో పాటు సీఎస్ పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమన్వయం చేశారు. రుణమాఫీపై రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లోని అన్నదాతలతో ...6లో

23 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- 24న మండలి ప్రారంభం
- 25న పూర్తి స్థాయి పద్దును ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

వివరాలు 6లో

పరీక్షా కేంద్రం.. నగరాల వారీగా

వెల్లడించాలి

అభ్యర్థుల గుర్తింపును బహిర్గతం చేయొద్దు

- 20న నీట్-యూజీ ఫలితాలపై ఎన్టీఏకు సుప్రీంకోర్టు ఆదేశం



వివరాలు 15లో..

ప్రశాంతంగా డీఎస్సీ పరీక్షలు

మొదటిరోజు 82శాతం హాజరు

- సెప్టెంబర్‌లో ఫలితాల విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ) రాతపరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి సారిగా ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో ఈ పరీక్షలను పాఠశాల విద్యాశాఖ నిర్వహిస్తున్నది. గురువారం మొదటిరోజు తొలివిడతకు ...6లో



నియామక పరీక్షలో రిగ్గింగ్

భారీగా అవకతవకలు | కేంద్రాల్లో ఇతరుల హల్‌చల్

- పత్తా లేని సిబ్బంది
- దొంగ చేతికే తాళం ఇచ్చిన కేంద్ర సంస్థ

నిర్వాహకులకు బీజేపీతో సంబంధాలు

- ప్రధాని నేతృత్వంలోని సీఎస్ఐఆర్‌పై తాజా ఆరోపణలు

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నేతృత్వంలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ (సీఎస్ఐఆర్)లో సెక్షన్ ఆఫీసర్ (ఎస్ఓ), అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్ఓ) ఉద్యోగుల నియామకం కోసం నిర్వహించిన పరీక్షల్లో పెద్ద ఎత్తున రిగ్గింగ్, అవకతవకలు జరిగాయంటూ దేశవ్యాప్తంగా తాజాగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నియామకాల కోసం జరిపిన పరీక్షల తొలి దశపై వివిధ రాష్ట్రాల్లో పోలీసులు ఇప్పటికే విచారణ ప్రారంభించారు. అయితే ఈ నెల 7న దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో నిర్వహించిన రెండో దశ పరీక్షలో కూడా అవకతవకలు, నిర్వహణ లోపం చోటుచేసుకున్నాయని తాజాగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అనేక పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకొని వెళ్లారని, బహిరంగంగా వీడియోలు తీశారని 'ది వైర్' హిందీ పోర్టల్ పరిశోధన జయటపెట్టింది. పరీక్షా కేంద్రాల్లో పెద్ద ఎత్తున శబ్దాలు వినిపించాయి. కలకలం చెలరేగింది. కేంద్రాల్లోకి ఇతరులు కూడా ప్రవేశించి హల్‌చల్ చేశారు. పరీక్ష నిర్వహణలో భారీగా అవకతవకలు జరిగాయని దీనిని బట్టి అర్థమవుతోంది. కొన్ని చోట్ల సూపర్‌వైజర్లు, ఇతర ఉద్యోగుల జాడే కన్పించలేదు. సోషల్ మీడియాలో కన్పించిన దృశ్యాలు, వీడియోలను చూస్తుంటే అది ఓ ప్రముఖ ప్రభుత్వ సంస్థ నిర్వహించిన నియామక పరీక్ష మాదిరిగా కన్పించలేదు.

యూపీ బ్లాక్‌లిస్టులో పెట్టినా...

కొన్ని చోట్ల పరిస్థితి చేయి దాటిపోవడంతో పోలీసులను ...15లో



రైతులకు కొత్త రుణాలివ్వండి

రుణాల మంజూరులో ఉదాసీనత తగదు

- రుణమాఫీ డబ్బులను ఇతర అప్పులకు జమ చేయొద్దు
- లీడ్ బ్యాంక్ పెద్దన్న పాత్ర పోషించాలి
- రూ.రెండు లక్షలకు పైబడిన రుణాలను రికవరీ చేసుకోవాలి
- ఏకకాలంలో రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మక నిర్ణయం : బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతుల రుణమాఫీ కింద మంజూరైన నిధులను జమ చేసిన తర్వాత రైతులకు కొత్త పంట రుణాలివ్వాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. రుణమాఫీ డబ్బులను ఇతర అప్పులకు జమ చేయొద్దని సూచించారు. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రుణాల మంజూరులో ఉదాసీనత తగదని బ్యాంకర్లను కోరారు. రెండు లక్షలకు పైబడిన రుణాల ...15లో

బొగ్గుబావుల వేలం రద్దు చేయాలి

కదిలిన కార్మిక సంఘాలు

- రాజ్‌భవన్ ముట్టడికి యత్నం
- అడ్డుకున్న పోలీసులు
- ఖైరతాబాద్, నెక్లెస్‌రోడ్ వద్దే నేతలను అరెస్టు చేసిన వైనం
- ఉద్రిక్తతకు దారితీసిన నిరసన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సింగరేణి బొగ్గుబావుల ప్రయివేటీకరణకు నిరసనగా కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు గురువారం చేపట్టిన చలో రాజ్‌భవన్ కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఖైరతాబాద్ మెట్రోస్టేషన్, నెక్లెస్‌రోడ్ ఎంఎంటీఎస్ రైల్వేస్టేషన్ నుంచి ప్రదర్శనగా రాజ్‌భవన్‌కు బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులను పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టు చేశారు. కనీసం రాజ్‌భవన్ వద్దకొచ్చి నిరసన తెలియజేసే అవకాశం కూడా ఇవ్వలేదు. ఖైరతాబాద్, నెక్లెస్‌రోడ్ వద్ద దొరికిన వారిని దొరికినట్టుగా అరెస్టు చేశారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు ...8లో



రాజ్‌భవన్ వద్ద పోలీసుల అదుపులోకి సీఐటీయూ నేతలు జె.వెంకటేశ్, పాలడుగు భాస్కర్ తదితరులు

గ్రూప్-2 వాయిదా?

- నేడు అధికారికంగా ప్రకటన
- పోస్టుల పెంపు అంశం సీఎం దృష్టికి తీసుకెళ్తాం :అభ్యర్థులతో ఎంపీ చామల, ఎమ్మెల్సీ వెంకట్

వివరాలు 7లో..

రుణమాఫీ పేరిట

రేవంత్ సర్కార్ మోసం

- ఎక్స్ వేదికగా స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వివరాలు 15లో..



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఆశాలు

కనీస వేతనం రూ. 18 వేలివ్వాలి

ఎమ్మెల్యేల ఇండ్లు, క్యాంప్ ఆఫీసులను ముట్టడించిన ఆశాలు

- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ : తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు

నవతెలంగాణ- విలేకరులు

కనీస వేతనం రూ.18 వేలుగా నిర్ణయించి.. ప్రతి నెలా 1వ తేదీనే వేతనాలు చెల్లించాలని, ఆశాలకు పరీక్ష పెట్టే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ఎమ్మెల్యేల ఇండ్లు, క్యాంప్ ఆఫీసులను ముట్టడించారు. భారీ ర్యాలీ తీశారు. వినతిపత్రాలు అందజేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యేలు.. అసెంబ్లీలో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నల్లగొండ జిల్లా దేవరకొండలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు వినతి పత్రం అందజేశారు. నల్లగొండ ఎమ్మెల్యే, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆశాలు వినతిపత్రం అందజేశారు. మిర్యాలగూడలో ...8లో



4 లక్షల బిల్లులు.. రూ.40 వేల కోట్ల బకాయిలు

- పూర్తి స్థాయి బడ్జెట్‌కు అసలు సిసలు సవాళ్లివే
- అధిగమించేందుకు అప్పులే శరణ్యమా..?
- ఆదాయ, వ్యయాల సమతూకమే విత్తమంత్రికి చిక్కుముడి

పదేండ్లలో పేరుకుపోయిన పెండింగులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల నిర్వాకం వల్ల రూ.30 వేల కోట్ల మేర బిల్లులు పేరుకుపోయాయి. అవి మాకు పెనుభారంగా మారాయి. వాటిని చెల్లించటంతోపాటు, అప్పులు, వాటికయ్యే వడ్డీలను కట్టటమే మాకు పెద్ద సవాల్...' కొద్ది రోజుల క్రితం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలివి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఆర్థికశాఖ ఉన్నతాధికారులు లెక్కలేయగా... డిప్యూటీ సీఎం చెప్పిన దానికంటే ఎక్కువగా పెండింగ్ బిల్లులు పేరుకుపోయాయని తేలింది. 2014 నుంచి 2023 డిసెంబరు వరకు మొత్తం నాలుగు లక్షల బిల్లులకుగాను ప్రభుత్వం రూ.40 వేల కోట్ల మేర బకాయి పడిందని ఆ లెక్కల్లో తేలింది. విద్యుత్ సంస్థలకు ఇచ్చే బిల్లులు, ఆర్టీసీకి ఇవ్వాల్సిన రాయితీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులు, వివిధ హాస్టళ్లలో విద్యార్థులకు మెస్ బిల్లులు, ఆరోగ్య శ్రీ, పాలీహౌస్, గ్రీన్‌హౌస్‌లు, సర్పంచులు, కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన బిల్లులన్నీ కలిపి రూ.40 వేలకు చేరాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఈనెల 25న ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఈ బకాయిలు, పెండింగ్ బిల్లులే సర్కారుకు అసలు సిసలు సవాళ్లుగా మారనున్నాయి. పద్దులో వీటిని ఏ రకంగా పొందుపరుస్తారు? వాటిని చెల్లించేందుకు ఎలాంటి ఆదాయ మార్గాలను ఎంచుకుంటా రనేది ఇప్పుడు చర్చనీయాంశమవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన రైతు రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అవసరమవుతాయి. రైతు భరోసా ...8లో





భద్రాద్రిలో భారీ వర్షాలు

పెద్దవాగు ప్రాజెక్ట్ గేట్లన్నీ ఎత్తివేత

- తెరుచుకున్న తాలిపేరు, కిన్నెరసాని గేట్లు
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- హెలికాప్టర్ సహాయంతో కాపాడిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందం

వివరాలు 8లో

కూతురిపై తండ్రి లైంగిక దాడి

- మేడిపల్లి పోలీసుల అదుపులో నిందితుడు

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. జీవితాంతం రక్షణగా ఉండాల్సిన కన్న తండ్రే కుమార్తెపై దారుణానికి ఒడిగట్టాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లిలోని సాయినగర్‌లో ఓ వ్యక్తి తన కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న అతని కూతురు ఇటీవల ఇంటికి వచ్చింది. అయితే, బుధవారం రాత్రి ఇంట్లో తల్లి లేని సమయంలో బాలికపై తండ్రి లైంగికదాడి చేశాడు. విషయం పక్కింటి మహిళకు తెలియడంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడిని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరిలిస్తామని పోలీసులు తెలిపారు.

అప్పుల వేటలో ఆర్డీసీ

- రూ.3000 నుంచి రూ.4000 కోట్ల సేకరణ
- త్వరలో ఫైలు సీఎంకు
- ఇప్పటికే ఉన్న అప్పులు రూ.2500 కోట్లు
- ట్రిబుల్ ఆర్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని సర్కారు ప్రయత్నాలు ప్రారంభించింది. పంచాయతీరాజ్ శాఖ రోడ్ల దగ్గర నుంచి రోడ్లు, భవనాల శాఖ రోడ్ల వరకు మరమ్మతులు చేయడం, అవసరమైతే కొత్తవి నిర్మించేందుకు రంగం సిద్ధం చేస్తున్నది. వర్షాలు, వరదలకు కొట్టుకుపోయిన రోడ్లను బాగుచేయాలని భావిస్తున్నది. నిధుల సేకరణ కోసం మార్గాలను అన్వేషిస్తున్నది. మరోమారు అప్పులు తెచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం అధికార యంత్రాంగం పావులు కదుపుతున్నది. తెలంగాణ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఆర్డీసీ) ద్వారా ఇంకోసారి అప్పులు తెచ్చి రోడ్లను అద్దంలా మెరిపించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందుకు సంబంధించి ఫైలు ఆర్డీసీ ద్వారా త్వరలోనే ప్రభుత్వానికి వెళ్లనుంది. గత తొమ్మిదేండ్ల కాలంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా బీఆర్ఎస్ సర్కారు రూ.3500 కోట్ల మేర అప్పులు తెచ్చింది. ఇందులో రూ. 1000 కోట్ల మేర వడ్డీలు, అసలు కింద చెల్లించింది. ఇంకా రూ. 2500 కోట్లు కట్టాల్సి ఉంది. గతంలో ప్రపంచ బ్యాంకు నిధులతో రోడ్డు నిర్మాణ కార్యక్రమాలు నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రపంచ బ్యాంకు నుంచి అప్పులు చేయకూడదని విధానపరమైన నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో వాణిజ్య బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చిన విషయం విదితమే. తాజా కాంగ్రెస్ ప్రభుత్వం రీజినల్ రింగు రోడ్డు(ఆర్ఆర్ఆర్)ను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది. ఎలాంటి పరిస్థితిలోనూ తమ హయాంలో ఆర్ఆర్ఆర్ పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఈమేరకు సంబంధిత శాఖ అధికారులు సైతం కేంద్రంపై ఒత్తిడి చేస్తున్నారు. పదే పదే ఢిల్లీ పర్యటనలు చేస్తూ నిధుల సాధనకు కృషి చేస్తున్నారు. ఆర్ఆర్ఆర్ నార్త్, సౌత్ అని కాకుండా ఒకటే వింగ్ కింద నిర్మించాలని సీఎం కేంద్రానికి సూచించిన సంగతి తెలిసిందే. అలాగే ఆర్ఆర్ఆర్ కోసం అవసరమైన ప్రాథమిక నిధులను సైతం సమకూరుస్తామని కేంద్రానికి హామీ ఇచ్చింది. భూసేకరణ పరిహారంలో సగం భరించేందుకు అంగీకారం తెలిపింది. ఈనేపథ్యంలో ఆర్డీసీ కార్యకలాపాలు పునరుద్ధరించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఆర్డీసీ ద్వారా రూ. 3000 నుంచి రూ. 4000 కోట్ల వరకు అప్పులు తెచ్చి ఆర్ఆర్ఆర్‌కు వెచ్చించే ఉద్దేశంతో సర్కారు ఉన్నట్టు తెలిసింది. గతంలో ఇన్నర్ రింగు రోడ్డుతోపాటు ఔటర్ రింగు రోడ్డు సైతం కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే నిర్మించామని మంత్రులు అంటున్నారు. ఇప్పుడు ఆర్ఆర్ఆర్ సైతం తమ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభించి పూర్తిచేస్తామనీ, ఇందుకోసం ఢిల్లీతో రాజీలేని పోరాటం చేస్తామని అభిప్రాయపడుతున్నారు. గతంలో కార్పొరేషన్ ద్వారా అప్పులు తెచ్చి, వర్కింగ్ ఏజెన్సీలు, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేవారు. అదే పద్ధతిని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించనుందని రోడ్లు, భవనాల శాఖ కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

28 మిలియన్ల జంటల్లో సంతానోత్పత్తి సమస్యలు

- డాక్టర్ జ్యోతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో 28 మిలియన్ల మంది సంతానోత్పత్తి సమస్యలను ఎదుర్కొంటున్నారని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి.బుడి తెలిపారు. ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం కోసం ఉద్దేశించిన అవగాహనా ప్రచార కార్యక్రమాలను ఆమె శుక్రవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ప్రారంభించారు. టుగెదర్ ఇన్ ఐవీఎఫ్ ప్రచార లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ థర్మీ థియేటర్ భాగస్వామ్యంతో వీధి నాటకాలు, ఇతర కార్యకలాపాల ద్వారా వంధ్యత్వం ఐవీఎఫ్ చికిత్సల గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ఒత్తిడి, ఊబకాయం తదితర వాటి కారణంగా సంతానోత్పత్తి సమస్యలు ఎక్కువవుతున్నాయని చెప్పారు. సంతానోత్పత్తి చికిత్సలు చేయించుకుంటున్న వారికి ఆశ కలిగించేలా మ్యూజిక్ ఆఫ్ హోప్‌ను పరిచయం చేస్తున్నట్టు ఆమె తెలిపారు.

ములుగు డీఎంహెచ్‌వోకు మంత్రి దామోదర అభినందనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కిలోమీటర్ల కొద్దీ అడవుల్లో నడిచి వెళ్లి గిరిజనులకు స్వయంగా వైద్యసేవలందించిన ములుగు జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్యకు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందనలు తెలిపారు. కొండలు ఎక్కి, వాగులు దాటి ఆదివాసీలకు వైద్యసేవలు అందించడాన్ని స్వాగతిస్తూ డీఎంహెచ్‌వో సేవలను కొనియాడారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకుని ఇతర జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాలతో పాటు గిరిజనులకు వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నిర్మూలనకు వైద్యులు, వైద్యాధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని రాజనర్సింహ తెలిపారు.

'పెద్దవాగు'పై మంత్రి పొంగులేటి పర్యవేక్షణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెద్దవాగు ఘటన నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిస్థితిపై పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఆయన హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసి అక్కడి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌తోనూ మంత్రి స్వయంగా మాట్లాడారు. మంత్రి విజ్ఞప్తి మేరకు, ఆ వాగులో చిక్కుకున్న 30 మంది కూలీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా రెండు హెలికాప్టర్లను ఏర్పాటు చేసి రక్షించింది. సహాయక చర్యలలో పాల్గొని ప్రజల ప్రాణాలను కాపాడినందుకు గాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన మరో ఐదుగురిని బయటికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరిస్థితి అదుపులోకి వచ్చేవరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికారులు సమన్వయంతో పని చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌ను ఆదేశించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా చూడాలని అధికారులను కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని పెద్దవాగు గేట్లు ఎత్తడంతో దిగువ భాగం, లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరిందనీ, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణమే రక్షణ చర్యలు చేపట్టినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నీటిపారుదల శాఖ, ఇతర అధికారులు, యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. నారాయణపురం, ప్రమాదం తలెత్తే లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.

అసమ్మతిని అణచివేస్తోంది

మోడీ ప్రభుత్వంపై అంతర్జాతీయ రచయితల సంఘం ఆరోపణ

ఐరాస హక్కుల కమిషన్‌కు నివేదిక



సమాధానం ఇవ్వలేక నీళ్లు నమిలిన ప్రభుత్వ బృందం

న్యూఢిల్లీ : వాక్ స్వాతంత్ర్యంపై లేవనెత్తిన ప్రశ్నలకు భారత ప్రభుత్వం ఇచ్చిన సమాధానాలపై పెన్ ఇంటర్నేషనల్ అనే అంతర్జాతీయ రచయితల సంఘం బుధవారం ఆందోళన వ్యక్తం చేసింది. భారత్‌లో మానవ హక్కులపై ఐరాస హ్యూమన్ రైట్స్ కమిషన్ ఈ వారంలో సమీక్ష నిర్వహించింది. ఈ సమీక్షలో భారత్‌లో వాక్ స్వాతంత్ర్యంపై పెన్ ఇంటర్నేషనల్ కొన్ని ప్రశ్నలు లేవనెత్తింది. అయితే వాటికి ప్రభుత్వ ప్రతినిధి బృందం సరైన సమాధానాలు ఇవ్వలేకపోయింది. సమీక్ష సందర్భంగా పెన్ ఇంటర్నేషనల్ సంస్థ ఓ నివేదికను అందజేసింది.

భారత్‌లో అసమ్మతి గళాలను మోడీ ప్రభుత్వం అణచివేస్తోందని నివేదిక తెలిపింది. రచయితలు, పాత్రికేయులు, విద్యావేత్తలు, ఇతర విమర్శకులను ఏకపక్షంగా అరెస్టులు చేయడం, విచారణ జరపకుండా సుదీర్ఘ కాలం పాటు నిర్బంధించడం వంటి చర్యలతో చట్టపరంగా వేధిస్తున్నారని వివరించింది.

శాంతియుతంగా తమ అభిప్రాయాలు తెలియజేసే వారిని అణగదొక్కేందుకు ప్రభుత్వం న్యాయ వ్యవస్థను ఓ ఆయుధంగా వాడుకోవడం మితిమీరిందని ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా ప్రభుత్వాన్ని, దాని విధానాలను విమర్శించే వారిపై ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపింది. పౌర, రాజకీయ హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక (ఐసీసీపీఆర్) లోని ఆర్టికల్ 19కి ఈ చర్యలు విరుద్ధంగా ఉన్నాయని చెప్పింది.

పెన్ ఇంటర్నేషనల్ లేవనెత్తిన అనేక అంశాలను కమిషన్ సభ్యులు భారత ప్రతినిధుల ముందు ఉంచారు. అయితే పెన్ ఇంటర్నేషనల్ ప్రస్తావించిన అంశాలకు ఆ ప్రతినిధి బృందం సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేకపోయింది. ముఖ్యంగా భావ ప్రకటనా స్వేచ్ఛపై విధిస్తున్న అవాంఛనీయ ఆంక్షలకు సంబంధించి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక ప్రతినిధి బృందం నీళ్ల నమిలిందని పెన్ ఇంటర్నేషనల్ వ్యాఖ్యానించింది.

ప్రభుత్వ విమర్శకులను అన్యాయంగా విచారించడానికి చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టాన్ని (ఉపా) ప్రభుత్వం ఓ సాధనంగా వాడుకుంటోందని రచయితల సంఘం ఆరోపించింది. ఇందుకు భీమా కోరేగావ్/ఎల్గర్ పరిషత్ కేసును ఉదాహరణగా ప్రస్తావిస్తూ ప్రొఫెసర్ హనీ బాబు, రచయిత వరవరరావు పట్ల అమానుషంగా ప్రవర్తించారని, వైద్య కారణాలు చూపినప్పటికీ వారికి బెయిల్ నిరాకరించారని విమర్శించింది. స్వతంత్ర మీడియా సంస్థ న్యూస్‌క్లిక్‌పై జరిగిన దాడులను కూడా రచయితల సంఘం గుర్తు చేసింది. స్వతంత్ర మీడియాకు సంకెళ్లు వేసేందుకు, ప్రభుత్వంపై ఆన్‌లైన్‌లో చేసే విమర్శలను సెన్సార్ చేసేందుకు ఇప్పటికీ ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయని వివరించింది.

ప్రభుత్వంపై అసమ్మతి గళాన్ని వినిపించకుండా అడ్డుకునేందుకు జమ్మూకాశ్మీర్ వంటి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సదుపాయాలను నిలిపివేయడాన్ని పెన్ ఇంటర్నేషనల్ తప్పుపట్టింది.

గుజరాత్‌లో చండీపురా వైరస్ కలకలం

15 మంది మృతి



అహ్మదాబాద్ : గుజరాత్‌లో అనుమానిత చండీపురా వైరస్ కలకలం రేపుతోంది. గురువారం నాటికి ఈ అనుమానిత వైరస్ సోకిన రోగుల సంఖ్య 29కు చేరుకుంది. ఇందులో 15 మంది మరణించారు. మృతులంతా చిన్నారులే. చనిపోయిన ఒక నాలుగేళ్ల బాలిక శ్యాంపిల్‌ను పరీక్షకు పంపగా వైరస్ నిర్ధారణ అయింది. దీంతో రాష్ట్రంలో తొలి చండీపూర వైరస్ కారణంగా తొలి మరణం సంభవించినట్లు సబర్‌కాంత జిల్లా ప్రధాన వైద్యాధికారి రాజ్ సుతారియా బుధవారమే తెలిపారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు చెందిన ఏడాది బాలిక కూడా రాష్ట్రంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వైరస్‌తో మరణించినట్లు తెలుస్తోంది.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభమైన ఈ వైరస్ అహ్మదాబాద్ వరకూ విస్తరించింది. 13 జిల్లాల్లో ఈ వైరస్ ప్రభావం ఉన్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో వైరస్ పరిస్థితిపై గురువారం ముఖ్యమంత్రి భుపేంద్ర పటేల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. వైరస్‌ను నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. ఆరోగ్య మంత్రి రిషికేష్ పటేల్, ఇతర సీనియర్ అధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

చండీపురా వైరస్ అంటే...

చండీపురా వైరస్ అనేది ఒక రకమైన ఆర్బోవైరస్. రాబ్డోవిరిడె కుటుంబానికి చెందిన వెసిక్యులర్ వైరస్ జాతికి చెందినది. ఇది ప్రధానంగా ఫ్లెబోటొమైన్ శాండ్‌ఫ్లయిస్ ద్వారా, కొన్నిసార్లు పేలు, దోమల ద్వారా వ్యాప్తి చెందుతుంది. చిన్నారులు ఎక్కువగా ఈ వైరస్ బారిన పడుతుంటారు. ఇది మొదటిసారిగా 1965లో మహారాష్ట్రలోని చండీపురాలో బయటపడింది. ఈ వైరస్ సోకిన వారికి ముందుగా అధిక జ్వరం వస్తుంది. తీవ్రమైన తలనెప్పి, వాంతులు, మూర్ఛ వంటి లక్షణాలు కూడా కన్పిస్తాయి. మానసిక స్థితి మారిపోతుంది. దీనికి సకాలంలో వైద్యం చేయకపోతే రోగి కోమాలోకి వెళతాడు. చివరికి మరణం సంభవిస్తుంది.

దప్పు వాయించటానికి రాలేదనీ.. దళిత కుటుంబాల బహిష్కరణ

- ఉత్తరాఖండ్‌లోని ఓ గ్రామంలో ఘటన

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో దళితులను బహిష్కరించిన ఘటన చోటు చేసుకున్నది. చమోలి జిల్లాలోని ఓ మారుమూల గ్రామంలోని దళిత కుటుంబాలు అనారోగ్యంతో ఆలయంలో దప్పు వాయించేందుకు రాకపోవటంతో దళిత కుటుంబాలు బహిష్కరణకు గురయ్యాయి. భారత్-చైనా సరిహద్దుకు సమీపంలోని నీతి వ్యాలీలో ఉన్న సుభాయ్ గ్రామ స్థానిక పంచాయతీ ఆదివారం బహిష్కరణ ప్రకటించింది. గ్రామంలో ఉన్న కొన్ని దళిత కుటుంబాలు తరతరాలుగా గ్రామంలోని సామాజిక, సాంస్కృతిక, మతపరమైన పండుగలలో డప్పులు వాయిస్తూ ఉన్నాయి. అయితే, అనారోగ్యం కారణంగా ఒక మతపరమైన కార్యక్రమంలో డ్రమ్ వాయించటానికి వారు వెళ్లలేకపోయారు. స్థానిక నిర్వహించిన పంచాయితీ దళిత కుటుంబాలను సామాజిక బహిష్కరణకు ఆదేశించింది. పంచాయతీ సభ్యుడు బహిష్కరిస్తున్నట్టు ప్రకటించడంతోపాటు గ్రామస్తులు ఆదేశాన్ని పాటించకపోతే ఇలాంటి పరిణామాలు ఉంటాయని బెదిరిస్తున్నట్టు ఉన్న ఒక వీడియో సోషల్ మీడియాల్లో చక్కర్లు కొట్టింది.

పంచాయతీ ఆదేశం ప్రకారం.. దళిత కుటుంబాలు గ్రామంలోని అటవీ, నీటి వనరులను ఉపయోగించకుండా, దుకాణాల నుంచి నిత్యావసర వస్తువులు కొనుగోలు చేయకుండా, వాహనాల్లో రాకపోకలు, దేవాలయాలను సందర్శించకుండా నిషేధించారు. కాగా, ఈ ఘటనపై బాధిత కుటుంబాలు జోషిమత్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాయి. నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.

పొదుపు తగ్గుతోంది..

46 శాతం కుటుంబాల ఆందోళన

- బడ్జెట్‌లో ఉపశమనం కల్పించాలి
- పన్ను రేట్లను తగ్గించాలి : లోకల్ సర్కిల్స్ సర్వేలో డిమాండ్



హైదరాబాద్ : దేశంలోని అధిక ధరలతో ప్రజల జీవన వ్యయాలు పెరిగిపోవడంతో పొదుపు శక్తి తగ్గిపోతోంది. సంపాదన తగ్గడం, ఖర్చులు పెరగడంతో పొదుపు సామర్థ్యం తగ్గిపోతోందని 48 శాతం కుటుంబాలు లోకల్ సర్కిల్స్ సర్వేలో ఆందోళన వ్యక్తం చేశాయి. 2023-24తో పోల్చితే ప్రస్తుత 2024-25లో తమ పొదుపు సగటు మరింత తగ్గొచ్చని భయాందోళనలు వ్యక్తమ య్యాయి. త్వరలో ప్రవేశపెట్టనున్న 2024-25 బడ్జెట్‌లో ఉపశ మనం లభిస్తుందని వారు ఆశిస్తున్నారు. లోకల్ సర్కిల్స్ దేశంలోని 327 జిల్లాల్లోని 21,000 పైగా మంది అభిప్రాయాలను సేకరిం చింది. ఇందులో 67 శాతం మంది పురుషులు, 33 శాతం మంది మహిళలు ఉన్నారు. లోకల్ సర్కిల్స్ సర్వే ప్రకారం.. ఈ ఏడాది పొదుపులో 25 శాతం కంటే ఎక్కువ తగ్గుదల ఉండొచ్చని 15 శాతం కుటుంబాలు ఆందోళనలో ఉన్నాయి. వారిలో 7 శాతం మంది తమ సంపాదనలో 25 శాతం లేదా అంతకంటే ఎక్కువ తగ్గుదల ఉండొచ్చని అంచనా వేస్తున్నాయి.

కరోనా కాలం కంటే ఆందోళనకరం

కేంద్ర గణంకాల శాఖ 2024 డేటా ప్రకారం.. 2022-23 నాటికి మూడు సంవత్సరాలలో భారత్‌లో నికర గృహ పొదుపు రూ.9 లక్షల కోట్లకు తగ్గిపోయింది. ఇంతకు ముందు మూడేళ్ల క్రితం ఇది రూ.14.6 లక్షల కోట్లుగా ఉంది. 2020-21 నాటికి జిడిపిలో కుటుంబాల స్థూల పొదుపు సామర్థ్యం 22.7 శాతంగా ఉండగా.. 2022-23 నాటికి 18.4 శాతానికి పడిపోయింది. కరోనా తీవ్ర స్థాయిలో ఉన్న 2020-21లోనూ ప్రజల పొదుపు రూ.23.29 లక్షల కోట్లుగా ఉంది. ఆ తర్వాత భారీగా పడిపోతూ వచ్చింది. 2021-22లో రూ.17.12 లక్షల కోట్లకు తగ్గింది. 2022-23లో రూ.14.16 లక్షల కోట్లకు క్షీణించింది.

అధిక జీవన వ్యయం, ఇతర ఖర్చులు పెరుగుతున్నాయి. అదే విధంగా తరచుగా ఆస్తి తనఖా లేదా లిక్విడేషన్, నివాసం, వాహనం కొనుగోలు లేదా విద్య, వ్యక్తి గతం కోసం తీసుకున్న రుణాలు కూడా పొదుపును ప్రభావితం చేస్తు న్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జె ట్‌ను వచ్చే వారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్ల మెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌లో ఆదాయపు పన్ను రేట్లలో తగ్గుదల ఉండాలని లోకల్ సర్వేలో అనేక కుటుంబాలు అభిప్రాయ పడ్డాయి. 80సి కింద పన్ను మినహాయింపు పరిమితులను పెంచా లని కోరుకుంటున్నారు. సున్నా పన్ను పొందే ఆదాయ శ్రేణిని మరిం త విస్తరించాలని డిమాండ్ చేస్తున్నారు. మధ్యతరగతి కుటుం బాలు ఎక్కువగా చేసే వ్యయాలు అయినటువంటి అహారం, పాఠశాల విద్య, అద్దె, రవాణా, కరెంట్ భారాలను తగ్గించాలని కోరుకుంటు న్నారు. ఆదాయాలు తగ్గుముఖం పట్టడంపై చాలా మంది ఆందోళన వ్యక్తం చేశారు.

కర్నాటకలో ప్రమాదానికి ఎన్‌హెచ్‌ఎఐదే బాధ్యత

- మృతుల కుటుంబాలకు రూ. 50 లక్షలు చెల్లించాలి
- కేంద్ర మంత్రికి ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ లేఖ

న్యూఢిల్లీ : కర్ణాటకలోని అంకోల వద్ద ఈ నెల 16న ప్రమాదానికి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఎఐ) బాధ్యత వహించాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్) స్పష్టం చేసింది. మృతుల కుటుంబాలకు ఒక్కరికీ రూ. 50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. అలాగే కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరికి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మయ్య లేఖ రాశారు. అంకోలాలోని జాతీయరహదారి 66 సమీపంలో ఒక టీస్టాల్ వద్ద ఈ నెల 16న తెల్లవారు జామున ప్రమాదంలో ఏడుగురు మరణించారని లేఖలో గుర్తు చేశారు. మృతుల్లో ముగ్గురు డ్రైవర్లు కాగా, మిగిలిన నలుగురు ఆ టీస్టాల్ నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులని తెలిపారు. గ్యాస్ ట్యాంకర్ డ్రైవర్లు తమ వాహనాలను నిలిపి టీ కోసం అక్కడకు వెళ్లగా, ఆకస్మాత్తుగా ఆ ప్రదేశంలో భూమి కుంగిపోయిందని, దీంతో అక్కడ వారంతా అందులో చిక్కుకుని మరణించారని తెలిపారు. ఈ ప్రమాదానికి లోప భూయిష్టమైన నిర్మాణమే కారణమని విమర్శించారు. గతంలోనే ఈ ఘటనస్థలాన్ని పరిశీలించిన కర్ణాటక మంత్రి ఈ నిర్మాణం గురించి అసెంబ్లీలో ఫిర్యాదు చేశారని, కానీ ఎన్‌హెచ్ఎఐ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. జాతీయ రహదారులపై ఇలాంటి నిర్మాణాలు వివిధ ప్రాంతాల్లో అనేకం ఉన్నాయని, వీటిని మంత్రిత్వ శాఖ దృష్టికి గతంలోనే ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ తీసుకొచ్చినట్లు తెలిపారు.

బంగ్లాదేశ్‌లో పెచ్చరిల్లిన నిరసనలు

11మంది మృతి
పలువురికి గాయాలు



ఢాకా : ప్రభుత్వ రంగ ఉద్యోగాల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని కోరుతూ బంగ్లాదేశ్‌వ్యాప్తంగా విద్యార్థి లోకం వారాల తరబడి ర్యాలీలు, నిరసనలు జరుపుతున్న నేపథ్యంలో గురువారం తాజాగా ఘర్షణలు చెలరేగాయి. ఢాకాలోని అత్యున్నత ప్రైవేట్ యూనివర్శిటీ వద్ద దాదాపుగా వెయ్యి మంది ప్రజలు గుమిగూడి నిరసన తెలియచేస్తుండగా, వారిని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలను, రబ్బర్‌బుల్లెట్లను ప్రయోగించారు. దీంతో డజన్ల సంఖ్యలో విద్యార్థులు గాయపడ్డారు. మొబైల్ ఇంటర్‌నెట్ నెట్‌వర్క్‌లను నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా పలు నగరాలు, పట్టణాల్లో తాజాగా ఘర్షణలు పెచ్చరిల్లాయి. రోడ్లపై, హైవేలపై మానవ హరాలు నిర్మించడం ద్వారా రహదారులను దిగ్బంధించారు. కెనడియన్ యూనివర్శిటీ భవనం కేంపస్ పై కప్పుపై చిక్కుకుపోయిన దాదాపు 60మంది పోలీసు అధికారులను హెలికాప్టర్లు ఉపయోగించి కాపాడారు. ముగ్గురు విద్యార్థులు, రిక్షా డ్రైవర్ గురువారం మరణించారని. వారి శరీరాలపై రబ్బర్ బుల్లెట్ల గాయాలు వున్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలిపారు. 150మందికి పైగా విద్యార్థులు కువైట్ మొయిత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఢాకాలో ఐదుగురు, సమీపంలోని పట్టణాల్లో మరో ఇద్దరు మొత్తంగా ఏడుగురు మరణించారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఈ వారం ప్రారంభంలో ఏడుగురు మరణించారు. దీంతో మొత్తంగా ఈ నిరసనల్లో 18మంది మృతి చెందారు.

బంగ్లాదేశ్‌లో నిరుద్యోగ సమస్య ఉగ్ర రూపం దాల్చింది. 17 కోట్ల ఆ దేశ జనాభాలో అయిదో వంతు మంది విద్యావంతులైన నిరుద్యోగ యువత ఉంది. ఈ రిజర్వేషన్ సంస్కరణలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు పై అప్పీలును ఆగస్టు 7న సుప్రీం కోర్టు విచారణ జరపనుంది. ఆందోళనలతో ఉద్రిక్తంగా మారిన ఢాకాలో అమెరికన్ ఎంబసీని గురువారం మూసివేశారు. ప్రభుత్వ యూనివర్శిటీలను ఇప్పటికే మూసివేశారు.

న్యాయ విచారణకు ఆదేశం

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల సంస్కరణ ఉద్యమంలో జరిగిన అన్ని హత్యలపై న్యాయ విచారణకు బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా బుధవారం ఆదేశించారు. హత్యలు, లూటీ, విధ్వంసం వంటి కార్యకలాపాలకు పాల్పడినవారు ఎంతటివారైనప్పటికీ ఉపేక్షించేది లేదని ఆమె స్పష్టం చేశారు. కొన్ని స్వార్థపర శక్తులు తమ స్వప్రయోజనాల కోసం ఈ ఉద్యమం చుట్టూ చేరి హింసను ప్రేరేపించడం విచారకరమని ఆమె అన్నారు. ఈ రిజర్వేషన్ల అంశం కోర్టు పరిధిలో ఉన్నందున అందరూ ఓపిక పట్టాలని హసీనా కోరారు. నిరసనకారులతో చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని న్యాయ శాఖ మంత్రి అనిసుల్ హక్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆనాడే ముస్లింలందరినీ పాక్ పంపించేయాల్సింది !

మతం ప్రాతిపదికన దేశ విభజన జరిగి వుండాల్సింది : కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్



న్యూఢిల్లీ : అర్థం పర్థం లేకుండా అతిగా మాట్లాడుతూ, వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ద్వారా ప్రధాని మోడీ కేబినెట్‌లోని మంత్రి వార్తల్లోకెక్కారు. 1947లో దేశ విభజన సమయంలోనే ముస్లింలందరినీ పాకిస్తాన్‌కు పంపించేసి వుంటే దేశంలో పరిస్థితులు మరో రకంగా వుండేవని కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. "ఈ దేశం దురదృష్టం ఇది. మన పూర్వీకులు 1947లోనే ముస్లింలందరినీ పాకిస్తాన్‌కు పంపి, మతం ఆధారంగా దేశాన్ని విభజించి వుంటే, ఇప్పుడు ఎవ్వరూ కూడా ఇలాంటి ప్రశ్నలు అడిగివుండేవారు కాదు." అని వ్యాఖ్యానించారు. ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడేవారు సనాతన ధర్మంపై సాంస్కృతిక దాడి చేస్తున్నారని అన్నారు.

గత రెండు పదవీకాలాల్లోనూ మోడీ ప్రభుత్వంలో పనిచేసిన గిరిరాజ్ సింగ్ తరచుగా ముస్లిం వ్యతిరేక విద్వేషాన్ని వెళ్ళగక్కుతునే వుంటారు. "ముస్లింలను ఇక్కడ జీవించేందుకు అనుమతించడమే చేసిన పెద్ద తప్పు. మతం ప్రాతిపదికన దేశాన్ని విభజిస్తే ముస్లింలను ఇక్కడ ఎందుకు వుండనిచ్చేవారు? వారిక్కడ వుండకపోతే ఈ పరిస్థితి వచ్చేది కాదు." అని ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక పాంచజన్య సింగ్‌ను ఉటంకిస్తూ పేర్కొంది. ఏ పరిస్థితుల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేసారో ఆ వివరణ అయితే పత్రిక ఇవ్వలేదు. బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి కలకత్తాలో పార్టీ సమావేశంలో మాట్లాడుతూ పాలక బిజెపిలోని మైనారిటీ విభాగాన్ని రద్దు చేయాలని పిలుపిచ్చారు. 2014 లోక్‌సభ ఎన్నికల ముందు మోడీ ఇచ్చిన నినాదం 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' అన్న నినాదాన్ని చెత్తబుట్టలో వేయాలని అన్నారు. అదే రోజు కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి.

"జాతీయవాద ముస్లిం గురించి నేను గతంలో మాట్లాడాను. ఇకపై నేను మాట్లాడను. మోడీతో సహా బిజెపి నాయకత్వం సబ్ కా సాథ్ వికాస్ గురించి మాట్లాడుతోంది. ఇక దాన్ని ఆపండి, మైనారిటీ సెల్ అవసరం లేదు." అని అధికారి పేర్కొన్నారు. 'ఎవరు మాతో వుంటారో వారితోనే మేం వుంటాం." అని వ్యాఖ్యానించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో బిజెపి పేలవమైన పనితీరుకు గానూ బెంగాల్ ముస్లింలను అధికారి దుయ్యబట్టారు. ముస్లిం ప్రదేశ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రయత్ని స్తున్నారంటూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, పాలక పార్టీ తృణమూల్‌ను తీవ్రంగా విమర్శించారు. సింగ్ తరచుగా బెంగాల్ ముఖ్యమంత్రిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తూనే వుంటారు. "వారు మరో బంగ్లాదేశ్, పాకిస్తాన్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మమత హిందువులను విశ్వసించడం లేదు. ఒకవేళ రాష్ట్రంలో కొత్త రాష్ట్రం ఏర్పడితే అది ముస్లిం ప్రదేశ్ అవుతుంది." అని సింగ్ వ్యాఖ్యానించారు.

ఐదో వంతు మందికి పనికి వేతనమేది?

37 శాతం మహిళల పరిస్థితీ ఇదే


- కేంద్రం దృష్టిలో మాత్రం వీరంతా ఉపాధి పొందినవారే
- మోడీ పాలనలో భారత్‌లోని శ్రామికశక్తికి ఇబ్బందులు



న్యూఢిల్లీ : మోడీ పాలనలో భారత శ్రామిక శక్తి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. పనికి కూడా వేతనాన్ని పొందలేని దుస్థితిలో కార్మికులు ఉన్నారు. ఇందులో మహిళల పరిస్థితి కూడా దారుణంగానే ఉన్నదని గణాంకాలు చెప్తున్నాయి. అయితే, మోడీ ప్రభుత్వం మాత్రం మూడేండ్లలో 7.8 కోట్ల ఉద్యోగాలను సృష్టించామని చెప్పుకుంటున్నదనీ, అయితే వేతనం పొందని కార్మికులను కూడా ఉద్యోగ, ఉపాధి పొందిన వారి జాబితాలో కేంద్రం జోడించి చెప్తున్నదనని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. కొన్ని గణాంకాల ప్రకారం.. 'కార్మికులు'గా లెక్కించబడిన 37 శాతానికి పైగా మహిళలు జీతం లేని పని చేస్తున్నారు. గ్రామీణ మహిళల్లో ఈ సంఖ్య 43 శాతం వరకు ఉన్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) డేటాను ఉటంకిస్తూ గత 3-4 ఏండ్లలో కేంద్రం 8 కోట్ల ఉద్యోగాలను సృష్టించిందని గత శనివారం ప్రధాని మోడీ ప్రకటన చేసిన నేపథ్యంలో ఈ పరిశోధనలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.

ఆర్థికవేత్తలు, గణాంకవేత్తల ప్రకారం.. జీతం లేని పని లేదా 'గహ సంస్థలో జీతం లేని సహాయకులు' విషయాల్లో ఆదాయం వ్యక్తికి వెళ్లటం లేదు. ఇది ఇప్పటికీ కొనసాగుతున్నది. ఈ రకమైన పని శ్రామిక శక్తి భాగస్వామ్య రేటులో పెరుగుతున్న వాటాను కలిగి ఉన్నదనీ, ఇది దేశంలో ఉపాధి గురించి తప్పుదారి పట్టించే చిత్రాన్ని అందిస్తుందని అంటున్నారు.

ఒక అంచనా ప్రకారం.. భారత శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు 37.3 శాతం వద్ద గణనలలో.. వేతనాలకు నోచుకోని కార్మికులను చేర్చటం వలన 7 శాతం పాయింట్లు ఎక్కువగా అంచనా వేయబడినట్టు కనిపిస్తున్నది. మోడీ ప్రభుత్వం క్లెయిమ్ చేస్తున్న ఉపాధి వృద్ధిలో మహిళలు ఉపాధిగా చేసే జీతం లేని ఇంటి పని కూడా ఉన్నదని కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి జైరాం రమేష్ అన్నారు. స్వతంత్ర పరిశోధనలో ఆర్బీఐకి మంచి ఖ్యాతి ఉన్నదనీ, అయితే మోడీ కోట్ చేసిన ఈ బూటకపు అధ్యయనం ఆ సంప్రదాయాన్ని నాశనం చేసిందని ఆయన ఆరోపించారు.



జీతం లేని కార్మికుల పెరుగుదల

తాజా వార్షిక పీఎల్‌ఎఫ్‌ఎస్ డేటా జూన్ 2022 నుంచి జూన్ 2023 వరకు అందుబాటులో ఉన్నది. డేటా కార్మికులను స్వయం ఉపాధి, సాధారణ వేతనం కలిగిన ఉద్యోగులు, సాధారణ కార్మికులుగా వర్గీకరిస్తుంది. 2017-18లో 13.6 శాతంగా ఉన్న మొత్తం శ్రామికశక్తిలో గృహోపకరణాలలో చెల్లింపునకు నోచుకోని సహాయకుల వాటా 2022-23లో 18.3 శాతానికి పెరిగింది. గ్రామీణ భారత్‌లో ఈ వాటా అదే కాలంలో 16.9 శాతం నుంచి 22 శాతానికి పెరిగింది. "ఒక వ్యక్తికి రోడ్డు పక్కన దుకాణం ఉందనుకుందాం. వారి కుమారుడు, కుమార్తె లేదా భార్య ఆ దుకాణాన్ని నడపడానికి వారికి సహాయం చేస్తారు. ఆ కొడుకు, కూతురు లేదా భార్య జీతం పొందడం లేదు. కానీ పని చేస్తున్నారు" అని ఒక విశ్లేషకుడు వివరించారు.

పీఎల్‌ఎఫ్‌ఎస్ ప్రకారం.. 2017-18లో 38.7 శాతం నుంచి 2022-23లో 43.1 శాతం మంది గ్రామీణ శ్రామిక మహిళలు జీతం లేని ఇంటి పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ నిష్పత్తి 2022-23లో గ్రామీణ పురుషులలో 11 శాతంగా, 2017-18లో 9.8 శాతంగా ఉన్నది. జీతం లేని కార్మికుల వాటా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నదనీ, ఇది భారత శ్రామిక శక్తి భాగస్వామ్య రేటును జోడిస్తున్నదని కొందరు ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బైడెన్‌కు కోవిడ్

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు బుధవారం కోవిడ్ సోకినట్లు వైట్‌హౌస్ ధృవీకరించింది. లాస్‌వేగాస్‌లో ఎన్నికల ప్రచారంలో వుండగా ఆయనకు ఈ వైరస్ సోకిందని, స్వల్పంగా లక్షణాలు కనిపించాయని వైట్‌హౌస్ పత్రికా కార్యదర్శి కరినె జేన్ పియర్రె ఒక ప్రకటనలో తెలిపారు. డెల్వార్‌లో ఆయన ఐసోలేషన్‌లో వుంటకరాని, అక్కడ నుండే ఆయన తన విధులను నిర్వర్తిస్తారని ఆమె తెలిపారు. సాధారణ అస్వస్థతతో పాటు శ్వాస సంబంధమైన ఇబ్బంది, ముక్కు కారణం, స్వల్పంగా దగ్గు వున్నాయని బైడెన్ డాక్టర్ అందించిన సమాచారం పేర్కొంది. బైడెన్‌కు 2022లో రెండుసార్లు కోవిడ్ సోకింది. ఇది మూడవసారి.

సంపాదకీయం

ట్రంప్‌పై ఉక్రెయిన్, ఐరోపా సమాఖ్య భయం?

'నువ్వెలాంటి వాడివో తెలుసుకోవాలంటే నీ స్నేహితులను చూస్తే చాలు' అన్న లోకోక్తి తెలిసిందే.నవంబరులో జరిగే ఎన్నికల్లో ఒకవేళ అధ్యక్షుడిగా ఎన్నికైతే ఉక్రెయిన్ పట్ల డోనాల్డ్ ట్రంప్ వైఖరి ఎలా ఉంటుందో ఉపాధ్యక్ష పదవికి అతగాడు ఎంచుకున్న జెడి వాన్స్‌ను బట్టి చెప్పవచ్చన్న భయాలు ఇప్పుడు వెల్లడౌతున్నాయి.తనకు ఎక్కడ, ఏది లాభమో దానిమీదే అమెరికా పాలకవర్గం కేంద్రీకరిస్తుందన్నది జగమెరిగిన సత్యం. అనేక అంశాల్లో అది అనుకున్నదొకటి అయ్యిందొకటి. ఇప్పుడు ఉక్రెయిన్ సంక్షోభంలో కూడా అదే కనిపిస్తున్నది. మూడో సంవత్సరంలో కొనసాగుతున్న రష్యా సైనిక చర్యను జెలెన్‌స్కీ దళాలు ప్రతిఘటించలేని స్థితిలో మరింతగా పుతిన్ సేనలు ముందుకు పోతున్నాయి. తామిచ్చిన

> **అమెరికాలో ఉపాధ్యక్ష స్థానానికి ఎంచుకున్నవారు తరువాత అధ్యక్ష పదవి అభ్యర్థులు కావటం ఆనవాయితీగా వస్తున్నది. అందువలన జెడి వాన్స్ అభిప్రాయాలను కొట్టిపారవేసేందుకు లేదు. ఈ కారణంగానే అధికారికంగా నిర్ణయమైన తరువాత గతంలో అతగాడేం చెప్పాడనేది ఇప్పుడు తవ్వితీస్తున్నారు.అమెరికా ప్రాధాన్యత తూర్పు ఆసియా అంటే చైనాపై కేంద్రీకరణ అని మ్యూనిచ్ భద్రతా సమావేశంలో చెప్పాడు. అమెరికా రక్షణ కవచం కారణంగా ఐరోపా స్వీయ రక్షణను విస్మరిస్తున్నదన్నాడు.**

ఆయుధాలు, డబ్బు బూడిదలో పోసిన పన్నీరు కావటం తప్ప ప్రయోజనం లేదని అమెరికా గుర్తించింది. అందుకే అధ్యక్షుడు జోబైడెన్ ప్రతిపాదించిన 61బిలియన్ డాలర్ల మిలిటరీ సాయాన్ని రిపబ్లికన్ పార్టీ అడ్డుకున్నది. ఓహియో సెనెటర్‌గా ఉన్న జెడి వాన్స్ దీనిలో ముఖ్యపాత్ర పోషించాడు.ఈ కారణంగానే ట్రంప్ గెలిస్తే ఉక్రెయిన్, ఐరోపా యూనియన్‌ను అమెరికా వదిలివేయనుందనే అభిప్రాయాలు వెల్లడౌతున్నాయి.తాను గెలిస్తే కేవలం 24 గంటల్లోనే, అదీ పదవీ బాధ్యతలు స్వీకరించకముందే పరిష్కరిస్తానని ట్రంప్ ప్రకటించాడు.దీని అర్థం రష్యా షరతులతో వివాదాన్ని ముగించటమే అని పరిశీలకులు భాష్యం చెబుతున్నారు. ఆఫ్ఘనిస్తాన్‌ను ఆక్రమించి రెండుదశాబ్దాల తరువాత వదిలించుకున్న ట్రంప్‌కు అది పెద్ద సమస్యకాదు. అయితే ఆఫ్ఘనిస్తాన్-ఉక్రెయిన్ ఒకటి కాదు. ఉక్రెయిన్ మొత్తం ఐరోపాతో ముడిపడి ఉన్న సమస్య, అందువలన ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తాడు.



రెండవ ప్రపంచ యుద్ధంలో ఓడిపోయిన జర్మనీ దాని మిత్రులూ, గెలిచిన ఫ్రాన్సు, బ్రిటన్ వాటితో చేతులు కలిపిన దేశాలూ కూడా ఐరోపాలో తీవ్రంగా దెబ్బ తిన్నాయి. వాటిని ఆర్థికంగా తిరిగి నిల బెట్టాలి, సోవియట్, తూర్పు ఐరోపా సోషలిస్టు దేశాల నుంచి ముప్పు ఉందనే పేరుతో అమెరికా నాటో కూటమిని ముందుకు తెచ్చింది. దేవుడు నైవేద్యం తినడని పూజారికి తెలిసినంతగా మరొకరికి తెలియదు. అలాగే తాము అమెరికా చేతికి చిక్కామని గ్రహించిన ఐరోపా దేశాలు తమ కాళ్ల మీద తాము నిలవటంతో పాటు అమెరికా పెత్తనాన్ని అడ్డుకొనేందుకు ఐరోపా సమాఖ్యను ముందుకు తెచ్చాయి. అమెరికాతో మిత్రబేధాలు ఉన్నప్పటికీ దానితో దగ్గరయ్యాయి. అయితే సోవియట్‌ను కూల్చివేసిన తరువాత రష్యాను ముప్పుగా చూపి అమెరికా పాతవిధానాన్నే ఐరోపా మీద రుద్దింది.గడిచిన మూడు దశాబ్దాల్లో చైనా రూపంలో వచ్చిన నూతన సవాలు ఐరోపాకూ ఎదురైంది. కనుక ఇష్టం ఉన్నా లేకున్నా పరస్పరం చిన్నపాటి వాణిజ్య పోరు సాగిస్తున్నా రష్యా, చైనాలకు వ్యతిరేకంగా అమెరికాతో అంటకాగక తప్పటం లేదు.ఈ బలహీనతను సొమ్ము చేసుకోవాలని అమెరికా చూస్తోంది. కొంతమేరకు ప్రస్తుతానికి సఫలీకృతమైంది.

అమెరికాలో ఉపాధ్యక్ష స్థానానికి ఎంచుకున్నవారు తరువాత అధ్యక్ష పదవి అభ్యర్థులు కావటం ఆనవాయితీగా వస్తున్నది. అందువలన జెడి వాన్స్ అభిప్రాయాలను కొట్టిపారవేసేందుకు లేదు. ఈ కారణంగానే అధికారికంగా నిర్ణయమైన తరువాత గతంలో అతగాడేం చెప్పాడనేది ఇప్పుడు తవ్వితీస్తున్నారు.అమెరికా ప్రాధాన్యత తూర్పు ఆసియా అంటే చైనాపై కేంద్రీకరణ అని మ్యూనిచ్ భద్రతా సమావేశంలో చెప్పాడు. అమెరికా రక్షణ కవచం కారణంగా ఐరోపా స్వీయ రక్షణను విస్మరిస్తున్నదన్నాడు. ఒక దేశంగా ఉక్రెయిన్ ఏమైనా తాను పట్టించుకోను అన్నాడు. నాటో దేశాలు తమ సంక్షేమ చర్యల జాబితాలో ఉండకూడదని, ఐరోపా భద్రతకు తాము లక్షల కోట్ల డాలర్లను సబ్సిడీగా ఇస్తున్నామని చెప్పాడు.

ఇంతకు ముందు అధికారంలో ఉన్నపుడు డోనాల్డ్ ట్రంప్ కూడా ఇదే చెప్పాడు.నాటో దేశాలు తమ జిడిపిలో రెండుశాతం మొత్తాలను రక్షణ బడ్జెట్లకు ఖర్చు చేయాలని, తాము చేస్తున్నదానికి డబ్బు చెల్లించాలని అన్నాడు. తాజాగా తైవాన్ రక్షణకు గాను తమకు డబ్బు చెల్లించాల్సిందేనని, ఇప్పటివరకు తాము చేసిన దానికి ఎలాంటి ప్రతిఫలం రావటం లేదన్నాడు.తమకూ బీమా కంపెనీకీ తేడా లేదన్నాడు. అమెరికాతో రాసుకుపూసుకు తిరగాలని చూస్తున్న నరేంద్రమోడీతో సహా ప్రతిపాలకుడూ గ్రహించాల్సిన అంశమిది. అమెరికాతో వ్యవహారం ప్రతిదీ లాభనష్టాల డాలరు బేరం తప్ప స్నేహమూ, భాగస్వామ్యమూ వట్టిమాటే!

స్వతంత్రంగా తప్ప, నిజాలు నమ్మకాల మీద నిలబడవు



డాక్టర్ దేవరాజు మహారాజు

మట్టికి బంగారానికీ మధ్య ఎంతో భేదం ఉంది. కానీ, బ్రాహ్మణునికి చండాలునికి మధ్య అటువంటి తేడా ఏమీ లేదు. ఎండు కట్టెలను రాపిడి చేస్తే అగ్ని పుట్టినట్టుగా బ్రాహ్మణుడు పుట్టలేదు. ఆకాశం లేదా గాలి నుండి బ్రాహ్మణులు ఊడి పడలేదు. భూమిని తొలుచుకుని పైకి రాలేదు. చండాలుడు ఒక స్త్రీ గర్భం నుండి పుట్టినట్టే బ్రాహ్మణులు కూడా పుట్టారు. మానవులందరికీ ఒకే రకమైన అవయవాలు ఉన్నాయి. వారి శరీర నిర్మాణంలో ఏ విధమైన భిన్నత్వం లేదు. అలాంటప్పుడు బ్రాహ్మణులను భిన్నమైన జాతిగా ఎందుకు చూడాలి? మనుషుల మధ్య అసమానతను పాటించడం ప్రకృతి విరుద్ధం-'బౌద్ధం అంటే ఏమిటీ?' గ్రంథ రచయిత ప్రొఫెసర్ పోకల లక్ష్మీ నరసు-అంబేద్కర్‌ను ప్రభావితం చేసిన ఆధునిక బౌద్ధ ఉద్యమకారుడు.

ఏ సంస్కృతిలోనైనా పండుగలు, పర్వదినాలు జరుపుకోవాలంటే కేలండర్ అత్యవసరం. ప్రపంచంలో ఒక్కొక్క మతం ఒక్కొక్క కేలండర్ రూపొందించుకుంది. రోమన్‌లు తమ కాలంలో రోమన్ కేలండర్ ఏర్పర్చుకున్నారు. తర్వాత కాలంలో క్రీస్తు పుట్టిన తేదీని అనుసరించి కొంచెం అటూ ఇటూగా వాళ్ల గ్రిగేరియన్ కేలండర్ వాడుకలోకి తెచ్చుకున్నారు. ఇస్లాం కూడా మహ్మద్ సమయాన్ని అను సరించి మక్కామదీనాకు వెళ్లడానికి అనుకూల సమయాలు నిర్ణయించుకున్నారు. అలాగే, భారత దేశంలో శకసంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకుని, సాధారణ శకం 78 నుండి అంటే బౌద్ధరాజు కనిష్కుడి కాలం నుండి బౌద్ధుల కేలండర్ వాడుకలోకి వచ్చింది. బుద్ధుడి కాలం నుండి ఉన్న యుగాబ్ది కేలండర్‌ను బట్టి బౌద్ధ దేశాలన్నీ తమ పండుగలు. పర్వదానాలు ఏర్పరుచుకున్నాయి. కనిష్కుడు భారతదేశంలో బౌద్ధ ధమ్మాన్ని ప్రచారం చేసినప్పుడు ఈ శక సంవత్సరానికి చాలా ప్రాముఖ్యం పెరిగింది. పురాతన శిలాశాసనాలన్నింటిలో ఈ కేలండర్‌ను బట్టే అప్పటి కాలాన్ని సూచిస్తూ వచ్చారు. తొమ్మిదో శతాబ్దంలో తొలిసారి విక్రమనామ సంవత్సరానికి సంబంధించిన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇది కూడా శక సంవత్సరం లాంటిదే. కాని వీటి మధ్య 15 రోజుల తేడా ఉంటుంది. సిథియన్లు కూడా బౌద్ధులే. వారు కూడా దీన్ని వాడేవారు. అయితే, వారు దీన్ని మాల్యా సంవత్సరం అని అనేవారు. సాధారణ శకానికి పూర్వం 58 BCE నుండి వారు ఈ మాల్యా సంవత్సరం ప్రారంభించు కున్నారు. ఇదే మాల్యాను 9వ శతాబ్దం తర్వాత, వారు దాన్ని విక్రమనామ సంవత్సరమన్నారు.

భారతీయులంతా ఇప్పుడు శక సంవత్సరాన్నే ఉపయోగిస్తున్నారు. ఈ రోజు హిందూ కేలండర్ అని దేన్నయితే అంటున్నామో, అది హిందువులు రూపొందించుకున్నది కాదు అది బౌద్ధుల కేలండర్! అందుకే అందులో మొదటి నెల 'చైత్యం' అని ఉంటుంది. బుద్ధుల చైత్యం-స్థూపాల ప్రతీకగా వారు చైత్యంతో ప్రారంభించుకున్నారు. దాన్ని సంస్కృతీకరించి వైదిక మతస్థులు చైత్రం అని అన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వం బౌద్ధ కేలండర్‌నే స్వీకరించింది. బౌద్ధ చక్రాన్ని, అశోక స్థూపాల్ని, సింహాల్ని భారత ప్రభుత్వం తమ అధికార చిహ్నాలుగా చేసుకుంది. ఆ కేలండర్ చూసే బ్రాహ్మనిజానికి సంబంధించిన పురోహితులు దక్షిణ తీసుకుని తిథి, వార, నక్షత్రాలు చెపుతారు. అంటే దానితో వ్యాపారం చేసుకోవడం ప్రారంభించారన్న మాట!

నాసా కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సూర్య చంద్రుల కదలికల్ని తెలుసుకుంటుందనీ, అదే విషయం తాము ఇక్కడ కొద్దిపాటి దక్షిణ తీసుకుని సరిగా చెపుతుంటామని ప్రచారం చేసుకున్నారు. కొందరు అమాయకులు, ఎంతో మంది మూర్ఖ శిఖమణులు ఉన్న దేశం కాబట్టి, ఇక్కడ వారి వ్యాపారం సజావుగా సాగుతూ వస్తోంది. ఇది మన రుషి పుంగవులు రూపొందించిన పంచాంగమని, దాని ప్రకారమే కేలండర్ వాడుకలోకి వచ్చిందనీ మనువాదులు ప్రచారం చేసుకున్నారు. అలా బౌద్ధ కేలండర్‌కు కూడా అన్యాయం జరిగింది-

బ్రాహ్మనిజానికి వకాల్తా పుచ్చుకునే వారు ఒక చిన్న ప్రశ్నకు జవాబు చెప్పలేరు. శక సంవత్సరం, అనే పదం పంచాగాల్లో, కేలండర్‌లలో ఎందుకుందీ? శక-అంటే ఎవ్వరిదీ? శాక్యగణం ఎవ్వరిది? అది బుద్ధుడిది కదా? ప్రపంచంలోని మతాలకు ఎవరి కేలండర్ వారికి ఉంటే, మరి బ్రాహ్మ నిజానికి ప్రత్యేకంగా ఒక కేలండర్ ఎందుకు లేదూ? బౌద్ధ కేలండర్ నిర్ధారించిన ప్రకారమే వైదిక మతస్థులు పండగలు ఎందుకు జరుపుకుంటున్నారూ? వంటి ప్రశ్నలు ఉత్పన్న మౌతున్నాయి. బౌద్ధాన్ని నాశనం చేసే పనిలో వైదికులు బౌద్ధుల కేలండర్‌ను కూడా వదలలేదు. ఇప్పుడు దేశంలో వాడుకలో కన్న కేలండర్ బౌద్ధులదే- ఒక రకంగా వారు కుట్ర పూరితంగా తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించుకు న్నారు. నిజమే! కానీ, వెలుగుల్ని కప్పేయడం, సత్యాన్ని దాచడం ఎవరి వల్లా కాదు. సత్యాలు బయటి కొస్తున్నాయి. వెలుగులు విస్తరిస్తు న్నాయి. ప్రతి చోటా బయట పడుతున్న బౌద్ధ శిల్పాలు గత చరిత్రను కండ్లకు కట్టిస్తున్నాయి. వెలుగుల్ని తట్టుకోలేని వారు, సత్యాన్ని భరించలేని వారు- కల్పిత పాత్రలకు ఆలయాలు కట్టి మురిసిపోయే మూర్ఖ శిఖామణు లుంటారు. తప్పదు! చెడు ఉంటేనే కదా మంచి విలువ తెలిసొచ్చేది?

'సర్వ భాషలకు జనని మా సంస్కృతం' అని గొప్పగా చెప్పుకుంటారే గాని, సరైన ఆధారాలు ఇవ్వలేరు. ఈ దేశానికి వలస వచ్చిన ఆర్యులు తమతో తెచ్చిన సంస్కృతం ఒక మాండలికమని, దానికి లిపి లేదనీ ఒప్పుకోరు. వారు ఒప్పుకోకపోయినా చారిత్రక ఆధారాలు ఇలా ఉన్నాయి. వారు వచ్చేనాటికే ఈ దేశంలో నాగరి లిపి ఉంది. ఆ భాష ఎవరిదీ? ఈ దేశ మూలవాసులైన నాగజాతి ఆదివాసుల భాష. నాగరి లిపిలో వారి సంస్కృతాన్ని రాసుకుని, నాగరిని దేవాగరి అని అన్నారు. తమ సంస్కృతాన్ని ఏకంగా దేవభాష అని ఉన్నతీకరించుకున్నారు. బుద్ధుడి కాలంలో ప్రజల భాష పాలి. దాని లిపి ధమ్మ లిపి దాన్నే బ్రాహ్మి లిపి అని కూడా అన్నారు. ప్రజల భాష పాలిలోనే బుద్ధుడు తన బోధనల్ని బోధించాడు. అశోకుడి శిలా శాసనాలన్నీ పాలి, ప్రాకృత భాషల్లో ఉన్నాయి. ప్రాకృత - అంటే ప్రకృతి సిద్ధంగా ఏర్పడింది అని- సంస్కృతం అంటే సంస్కరించబడిందనీ అర్థాలు, సంస్కరించబడింది. మూల భాష కాలేదు కదా? పాలి, ప్రాకృతం ప్రపంచం లోనే అతి ప్రాచీనమైన భాషలు, ఇటీవల ఒక విదేశీ పరిశోధకుడు ఫ్రెంచ్ భాషలో ఇరవైకి పైగా పాలిభాషా పదాలు ఉన్నట్టు నిర్ధారించాడు. తర్వాత కాలాలలో ఏర్పడుతూ వచ్చిన భాషల మీద ప్రాచీన భాషల ప్రభావం తప్పక ఉంటుంది. లిపి లేని ఒక మాండలిక - సంస్కృత భాష సర్వభాషలకు జనని కాగలదా?



> **బుద్ధుడి తర్వాత కాషాయాన్ని వాడిన శివాజీ, భగత్‌సింగ్‌లు దేశ ప్రతిష్టను ఇనుమడింప జేశారు. దిగజార్చలేదు. వారు ఏ ధార్మిక భావనల్ని ప్రచారం చేయలేదు. కాషాయపు స్థాయిని తగ్గించలేదు. సమకాలీనంలో ఆ రంగును దౌర్జన్యానికి, దోపిడీకి, అధికార మదానికీ, అసహనానికీ వాడుకుంటున్నది ఎవరో ఇప్పుడు అందరికీ తెలుసు. జై శ్రీరామ్ నినాదంతో ప్రజల మానాల్ని, ప్రాణాల్ని దోపిడీ చేస్తూ ఇండ్ల మీదికి బుల్‌దోజర్లు పంపిస్తూ, తమది డబులింజన్ సర్కార్ అని డప్పు కొట్టుకుంటున్నది ఎవరో... ఇప్పుడు అందరికీ తెలుసు. ఈ కాషాయాన్ని అడ్డు పెట్టుకునే కదా వీరు గుజరాత్ - మణిపూర్ మారణకాండలు జరిపించారూ? ప్రపంచ దేశాల్లో దేశాని కున్న పరువు ప్రతిష్టల్ని, దిగజార్చారూ? నిట్టనిలువునా కూల్చేశారూ? కాల్చేశారూ? అందుకే మహాకవి శ్రీశ్రీ అన్నాడు "కుష్టువ్యాధి ఉన్నోడినైనా ముట్టుకో - కానీ, మత పిచ్చి ఉన్నోడి జోలికి వెళ్లకు. ఎందు కంటే వాళ్లు కనబడే మనుషులకంటే కనరాని మతాలకే ఎక్కువ విలువస్తారు"అనీ!**

ఇక్కడ మరొక విషయం గుర్తు పెట్టుకోవాలి. నాగజాతి వారంతా బౌద్ధులు. వారు అధిక సంఖ్యలో ఉన్న ప్రదేశాలన్నీ నాగ పేరుతో మొదలవుతాయి. కశ్మీర్‌లో అనంత్ నాగ్, మహారాష్ట్రలో నాగ్‌పూర్ వంటివి. బౌద్ధానికీ నాగవంశానికీ ఉన్న అవినాభావ సంబంధం వల్లనే, డా.అంబేద్కర్, బౌద్ధం నాగ్‌పూర్‌లో స్వీకరించాడు. ఇక ధమ్మ లిపి గురించి చూద్దాం. ధమ్మ అనేది పాలి భాషా పదం. దానికి 'ధరించేది' అని అర్థం లేదా వహించేది - ఏ మాటల్ని మనసు ధరించి లేదా వహించి - మనసును ఆవహించి దు:ఖపడదో - ఏ పలుకులు వినడం వల్ల మనసు మలిన రహితం అవుతుందో అదే ధమ్మపదం! ధమ్మపదం త్రిపిటకాల్లో - బుద్ధకనికాయంలో భాగం. ఇవి బుద్ధుడు ప్రత్యక్షంగా చెప్పిన గాథలు కావు. బుద్ధుని బోధనల సారం ! బుద్ధుడి సందేశాల్ని సంస్కృతంలోకి అనువదిస్తామనీ, అందుకు అనుమతించమనీ యమేలుడు - తేలకుడు అనే ఇద్దరు భిక్షువులు బుద్ధుణ్ణి అడిగారు. అందుకు బుద్ధుడు సమ్మతించలేదు. పైగా 'వద్దు' అని వారించాడు. "నా సందేశాల్ని ఎప్పుడూ సంస్కృతంలోకి మార్చోద్దు"- అని స్పష్టం చేశాడు. ఎందుకంటే-తను చెప్పిన దానికి పెడర్థాలు తీసి వక్రీకరించి, ధమ్మాన్ని అపఖ్యాతి పాలు చేస్తారని ఆయన ఆనాడే గ్రహించాడు.

బుద్ధుడు 14 రకాల జ్ఞానాల్ని అందించాడని అన్నాడు- భదంతుజ్ఞాన జ్యోతి. ఈయన బుద్ధుణ్ణి ఒక 'జ్ఞాన శిల్పకారుడి'గా కూడా వర్ణించాడు. అది తథాగతుడైన సమ్యక్ సంబుద్ధుడికే సాధ్యం- అని అన్నాడాయన, అలాగే మరో విషయం కూడా చూడండి. వైదిక మతస్థులు స్వతం చేసుకున్న కాషాయ రంగు ఎవరిదీ? అది బుద్ధుడిది! బుద్ధుడి జీవికకు ప్రతీక! అది ప్రేమ, కరుణ, క్షమలకు ప్రతీక! ఈ కాషాయరంగు ఛత్రపతి శివాజీ శౌర్యానికి పరమత సహనానికీ ప్రతీక! ఈ కాషాయరంగే అమర వీరుడైన 'షహీదే ఆజం'-భగత్‌సింగ్ త్యాగానికి ప్రతీక! బుద్ధుడి తర్వాత కాషాయాన్ని వాడిన శివాజీ, భగత్‌సింగ్‌లు దేశ ప్రతిష్టను ఇనుమడింపజేశారు. దిగజార్చలేదు. వారు ఏ ధార్మిక భావనల్ని ప్రచారం చేయలేదు. కాషాయపు స్థాయిని తగ్గించలేదు. సమకాలీనంలో ఆ రంగును దౌర్జన్యానికి, దోపిడీకి, అధికార మదానికీ, అసహనానికీ వాడుకుంటున్నది ఎవరో ఇప్పుడు అందరికీ తెలుసు. జై శ్రీరామ్ నినా దంతో ప్రజల మానాల్ని, ప్రాణాల్ని దోపిడీ చేస్తూ ఇండ్ల మీదికి బుల్‌దోజర్లు పంపిస్తూ, తమది డబు లింజన్ సర్కార్ అని డప్పు కొట్టుకుంటున్నది ఎవరో..ఇప్పుడు అందరికీ తెలుసు. ఈ కాషాయాన్ని అడ్డు పెట్టుకునే కదా వీరు గుజరాత్ - మణిపూర్ మారణకాండలు జరిపించారూ? ప్రపంచ దేశాల్లో దేశానికున్న పరువు ప్రతిష్టల్ని దిగజార్చారూ? నిట్టనిలువునా కూల్చేశారూ? కాల్చేశారూ? అందుకే మహాకవి శ్రీశ్రీ అన్నాడు "కుష్టువ్యాధి ఉన్నోడినైనా ముట్టుకో - కానీ, మత పిచ్చి ఉన్నోడి జోలికి వెళ్లకు. ఎందు కంటే వాళ్లు కనబడే మనుషులకంటే కనరాని మతాలకే ఎక్కువ విలువస్తారు"అనీ!

తారాదేవి (స్త్రీ బోధిసత్వ) విగ్రహాలు మార్చి దుర్గ, కాళి, సరస్వతి, లక్ష్మి, పార్వతి వంటి విగ్ర హాలుగా చెలామణిలోకి తెచ్చి, తమ జీవనాధారం చూసుకున్న హైందవ పురోహితులు, తమ చారిత్రక తప్పిదాన్ని గ్రహించలేకపోయారు. అయితే మరి ఆ దేవతల విగ్రహాలపైన, చుట్టుపక్కల బుద్ధుడి ఆ కృతులు ఎందుకున్నట్టూ? నిజాల్ని అన్వేషించే వారికి విషయం అర్థమవుతుంది. కండ్ల ముందు ఉన్నా చూడకుండా, అర్థం చేసుకోకుండా, మెదళ్లను మూసుకుని-ఊరికే మనోభావాలు దెబ్బతీసుకునే వారికి ఏం చెప్పగలం? ఇంతెందుకూ? 'మాతృ దేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ'-అనే పదాలు వినగానే ఇవి హైందవానికి సంబంధించినవి అని అనిపిస్తుంది. కానీ, ఈ పదాలు మొదట ఉచ్ఛ రించింది గౌతమ బుద్ధుడు. ఆయన పాలి భాషలో చెప్పిందే సంస్కృతంలోకి మార్చుకుని బ్రాహ్మ ణార్యులు ప్రచారం చేసుకున్నారు. ఏ చిన్న విషయం కూడా వారు మార్చుకోకుండా వదిలేయలేదు. అయితే బ్రాహ్మనిజానికి భజన చేస్తూ తిరిగే బహుజన-పిచ్చిజనం వాస్తవాలు గ్రహించలేక పోతున్నారు. కండ్లగంతలు విప్పేస్తే, పరాయీకరణ మానేస్తే నిజాలు కనిపిస్తాయి. ప్రస్తుతం మనం ఎంత దౌర్భాగ్య స్థితిలో ఉన్నామంటే నాటకాలు, డ్రామాలు చూసి బాధపడుతూ భోరున ఏడుస్తున్నాం. వాస్తవాలకు మాత్రం స్పందించలేకపోతున్నాం - ఈ పరిస్థితిలోంచి బయటపడాలి!

- సుప్రసిద్ధ సాహితీవేత్త, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్ (మెల్బోర్న్ నుంచి)

కార్పొరేట్ వైద్యానికి 'చికిత్స' అవసరం!

మన దేశంలో వైద్యున్ని దేవునితో సమానంగా కొలుస్తారు. ఎందుకంటే వారికెన్ని బాధలున్నా సరే రోగులను జబ్బుల నుంచి రక్షిస్తారు. కరోనా సమయంలో వారి ప్రాణాలను ఫణంగా పెట్టి ఎంతోమంది విలువైన ప్రాణాలను కాపాడారు. కొంత మంది వైద్యులు ఈ క్రతువులో అశువులు బాసారు కూడా. అందుకే వైద్యో నారాయణ హరి అని అంటారు. ఇలాంటి వైద్యులతో బాటుగా వారిని కన్న తల్లిదండ్రులకు, వారికి సంస్కారవంతమైన విద్యనందించిన గురువులకు పాదాభివం దనాలు. కానీ కొంతమంది వైద్యులు మానవత్వాన్ని మరిచి ప్రవర్తిస్తున్నారు. వీరివలన మొత్తం వైద్య వ్యవస్థే కళంకిత పాలవుతుంది.

ఎప్పుడైతే వైద్యరంగం కార్పోరేట్ అయిందో అప్పటి నుండి వైద్యం ఖరీదుగా మారింది.



అవసరమున్నా లేకపోయినా వ్యాధి నిర్ధారణా పరీక్షల పేరిట రోగుల నుండి డబ్బులను దండుకుంటున్నారు. ల్యాబ్ మొదలు మెడికల్ స్టోర్ వరకూ కమీషన్లకు కక్కుర్తిపడి జలగల్లా రక్తాన్ని పీల్చేస్తున్నారు. అధిక కమీషన్‌ల కోసం వారికి నచ్చిన ల్యాబ్‌లలో అవసరమైన వాటికంటే ఎక్కువ పరీక్షలను చేయిస్తున్నారు. చౌకైన, నాణ్య మైన మందులు అందుబాటులో ఉన్నప్పటికీ ఫార్మా కంపెనీలు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడి వాళ్ళ క్లినిక్లో మాత్రమే విక్రయించే ఖరీదైన మందులను సూచిస్తున్నారు. డిశ్చార్జ్ కావడానికి తగిన స్థితిలో ఉన్నప్పుడు కూడా ఆస్పత్రిలో అబ్జర్వేషన్ పేరిట ఇన్ పేషంట్‌గా ఉంచుతున్నారు. అవసరం లేనప్పటికీ అర్జంట్ ఆపరేషన్‌నని భయపెట్టి శస్త్ర చికిత్సలు చేసి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. కొన్ని గుండె జబ్బుల చికిత్సలో అవసరం లేకపోయినా కూడా అధిక ధరకు స్టెంట్‌ని వేస్తున్నారు. ఒక్కోసారి ఇది మరణానికి దారితీయొచ్చు కూడా. ప్రయివేట్ ఆసుపత్రులలోని కొంత మంది గైనకాలజిస్టులు గర్భిణులకు సాధారణ ప్రసవానికి అవకాశం ఇవ్వడం లేదు. సిజేరియన్‌కే ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు రానివారు భారీగా క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేసే ప్రయివేటు మెడికల్ కాలేజీలలో వైద్యవిద్యను చదువు 'కొని' పెట్టుబడులను తిరిగి పొందేందుకు అనేక అక్రమ మార్గాలను ఎంచుకుంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో చాలామంది వైద్యులు రోగులకు సేవ చేస్తున్నారు. కానీ కొంతమంది అధిక జీతం తీసుకుంటూ నాణ్యమైన సేవలందజేయడం లేదనే విమర్శలూ లేకపోలేదు. పైగా వ్యక్తిగత ఆసుపత్రులను నిర్వహిస్తూ డబ్బు సంపాదన మీద దృష్టి కేంద్రీకరిస్తున్నారు.

డిసెంబర్ 2022 నాటికి దేశంలో డాక్టర్ జనాభా నిష్పత్తి 1:834గా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన నిష్పత్తి 1:1000 కంటే మెరుగ్గా ఉంది. ప్రభుత్వాలు ఆరోగ్యరంగానికి బడ్జెట్‌ను పెంచాలనే డిమాండ్ కూడా ప్రజల నుంచి వస్తున్నది. అయినప్పటికీ 2024-25 మధ్యంతర కేంద్ర బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి రూ.90,171 కోట్లు కేటాయించింది. అయినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు సరైన వైద్య సేవలందడం లేదు. ఎందుకంటే, నిధుల కేటాయింపులకంటే పర్యవేక్షణ కూడా ముఖ్యం. కొంతమంది డాక్టర్లు ఇష్టారీతినా వ్యవహరించడం మూలాన రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంకా మానవాభివృద్ధి సూచిక 2023-24 నివేదిక ప్రకారం మనదేశం 193 దేశాలలో 134వ స్థానంలో ఉంది. అంటే వైద్యరంగం అంత మెరుగుదలగా లేదని దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.

ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నట్టు చెబుతున్నా కొంత మంది వైద్యుల తీరు మారడం లేదు. ప్రభుత్వ వైద్యులు ప్రయివేటుగా వైద్యం చేయడాన్ని నిషేధించాలి. ల్యాబ్‌ల్లో ప్రభుత్వమే ఏ పరీక్షకు ఎంత వసూలు చేయాలో నిర్ణయించాలి. అంతకంటే ఎక్కువ తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి. డాక్టర్లు వైద్య చీటీలపై మందు పేరును మాత్రమే రాయాలని నిబంధన ఉంది. కానీ ఎవరూ పాటించడం లేదు. అలాగే ప్రయివేటు ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న మందుల దుకాణంలో కూడా జనరిక్ మందులు విక్రయించే ఏర్పాటు చేయాలి. ముందుగా దీనిపై ప్రభుత్వాలు దృష్టిపెడితే రోగులకు కొంతైనా ఉపశమనం కలుగుతుంది.

- డి.జె.మోహనరావు,
8247045230

అమెరికాలో తుపాకీ సంస్కృతి



సంగిరెడ్డి హనుమంతరెడ్డి
9490204545

పెన్సిల్వేనియా రాష్ట్రం బట్లర్ నగర ప్రదర్శనలో 13 జులై 2024న పూర్వ అధ్యక్షుడు, ఈ ఏటి ఎన్నికల రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కాగల ట్రంప్‌ను 20 ఏళ్ల థామస్ మాథ్యూ క్రూక్స్ రైఫిల్‌తో కాల్చాడు. ప్రేక్షకుల్లో ఒకరు చనిపోయారు. ఇద్దరు తీవ్రంగా, పలువురు అల్పంగా గాయపడ్డారు. ట్రంప్ కుడిచెవికి గాయమైంది. రహస్య సేవా పోలీసు క్రూక్స్‌ను కాల్చిచంపాడు. వేదిక దగ్గరి క్రూక్స్ కారులో పేలుడు పదార్థాలు న్నాయి. క్రూక్స్ బెథెల్ పార్క్ గ్రామ ఉన్నత పాఠశాలలో 2022లో గణిత, విజ్ఞానశాస్త్రాల్లో పురస్కార విద్యార్థి. రిపబ్లికన్ ఓటర్. 17 ఏళ్ల వయసులో బైడెన్ ప్రమాణ స్వీకారం రోజు ప్రోగ్రెసివ్ పొలిటికల్ యాక్షన్ కమిటీకి చందా ఇచ్చాడు. ఈ కమిటీ ప్రజల నుండి చందాలు వసూలు చేసి అభ్యర్థులకు, పార్టీ కమిటీలకు ఇస్తుంది.

1865లో అబ్రహాం లింకన్, 1881లో జేమ్స్ గార్ఫీల్డ్, 1901లో విలియం మెకిన్లి, 1963లో జాన్ ఎఫ్. కెనడి హత్యలకు గురైన అధ్యక్షులు. 1933లో ఫ్రాంక్లిన్ రూజ్వెల్ట్, 1975లో గెరాల్డ్ ఫోర్డ్, 1981లో రొనాల్డ్ రీగన్, 2011లో అరిజోనా డెమొక్రాట్ గాబ్రియెల్ గిఫోర్డ్స్ చావు నుండి తప్పించుకున్నారు. అమెరికాలో తుపాకులు చాలాకాలం నుండి విపరీతంగా ప్రజల దగ్గరఉన్నాయి. లింకన్, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్, గాయకుడు జాన్ లెనాన్ మొదలగువారు తీవ్ర వామపక్ష భావాల సమాజ సంస్కర్తలు.

అమెరికాలో పెరిగిన తుపాకి హింస ప్రజారోగ్య క్షీణతకు, ప్రజల బాధలకు, కష్టనష్టాలకు దారితీస్తుందని అమెరికా ప్రధాన శస్త్రవైద్యుడు డాక్టర్ వివేక్ హల్లెగెరె మూర్తి బాధపడ్డారు. అమెరికా ప్రభుత్వ 8 యూనిఫాం సేవల్లో ప్రజారోగ్యం ఒకటి. ఈ సేవాధికారిని అధ్యక్షుడు నియమిస్తారు. పార్లమెంటు ఎగువసభ (సెనేట్) ఈ నియామకాన్ని ధృవీకరిస్తుంది. ఆరోగ్యాన్ని మెరుగుపర్చే, ప్రమాదాలను తగ్గించే విజ్ఞానశాస్త్ర సమాచారాన్ని ఈ ప్రభుత్వ వైద్యుడు అమెరికన్లకు అందిస్తారు. ప్రజారోగ్య కార్యాచరణ ప్రధానాధికారిగా సమర్థుడైన డాక్టర్ వివేక్‌మూర్తి ఒబామా కాలం నుండి కొనసాగుతున్నారు.తుపాకి హింస రోజూ జరుగుతోంది. హత్యలు, గాయాలు పెరిగాయి. పిల్లలు, విద్యార్థులు, యువకులు, నల్లజాతీయులు ఈ హింసల్లో తీవ్ర బాధితులు. అమెరికాలో ఏటా 50 వేల మంది తుపాకులకు బలవుతున్నారు. హత్యల ప్రత్యక్ష సాక్షులపై, కాల్పుల నుండి తప్పించుకున్నవారిపై, కాల్పుల్లో గాయపడినవారిపై, ఆత్మీయులను కోల్పోయిన వారిపై, తల్లిదండ్రులు చనిపోయిన అనాథలపై తీవ్ర మానసిక ప్రభావం ఉంటుంది.

2012లో కనెక్టికట్ రాష్ట్రం న్యూటౌన్ శాండిహుక్ ప్రాథమిక పాఠశాలలో ఒక తుపాకి దారుడు 20 మంది పిల్లలను, ఆరుగురి పెద్దలను చంపాడు. 24మే2022 న టెక్సాస్ రాష్ట్రం ఉవాల్డె నగరంలో రాబ్ ప్రాథమిక పాఠశాలలోకి తుపాకీతో ప్రవేశించిన వ్యక్తి 19 మంది విద్యార్థులను, ఇద్దరు ఉపాధ్యాయులను చంపాడు. ఈ కేసులో ఆయుధాల దలాలీలు హతుల కుటుంబాలకు ఒక్కొకరికి 20 లక్షల డాలర్లిచ్చి కేసు కొట్టేయించుకున్నారు. ఇంత కంటె ఘోరమైన ఘటనలు, పిల్లలు బళ్ళలో తోటి పిల్లలను కాల్చి చంపిన చర్యలెన్నో! చిన్న తగాదాలతో నల్లవారిని, భారతీయులతో సహా విదేశీయులను చంపిన శ్వేత జాతి అహంకారులు ఎందరో!

ఆయుధధారి ట్రంప్‌ను కాల్చేటంత దగ్గరగా ఎలా వచ్చాడు? మూల కారణాలను, తెరవెనుక వ్యక్తులను తెలుసుకునే అవకాశాలను, హంతకున్ని చంపి, పోలీసులు పోగొట్టారు. ఆయుధాలపై పరిమితుల విధింపును సంప్రదాయవాద రాజకీయులు వ్యతిరేకిస్తారు. ఈ నేపథ్యంలో సమాఖ్య ఆయుధ నియంత్రణ చట్టాలు



> **ఆయుధధారి ట్రంప్‌ను కాల్చేటంత దగ్గరగా ఎలా వచ్చాడు? మూల కారణాలను, తెరవెనుక వ్యక్తులను తెలుసుకునే అవకాశాలను, హంతకున్ని చంపి, పోలీసులు పోగొట్టారు. ఆయుధాలపై పరిమితుల విధింపును సంప్రదాయవాద రాజకీయులు వ్యతిరేకిస్తారు. ఈ నేపథ్యంలో సమాఖ్య ఆయుధ నియంత్రణ చట్టాలు పనిచేస్తాయా? అమెరికాలో కొన్ని రాష్ట్రాల్లో ఆయుధ వినియోగంపై పరిమితులు ఉన్నాయి. వీటిని తొలగించాలని రిపబ్లికన్ల పాలిత రాష్ట్రాలు తీర్మానించాయి. న్యూయార్క్ నగరం 6వ అవెన్యూ 42వ వీధి మూల ఒక ట్రాఫిక్ బోర్డు టైమ్స్ స్క్వేర్ తుపాకుల స్వేచ్ఛా ప్రాంతమని ప్రకటిస్తోంది.**

పనిచేస్తాయా? అమెరికాలో కొన్ని రాష్ట్రాల్లో ఆయుధ వినియోగంపై పరిమితులు ఉన్నాయి. వీటిని తొలగించాలని రిపబ్లికన్ల పాలిత రాష్ట్రాలు తీర్మానించాయి. న్యూయార్క్ నగరం 6వ అవెన్యూ 42వ వీధి మూల ఒక ట్రాఫిక్ బోర్డు టైమ్స్ స్క్వేర్ తుపాకుల స్వేచ్ఛా ప్రాంతమని ప్రకటిస్తోంది.

అధ్యక్షుడు జోబైడెన్ ఆయుధ నియంత్రణకు సమాఖ్య చట్టం చేయలేదు. కాని తుపాకి దలాలి గుంపును నియంత్రించమని శాసన నిర్మాతలను కోరారు. ఈ గుంపుకు సాయపడే బలీయ రాజకీయ బృందం 'నేషనల్ రైఫిల్ అసోసియేషన్' బైడెన్‌ను విమర్శించింది. ఆయుధ నియంత్రణలను మరింత సడలించాలని ఉద్యమించింది. చట్టబద్ధ తుపాకి యజమానులపై బైడెన్ చేస్తున్న యుద్ధానికి డా. మూర్తి సలహాలు పొడిగింపని ఈ అసోసియేషన్ నిందించింది. అమెరికాలో అతిశక్తివంతమైన తుపాకీ దలాలీలు, కొన్ని రాజకీయ శక్తుల అండదండలతో, దశాబ్దాల తరబడి సమాఖ్య ఆయుధ నియంత్రణ సంస్కరణలను అడ్డుకుంటున్నాయని న్యాయవాదుల న్నారు.

స్వీయరక్షణకు, పర నియంత్రణకు ఆయుధాలు ధరించే స్థితికి అమెరికా సమాజం దిగజారింది. పాలకులు లాబీయిస్టులకు బందీలు. చరిత్ర నుండి గుణపాఠాలు నేర్చుకోని రాజకీయులు ఆయుధ సంస్థల కొమ్ముకాస్తూనే ఉన్నారు. ఆయుధ అమ్మకాలకు, కొనుగోళ్లకు అనుమతులిస్తున్నారు. "విచ్చలవిడిగా దొరుకుతున్న తుపాకులతో ప్రజలు ఎక్కువగా మరణిస్తున్నారు. వీటి నియంత్రణకు కఠిన చట్టాల అవసరముంది." అని జూన్ 25న డా. మూర్తి వ్యాఖ్యానించారు.ప్రాణభయం లేకుండా పిల్లలు బడులకు, ప్రజలు ఉద్యోగాలకు, సంతలకు, ప్రార్థనా స్థలాలకు పోవడానికి అనుకూలంగా అమెరికా మారాలి. ఆయుధ నియంత్రణకు నిఘా, ఆయుధాల నిరాకరణలను అమలు చేయాలి. హత్యలపై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.

ట్రంప్‌పై కాల్పు ఆయన రిపబ్లికన్ అభ్యర్థిత్వ రద్దుకు ఉద్దేశించింది. కాని ట్రంప్‌కు సానుభూతి ఓట్లను పెంచవచ్చు. ఆరోగ్యం బాగులేని బైడెన్‌పై అధ్యక్ష అభ్యర్థి పోటీ నుండి తప్పుకొమ్మని ఒత్తిడి పెరగవచ్చు. అధ్యక్షుడు బైడెన్, పూర్వ అధ్యక్షుడు ఒబామా అమెరికాలో హింసకు తావు లేదనడం ఆనవాయితి స్పందన. అమెరికాలో 2008 నుండి జాత్యహంకారంతో సమీకరణ జరిగింది. 2016 నుండి ట్రంపీయంతో పెరిగింది.

రాజకీయ వ్యవస్థ భ్రష్టుపట్టింది. ప్రజలు దీన్ని వ్యతిరేకిస్తున్నారు. భారతదేశంలో పదేండ్ల నుండి ఈ రాజకీయ విచిత్రం జరుగుతోంది. నేటి రాజకీయులు గెలుపే పరమావధిగా పనిచేస్తున్నారు. ఈ ధోరణి మార కుంటే ప్రజలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకో గలరు. అరాచకం, హింస పెరగగలవు. చరిత్రలో ఉద్యమ కారులను, సమాజ నిర్మాతలను, ప్రజా పాలకులను సమానత్వం, న్యాయం నచ్చని ఉన్మాదులు చంపారు. జనసామాన్య విరోధులను, దోపిడీదారులను, ప్రభు భక్తులను, నియంతలను ప్రజలు ఏకమై హత్యచేశారు. ప్రజా సమస్యలపై నిరసనోద్యమాల్లో ప్రత్యామ్నాయ, ప్రతిపక్షాలు కలవకపోతే ప్రజాస్వామ్యం పతనమౌతుంది. చర్చలు, సంప్రదింపులు, సహకార సమన్వయాలతో ఏకాభిప్రాయానికి రావాలి. మతోన్మాదాన్ని అడ్డుకోవాలి.

అమెరికాతో సహా ప్రపంచ దేశాలు తీవ్రంగా ఆలోచించవలసిన సమయమిది. చంపవలసిన, చావవలసిన అవసరాలే లేవని హత్యకు గురైన అమెరికన్ గాయకుడు లెనాన్ అన్నారు. సత్యం, అహింసల ఆచరణ ఆరాధకుడు గాంధీ హంతకుల అనుచరులు అబద్ధాలు, హింసపై ఆలోచించుకోవాలి.

బోనాల్లో స్వీయ నియంత్రణ పాటించండి


- ఉజ్జయినిలో జోగినీలు, శివసత్తులతో ఐదుగురికి అవకాశం: రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆషాడ బోనాల సందర్భంగా ఈ నెల 21,22 తేదీల్లో జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళీ జాతరలో ప్రతిఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ కోరారు. గురువారం హైదరాబాద్‌లోని దేవాదాయ శాఖ రాష్ట్ర కార్యాలయంలో జోగినీలతో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బోనాల పండుగ సందర్భంగా భక్తుల రద్దీ నియంత్రణ కోసం చేపట్టే ప్రభుత్వ చర్యలకు పూర్తిగా సహకరిస్తామని జోగినీలు హామీనిచ్చారు. బోనాల్లో పాల్గొనేందుకు వచ్చే జోగినీలు, శివసత్తువలతో పాటు గరిష్ఠంగా ఐదుగురికి అవకాశం కల్పిస్తామని ఆమె హామీనిచ్చారు. మహంకాళీ జాతరను వైభవంగా నిర్వహించేందుకు భారీ కేడ్లు, తాగునీటి వసతి, క్యూ లైన్లను ఏర్పాటు చేశామన్నారు. బోనాల సమర్పణకు జోగినీలు, శివసత్తువులు మధ్యాహ్నం 1:30 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బాటా చౌరస్తా నుంచి రావాలని దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ సీపీ విక్రంసింగ్ మాన్, నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ సూచించారు. దేశంలోనే తెలంగాణకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన బోనాలు జాతరలో జోగినీల పాత్రను ప్రశంసించారు. ఫలహారం బండ్లను రాత్రి 12 గంటలకు క్లోజ్ చేయాలని చెప్పారు. సమావేశంలో జోగినీలు శ్యామల, వైష్ణవి, రాధిక, వెన్నెల, విశాఖ, శ్రుతి, క్రాంతి తదితరులు మాట్లాడారు.

ఫిరాయింపుల కేసు 22కి వాయిదా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలనే కేసులో స్పీకర్‌కు గడువు విధిస్తూ ఉత్తర్వుల జారీకి వీల్లేదని అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదించారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలు తెల్లం వెంకటరావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై అనర్హత వేటు వేయాలని కోరుతూ ఆ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కూనం వివేకానంద వేసిన పిటిషన్లను కొట్టేయాలని ఆయన హైకోర్టులో వాదించారు. ఆ పిటిషన్లను జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి గురువారం విచారించారు. రాజ్యాంగబద్ధంగా అత్యున్నత పదవిలో ఉన్న స్పీకర్‌కు గడువు విధించి అప్పటిలోగా అనర్హత పిటిషన్లపై విచారణ చేసేందుకు ఆదేశించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు కిహొటో హొలోహాన్ కేసులో సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నాయనీ, పిటిషనర్లు ముగ్గురు జడ్జీల తీర్పు ప్రకారం మూడు నెలల్లోగా స్పీకర్ చర్యలు తీసుకోవాలని కోరడం చెల్లదన్నారు. అయిదుగురు జడ్జీలు ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. గతంలో మాజీ మంత్రి తలసాని బీఆర్ఎస్‌లో చేరడాన్ని మరో మాజీ మంత్రి ఎర్రబెల్లి సవాల్ చేసిన కేసును ఇదే హైకోర్టు కొట్టేసిందని గుర్తుచేశారు. హిమచల్‌ప్రదేశ్ హైకోర్టు తీర్పు ప్రకారం కూడా స్పీకర్‌కు కోర్టులు గడువు విధించడానికి వీల్లేదని తెలిపారు. పిటిషన్లను వెంటనే విచారణ పూర్తి చేసి పిరాయింపుదారుల ఆటకట్టించాలని పిటిషనర్ల తరఫు అడ్వొకేట్లు గండ్ర మోహన్‌రావు, రామచందర్‌రావు కోరారు. అనంతరం కోర్టు విచారణను ఈనెల 22కి వాయిదా వేసింది.

హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రవిగుప్తా బాధ్యతలు స్వీకరణ



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రవిగుప్తా గురువారం సచివాలయంలో బాధ్యతలను స్వీకరించారు. 1990 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అయిన రవిగుప్తా.. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయించబడిన తర్వాత ఏఎస్పీ స్థాయి నుంచి డీజీపీ స్థాయి వరకు వివిధ హోదాలను నిర్వహించి చిత్తశుద్ధిగల పోలీసు అధికారిగా పేరు పొందారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రవిగుప్తాను రాష్ట్ర పోలీసు బాస్‌గా ఎన్నికల కమిషన్(ఈసీ) నియమించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏడు నెలల పాటు డీజీపీగా పని చేసిన ఆయనను.. మూడ్రోజుల క్రితం హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ప్రభుత్వం బదిలీ చేసింది. నూతన బాధ్యతలను స్వీకరించాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రవిగుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు. రవిగుప్తాకు మరో ఏడాది పాటు సర్వీసు ఉన్నది.

రైతన్నకు రుణ విముక్తి తెలంగాణ ప్రగతికి నాంది

- విపక్షాలకు మాట్లాడే నైతిక అర్హత లేదు : సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రైతన్నకు రుణ విముక్తి తెలంగాణ ప్రగతికి నాంది అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) తెలిపారు. రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. పదేండ్లలో కేసీఆర్ సర్కారు చేయనిది నెలన్నరలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపెట్టిందని తెలిపారు. రుణమాఫీపై విపక్షాలకు మాట్లాడే నైతిక అర్హత లేదని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. వరంగల్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామనీ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే రైతు రాజ్యం సాధ్యమని ప్రకటించారు. గత ప్రభుత్వం ఎనిమిది విడతల్లో మొక్కుబడిగా చేసిన రుణమాఫీతో రైతులు విముక్తులు కాలేదని తెలిపారు. అందుకే ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్నామని పేర్కొన్నారు. దేశచరిత్రలోనే సీఎం రేవంత్‌రెడ్డి పేరు చిరస్థాయిలో నిలిచిపోతుందని తెలిపారు. అభినందించాల్సింది పోయి విపక్షాలు విమర్శలకు దిగటాన్ని తప్పుబట్టారు. బడా కంపెనీలకు లక్షల కోట్ల రూపాయల రుణ మాఫీ చేస్తున్న మోడీ సర్కారుకు రైతుల రుణమాఫీ చేసేందుకు మాత్రం చేతులు రావడం లేదని విమర్శించారు. 60 ఏండ్లు దాటిన రైతులకు పింఛన్లు ఇస్తామని 2019 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన మోడీ సర్కారు ఆ తర్వాత మాట తప్పిందని విమర్శించారు. అన్నదాతల పట్ల చిత్తశుద్ధి ఉంటే కనీస మద్దతు ధరల చట్టం తేవాలనీ, దేశమంతటా రైతులకు రుణమాఫీ చేయాలని సవాల్ విసిరారు.

కొడంగల్ లిఫ్ట్ పనులపై నాలుగు వారాలకోసారి సమీక్ష

- సీఎం రేవంత్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులపై ప్రతి నాలుగు వారాలకోసారి సమీక్ష చేస్తానని సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిపై సాగునీటి శాఖ ఉన్నతాధికారులతో సీఎం కొద్దిసేపు భేటీ అయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కొడంగల్‌లో ఫిష్‌మార్కెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. మద్దూరు రెసిడెన్షియల్ క్యాంపస్ నిర్మాణంపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సాగునీటి శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్, ఈఎన్సీ బి. అనిల్‌కమార్ తదితరులు పాల్గొన్నారు

యూపీలో రైలు ప్రమాదం

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని గోండా సమీపంలో గురువారం మధ్యాహ్నం చండీగఢ్-దిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన ఎనిమిది బోగీలు పట్టాలు తప్పడంతో నలుగురు ప్రయాణీకులు మృతి చెందిగా, మరో 30 మందికిపైగా గాయపడ్డారు. ఈ ప్రమాదానికి గల కారణం ఇంకా వెల్లడికాలేదు. రాష్ట్రంలోని గోండా, జిలాహి వద్ద ఉన్న పికౌర వద్ద ఈ ప్రమాదం జరిగింది. సమాచారం తెలిసిన వెంటనే సహాయక బృందాలు అక్కడకు తరలివెళ్లాయి. అయితే వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో సహాయక కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోంది. 40 మందితో కూడిన వైద్య బృందాన్ని, 15 అంబులెన్సులు సంఘటన స్థలానికి తరలించారు. 15904 నంబర్ గల ఈ ట్రైన్ చండీగఢ్ నుంచి అస్సాంలోని దిబ్రూగఢ్ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. రైలుకు చెందిన మొత్తం 21 బోగీల్లో ఎనిమిది బోగీలు పట్టాలు తప్పగా, ఇందులో ఐదు ఏసి బోగీలు పూర్తిగా పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదం కారణంగా ఈ మార్గంలో రైళ్ల ప్రయాణానికి తీవ్ర అంతరాయం కలుగుతోంది. రెండు రైళ్లను పూర్తిగా రద్దు చేయగా, మరో 11 రైళ్లను దారి మళ్లించారు. ప్రమాదానికి గురైన రైలు ప్రయాణీకుల కోసం ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. కాగా, ప్రమాదంలో మరణించిన వారి సంఖ్యపై సందిగ్ధత నెలకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించారని నార్త్ ఈస్ట్రన్ రైల్వే జనరల్ మేనేజర్ సౌమ్య మథూర్, ఇతర రైల్వే అధికారులు ప్రకటించారు. అయితే ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పతాక్, గోండా కలెక్టర్ నెహ శర్మ ఈ ప్రమాదంలో నలుగురు మరణించినట్లు మీడియాకు వెల్లడించారు. ఈ ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా స్పందించారు. బాధిత ప్రయాణీకులకు తగిన సహాయం అందించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ మాట్లాడుతూ ఈ ప్రమాదంపై స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు చెప్పారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదానికి ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే డిమాండ్ చేశారు. రైల్వే భద్రతను మోడీ ప్రభుత్వం 'ఏ విధంగా ప్రణాళికాబద్ధంగా ప్రమాదంలో పడేసింది' అనేదానికి ఈ ప్రమాదం ఒక ఉదాహరణ అని ఖర్గే విమర్శించారు. కాగా, 2024లో ఇది నాలుగో రైలు ప్రమాదం. గత నెలలో పశ్చిమ బెంగాల్‌లోని డార్జింగ్‌లో కంచనగంగ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో 10 మంది మరణించగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు.

రాయల చంద్రశేఖర్ మృతిపై సీపీఐ(ఎం) సంతాపం

- నివాళులర్పించిన పోతినేని, నున్నా

నవతెలంగాణ-ఖమ్మం

సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ కేంద్ర కమిటీ సభ్యులు, రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ అకాల మరణంపై సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలిపింది. ఎంఎల్ పార్టీ కార్యాలయంలో రాయల మృతదేహాన్ని గురువారం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సందర్శించి నివాళ్లర్పించారు. రాయల చంద్రశేఖర్ అకాల మరణం ప్రజా ఉద్యమాలకు, ముఖ్యంగా వామపక్ష, ప్రజాతంత్ర, లౌకికశక్తులకు తీరని లోటని అన్నారు. ప్రజా ఉద్యమాలపై రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాల్లో పోరాటాల్లో కలిసి పనిచేశారని గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, పి.సోమయ్య, ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, నవీన్‌రెడ్డి, విష్ణువర్ధన్ తదితరులున్నారు. తమ్మినేని సంతాపం

రాయల చంద్రశేఖర్ అకాల మృతికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంతాపం, కుటుంబానికి సానుభూతిని ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన అనేక ప్రజా పోరాటాలకు ఆయన నాయకత్వం వహించారని గుర్తు చేశారు. 50 ఏండ్ల పాటు కమ్యూనిస్టు ఉద్యమంలో అనేక పోరాటాలు నిర్మించి నాయకత్వం వహించారని చెప్పారు.

ఐఈడీ పేలి ఇద్దరు జవాన్లు మృతి

- మరో నలుగురికి గాయాలు

నవతెలంగాణ -చర్ల

మావోయిస్టులు అమర్చిన ఐఈడీ మందు పాతర పేలడంతో ఇద్దరు జవాన్లు మృతిచెందారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా తెర్రం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మండిమార్క దండకారణ్య ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు కూబింగ్‌కు వెళ్లారు. ఈ క్రమంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ మందు పాతర పేలడంతో ఇద్దరు జవాన్లు ప్రాణం కోల్పోయారు. మరో నలుగురుకి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని జిల్లా ఆస్పత్రికి తరలించారు. మావోయిస్టులు పథకం ప్రకారమే ఈ ఘటనకు పాల్పడినట్టు తెలుస్తోంది.

రుణాల రెన్యువల్‌లో నిర్లక్ష్యం..

- గణపురం సహకార సంఘం సొసైటీకి వర్తించని రుణమాఫీ
- లబోదిబోమంటున్న రైతులు



నవతెలంగాణ-గణపురం

రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్న కొందరు రైతులకు నిరాశే ఎదురైంది. 2018కి ముందు తీసుకున్న రుణాలు మాఫీ కాలేదు. దీనికి అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని రైతులంటున్నారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని ప్రాథమిక సహకార సంఘంలో ఒక్క సభ్యుడికి కూడా రుణమాఫీ వర్తించకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. గణపురం సొసైటీ పరిధిలో 5,000 మందికి సభ్యత్వాలు ఉన్నాయి. ఇందులో 2,919 మంది రైతులు రూ.8 కోట్లా 85 లక్షల రుణాలు తీసుకున్నారు. ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు రుణమాఫీ చేస్తామని చెప్పడంతో రైతులు రెన్యువల్ చేసుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీపై షెడ్యూల్ విడుదల చేసింది. 2018 తర్వాత కంటే ముందు రుణాలు తీసుకున్న వారికి సంబంధిత సహకార సంఘం పాలకపక్షం కానీ, బ్యాంకు అధికారులు కానీ రెన్యువల్ చేసుకోవాలని చెప్పలేదు. దీంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ ఒక్క రైతుకూ రుణమాఫీ అందడం లేదు. 2018 కంటే ముందు రైతులు రుణాలు తీసుకున్నారు. 2018 సెప్టెంబర్‌తో ఆ రుణాలు క్లోజ్ అయ్యాయి. ప్రభుత్వం 2018 నుంచి 2023 వరకు కటాఫ్ డేట్ ఇవ్వడంతో సహకార సంఘంలో ఉన్న రైతులకు రుణమాఫీ వర్తించడం లేదు.

బ్యాంకు అధికారులు సహకరించలేదు : గండు భిక్షపతి, సీఈఓ



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ములుగు బ్రాంచ్ అధికారులు రైతుల రుణాలు రెన్యువల్ చేద్దామని చెప్పినప్పటికీ బ్యాంకు అధికారులు పట్టించుకోలేదు. దీంతో ఏ ఒక్క రైతుకూ రుణమాఫీ వర్తించడం లేదు.

బ్యాంక్ అధికారులు, డీసీఓ నిర్లక్ష్యంతోనే..

సొసైటీ చైర్మెన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్



సహకార సంఘంలోని రైతుల రుణం మాఫీ కాకపోవడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ములుగు బ్రాంచ్ అధికారులు, డీసీఓ శైలజే కారణం. రుణమాఫీ కోసం బ్యాంక్ అధికారులకు రెన్యువల్ ఫామ్స్ పంపించాం.. కానీ బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం చేశారు. ఈ విషయం డీసీఓ శైలజకు చెప్పగా నిర్లక్ష్యంగా ఆడిటర్‌లను పంపించారు. వచ్చిన ఆడిటర్ రైతుల రుణమాఫీలో జీరో నమోదు చేశారు. దీంతో రైతులకు రుణమాఫీ వర్తించలేదు. ఈ విషయంపై మంత్రులు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కమిషనర్‌ను కూడా కలిశాం.

మాకు రుణమాఫీ కావాలి



గణపురం సహకార సంఘం సొసైటీలో మాకు రుణమాఫీ కావాలి. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందనే ఉద్దేశంతో రెన్యువల్ చేసుకోలేదు. సొసైటీ అధికారులూ రెన్యువల్ చేసుకోవాలని చెప్పలేదు. ప్రభుత్వం స్పందించి మా రుణాలను మాఫీ చేయాలి.

పరుష తిరుపతి రైతు నగరంపల్లి

రుణమాఫీపై సంబురాలు

- రైతు వేదికల్లో రైతులతో కలిసి పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం



నవతెలంగాణ- విలేకరులు

రైతు రుణమాఫీకి సంబంధించి గురువారం లక్ష రూపాయల వరకు రైతుల ఖాతాల్లో జమ అవడంతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, రాహుల్‌గాంధీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. హైదరాబాద్ నుంచి సీఎం నిర్వహించిన కార్యక్రమాన్ని రైతు వేదికల్లో రైతులతో కలిసి మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు వీక్షించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని రామాపురం గ్రామ రైతు వేదికలో రైతులతో కలిసి ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.తెలంగాణలో రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ పథకం పండుగ వాతావరణంలో నిర్వహించడం జరిగిందని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎంఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన రైతులనుద్దేశించి మాట్లాడారు. రాబోయే కాలంలో మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చి జిల్లా ప్రజలకు అండగా ఉంటామన్నారు. రుణమాఫీ పొందిన రైతుల ఖాతాల్లో డబ్బులు పడకున్నా పాత బాకీకి ఎవరైనా జమ చేసుకున్నా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిట్యాల రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండల కేంద్రంలో రైతులతో కలిసి సంబరాల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ర్యాలీ నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సూర్యాపేటలో రైతు వేదిక కార్యక్రమంలో మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో రైతు సంబురాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఎడ్లబండ్లతో ర్యాలీ నిర్వహించారు. కొడంగల్ నియోజవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. యాచారం, మంచాల, ఆదిభట్ల మండలాల్లో రైతులు సంబురాలు చేసుకున్నారు. ఆమన్‌గల్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని రైతులకు స్వీట్లు తినిపించారు. వికారాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లో రైతు రుణమాఫీ సంబురాలు నిర్వహించారు. తాండూరులో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొని ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పెద్దేముల్, యాలాల మండలాల్లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలో రైతులతో కలిసి ఎమ్మెల్యే ర్యాలీలో పాల్గొని, సంబరాలు జరుపుకున్నారు. ఎడ్లబండి నడిపారు.

వాజేడు గుడిసెవాసులకు భద్రత కల్పించాలి

- స్థలాలకు పట్టాలివ్వాలి
- తాగునీరు, విద్యుత్, రోడ్ల సౌకర్యం కల్పించాలి : మాజీ ఎంపీ మిడియం బాబురావు
- ఐటీడీఏ కార్యాలయం వద్ద ధర్నా



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా వాజేడు మండలంలోని పూసూరు గ్రామం సర్వేనెంబర్-11లోని రెవెన్యూ భూమిలో కొంతకాలంగా నివసిస్తున్న నిరుపేద గిరిజనులకు ప్రభుత్వం భద్రత కల్పించాలని మాజీ ఎంపీ మిడియం బాబురావు డిమాండ్ చేశారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వై జంక్షన్ నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు వరద బాధితులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా చేశారు. ఈ సందర్భంగా మిడియం బాబురావు మాట్లాడుతూ.. వాజేడు మండలంలోని గోదావరి తీరం వెంబడి నివసించే గిరిజనులు వరదలు వచ్చినప్పుడల్లా పునరావాసాలకు వెళ్లి తలదాచుకుంటున్నారని అన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం సురక్షిత ప్రాంతాల్లో ఇండ్లు నిర్మించి, అన్ని వసతులూ కల్పించాల్సి ఉందన్నారు. బాధితులు ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 11లో సెప్టెంబర్ 2023 నుంచి గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని చెప్పారు. పలుమార్లు బాధితులు



ఐటీడీఏ పీఓలకు మొరపెట్టుకున్నా స్పందన లేదన్నారు. మళ్లీ వరదలు వస్తున్నాయని, వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గిరిజనులు దోమల బారినపడి విష జ్వరాలతో తల్లడిల్లుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారికి ఏం జరిగినా ఐటీడీఏ పీఓ, జిల్లా కలెక్టర్లే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి బాధితులకు తాగునీరు, విద్యుత్, రోడ్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

సమస్య పరిష్కరించే వరకు పోరాటం
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి

సమస్యలు పరిష్కారమయ్యే వరకు గిరిజనుల తరపున పోరాడుతూనే ఉంటామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన బాధ్యత ఐటీడీఏ పీఓ, జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోతే గుడిసెవాసులు ఐటీడీఏ కార్యాలయంలోనే ఉంటూ చావో, బతుకో తేల్చుకుంటారన్నారు. గతేడాది వచ్చిన వరదల్లో కొండాయి గ్రామంలో ఏడుగురు మృతి చెందారని చెప్పారు. ప్రాజెక్టు నగర్‌లో ఆ గ్రామం పూర్తిగా కొట్టుకుపోయి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగిందన్నారు. వరద బాధితులకు సురక్షిత పాంతాల్లో శాశ్వత గృహ నిర్మాణాలు చేపట్టి అన్ని వసతులూ కల్పించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐటీడీఏ పీఓ వాసంతరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, నాయకులు దావూద్, పెదం రమాదేవి, దుగ్గి చిరంజీవి, బెజ్జరి దామోదర్ బచ్చల కృష్ణబాబు, గుగ్గిళ్ళ దేవయ్య, బచ్చల సౌమ్య, తోలేం ముత్తయ్య, పూనం కృష్ణ బాబు, శాంతకుమారి, పాయంకుమారి, తోలం కృష్ణారావు పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకులు బలరాం మృతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) సీనియర్ నాయకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు నల్లబెల్లి బలరాం మరణించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. 1983లో ఉపాధ్యాయునిగా చేరారు. 2017లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ పొందారు. ఉపాధ్యాయునిగా చేరినప్పటి నుంచి ఉద్యోగ విరమణ పొందే వరకు యూటీఎఫ్‌లో వివిధ బాధ్యతల్లో పనిచేశారు. శాస్త్రీయ దృక్పథం, అభ్యుదయ ఆలోచనలు కలిగిన బలరాం పనిచేసిన అన్ని పాఠశాలల్లోనూ మంచి ఉపాధ్యాయులుగా పేరుపొందారు. ఆయన సతీమణి మాణిక్యం కూడా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ పొందారు. కుమారుడు, కూతురు డాక్టర్లుగా పనిచేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.



బలరాం మృతి ఉద్యమాలకు తీరనిలోటు : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

మంచి ఉపాధ్యాయుడు, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు నల్లబెల్లి బలరాం మరనం అభ్యుదయ ఉద్యమాలకు తీరనిలోటని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. సంఘం ద్వారా మిత్రులుగా మారామని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అది నేటి వరకూ కొనసాగిందని వివరించారు. బలరాం బయ్యా అని పిలుస్తానని గుర్తు చేశారు. గురువారం ఉదయం 10.15 గంటలకు హైదరాబాద్‌లోని శివం రోడ్డులోని సీజన్ ఆస్పత్రిలో బలరాం బయ్యా అని పిలిచానని తెలిపారు. కండ్లు మాత్రమే తెరిచారని పేర్కొన్నారు. చూసిన నాలుగు గంటలకే దూరమవుతారని అనుకోలేదని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా యూటీఎఫ్ జిల్లాకు ఆయన అధ్యక్షులుగా, తాను ప్రధాన కార్యదర్శిగా 2004 నుంచి 2008 వరకు నాలుగేండ్లపాటు పనిచేశామని పేర్కొన్నారు. ఆయన భార్య మాణిక్యం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ పొందారని వివరించారు. బలరాం మరణం పట్ల జోహార్లు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

టీఎస్‌యూటీఎఫ్ నివాళి

బలరాం మరణవార్త తెలిసిన వెంటనే టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి, రాష్ట్ర నాయకులు టి లక్ష్మారెడ్డి, ఎం వెంకటి ఆస్పత్రికి వెళ్లి నివాళు లర్పించారు. ఆయన మరణం అభ్యుదయ, ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

మాటిచ్చాం.. మాఫీ చేశాం

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా సీఎం తన అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ మాటిస్తే శిలాశాసన మని మరోసారి నిరూపితమైందని సీఎం అన్నారు. "నాడు కరీంనగర్‌లో సోనియా గాంధీ తెలం గాణ ప్రజల ఆకాంక్ష నాకు తెలుసని మాటిచ్చారు. పార్టీకి తీరని నష్టం జరుగు తుందని తెలిసినా మాట తప్పని, మడమ తిప్పని నాయకురాలిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ వరంగల్ సభలో ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. 2లక్షల రుణ మాఫీ చేస్తున్నాం. గత పాలకులు రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి రెండు సార్లు మాట తప్పారు. మొదటి ఐదేండ్లలో కేసీఆర్ రూ.16 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి, రూ.12 వేల కోట్లు మాత్రమే ఇచ్చారు. రెండో సారి 2018లో రూ. 12 వేల కోట్లు మాఫీ చేస్తామని చెప్పి కేవలం రూ. 9 వేల కోట్లు మాత్రమే చెల్లించారు. పదేండ్లలో గత సర్కార్ రూ. 21 వేల కోట్ల రుణాలను మాత్రమే మాఫీ చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఎనిమిది నెలల్లోనే రూ.31 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తోంది.. నా 16 ఏండ్ల రాజకీయ ప్రయాణంలో మరుపురాని రోజిది. రుణమాఫీ చేసే భాగ్యం నాకు కలిగింది. ఏ అవాంతరాలు లేకుండా రుణమాఫీ పూర్తి చేస్తాం" అని ముఖ్యమంత్రి ప్రకటించారు. కొంత మంది రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ఉండాలనే అపోహ సృష్టిస్తున్నారనీ, రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని అన్నారు. పాస్‌బుక్ నే కొలబద్దగా తీసుకొని రుణాలను మాఫీ చేస్తున్నామని పేర్కొన్నారు. రుణమాఫీ ప్రక్రియలో సమస్యలు తలెత్తితే వ్యవసాయ శాఖ, సంబంధిత బ్యాంక్ అధికారులను సంప్రదించాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా ఇవ్వలేదనీ, మా ప్రభుత్వం ఒకటో తారీఖున జీతాలు ఇస్తున్నదని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన రూ.7 లక్షల కోట్ల అప్పులకు ప్రతి నెలా రూ. 7 వేల కోట్ల వడ్డీని కడుతున్నామని సీఎం తెలిపారు. అయినా రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు ఏడు నెలల్లో రూ. 29 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. రైతు రుణమాఫీని ప్రకటించిన వరంగల్‌లోనే త్వరలో రాహుల్ గాంధీ కృతజ్ఞత సభ ఏర్పాటు చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు. రుణమాఫీపై సవాల్ విసిరిన నాయకులను రాజీనామా చేయమని అడగబోమని విపక్షాలకు చురకలు అంటించారు. డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మాకు అప్పజెప్పినప్పటికీ రూపాయి, రూపాయి పోగేసి ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ అమలు చేసి చూపిస్తున్నామని తెలిపారు. గురువారం రూ. లక్షలోపు రుణాల వారిని విముక్తుల్ని చేశామన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఏ కార్పొరేట్ సంస్థ కూడా ఒకే రోజు బ్యాంకులకు రూ. 31 వేల కోట్ల రుణాలు చెల్లించిన చరిత్ర ఇప్పటి వరకు లేదని వ్యాఖ్యానించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు పోతున్నదని భట్టి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

రూ. లక్షలోపు రుణమాఫీలో అందోల్ దే అగ్ర స్థానం
ఆ తర్వాతి స్థానాల్లో హుస్నాబాద్, కల్వకుర్తి

రుణమాఫీ మొదటి విడతలో భాగంగా రూ.లక్ష వరకు రుణాలను రాష్ట్ర ప్రభుత్వం గురువారం మాఫీ చేసింది. ఇందులో రాష్ట్రంలో మొదటి స్థానంలో అందోల్ నియోజకవర్గం నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో హుస్నాబాద్, కల్వకుర్తి రెండూ మూడు స్థానాలు దక్కించు కున్నాయి. రాష్ట్రంలోని 110 నియోజకవర్గాల పరిధిలోని (9 నగర నియోజకవర్గాల్లో రైతు రుణాలు లేవు) 10,84,050 రైతు కుటుంబాలకు చెందిన 11,50,193 మంది రైతుల రుణ ఖాతాల్లో మొదటి విడతగా గురువారం రూ.6,098.93 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. అత్యధికంగా అందోల్ నియోజకవర్గంలో 19,186, హుస్నాబాద్ నియోజ కవర్గంలో 18,101, కల్వకుర్తి నియోజకవర్గంలో 17,270 రైతు కుటుంబాలు లబ్దిపొందాయి.

23 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈనెల 23 నుంచి ప్రారంభం కానున్నాయి. అదే రోజు శాసనసభ, ఆ మరుసటి రోజు (ఈనెల 24న) శాసనమండలి సమావేశం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితకు అసెంబ్లీలో తొలిరోజు సంతాపం తెలుపుతారు. ఈనెల 23న కేంద్రం తన పూర్తి స్థాయి బడ్జెట్‌ను పార్లమెంటుకు సమర్పించనున్న నేపథ్యంలో... ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 25న తన పూర్తి స్థాయి పద్దును అసెంబ్లీకి, మండలికి సమర్పించనుంది. ఈ మేరకు అధికారులు సన్నాహాలను పూర్తి చేశారు. బడ్జెట్‌కు ఆమోదముద్ర వేసేందుకు వీలుగా ఈనెల 25న ముఖ్యమంత్రి రేవంత్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించనున్నారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లోనే క్యాబినెట్ భేటీ కానుందని సమాచారం. బడ్జెట్ సమావేశాలను పది రోజులపాటు నిర్వహించే అవకాశముందని అధికార వర్గాలు తెలిపాయి. ప్రతీయేటా మార్చిలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ఆనవాయితీ ఉన్నప్పటికీ ఈ యేడాది లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్‌కు వెళ్లాయి. ఆ క్రమంలో ఇక్కడి కాంగ్రెస్ సర్కారు గత ఫిబ్రవరిలో రూ.2.75 లక్షల కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. దాని గడువు ఈనెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌కు వెళుతున్నది. వాస్తవానికి ప్రతి బడ్జెట్ సమయంలోనూ ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగించటం ఆనవాయితీ. కానీ ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా అసెంబ్లీ, మండలిని ఉద్దేశించి ఆనాటి గవర్నర్ డాక్టర్ తమిళిసై ప్రసంగించారు. ఇది జరిగి నాలుగు నెలలే అవుతుండటంతో ఈసారి బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ఉండబోదని స్పీకర్ కార్యాలయ వర్గాలు వివరించాయి.

అసెంబ్లీ, మండలి సమావేశాల షెడ్యూల్...

1) 23న శాసనసభ ప్రారంభం, అదే రోజు లాస్య నందితకు సంతాపం, సభ వాయిదా, అనంతరం సభా వ్యవహారాల సంఘం (బీఏసీ) సమావేశం
2) 24న శాసన మండలి ప్రారంభం
3) 25న ఉభయ సభల్లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రతిపాదన
4) 26న అసెంబ్లీకి, మండలికి సెలవు
5) 27 నుంచి 31 వరకు ఉభయ సభల కొనసాగింపు
6) 31న ఉభయ సభల్లో ద్రవ్య వినిమయ బిల్లు ప్రతిపాదన, ఆమోద ముద్ర

ప్రశాంతంగా డీఎస్సీ పరీక్షలు షురూ

(మొదటిపేజీ తరువాయి)

13,824 మంది, రెండో విడతకు 13,944 మంది దరఖాస్తు చేశారు. వారిలో సుమారు 82 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనట్టు తెలిసింది. ఈ పరీక్షలు వచ్చేనెల ఐదో తేదీ వరకు జరుగుతాయి. డీఎస్సీ రాతపరీక్షల నిర్వహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. డీఎస్సీకి 2,79,957 దరఖాస్తులొచ్చిన విషయం తెలిసిందే. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సెప్టెంబర్‌లో డీఎస్సీ ఫలితాలను విడుదల చేయాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. డీఎస్సీ రాతపరీక్షల నిర్వహణ కోసం పరీక్షా కేంద్రాల వద్ద పరిశీలకులను నియమించారు. వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. అభ్యర్థుల పేరు, సంతకం, ఫొటో, మాధ్యమం, పోస్టు, జిల్లా ఇలా హాల్ టికెట్లలో ఏమైనా తప్పులు దొర్లితే వారిని ఇబ్బంది పెట్టకుండా పరీక్ష రాయనివ్వాలని ఉన్నతాధికారులు సూచించారు. ఎన్నికల విధుల్లో పరిశీలకులు ఎంత బాధ్యతగా వ్యవహరిస్తారో అదే తరహాలో డీఎస్సీ రాతపరీక్షలను నిర్వహణలోనూ ఉండాలంటూ సూచించినట్టు సమాచారం. అభ్యర్థులు ఒకరికి బదులుగా ఇంకొకరు పరీక్షకు హాజరైతే కఠినంగా వ్యవహరించాలంటూ ఆదేశించినట్టు తెలిసింది.

పోలీసుల అదుపులో అభ్యర్థి

గురువారం మొదటిరోజు తొలివిడతకు మహబూబ్‌నగర్‌కు చెందిన ఓ అభ్యర్థి హైదరాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రానికి వచ్చారు. అయితే అతనికి షెడ్యూల్ ప్రకారం ఈనెల 24న పరీక్ష ఉన్నది. కానీ నకిలీ హాల్‌టికెట్ తీసుకుని గురువారం పరీక్షా కేంద్రానికి రావడం గమనార్హం.

ఆ హాల్‌టికెట్‌ను పరిశీలిస్తే అసలు నిజాలు బయటకు వచ్చాయి. ఒరిజినల్ హాల్‌టికెట్‌పై బార్‌కోడ్ ఉంటుంది. దాన్ని స్కాన్ చేస్తే అభ్యర్థికి సంబంధించిన మొత్తం వివరాలు వస్తాయి. కానీ ఆ అభ్యర్థి తెచ్చిన హాల్‌టికెట్‌పై బార్‌కోడ్ లేకపోవడం గమనార్హం. దీంతో ఇది నకిలీ హాల్‌టికెట్‌అని అధికారులు గుర్తించారు. వెంటనే అతన్ని పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం ఆ అభ్యర్థి పోలీసుల విచారణలో ఉన్నారు. నకిలీ హాల్‌టికెట్‌తో ఎందుకు పరీక్షా కేంద్రానికి వచ్చాడనే విషయం తెలియాల్సి ఉన్నది. ఆ అభ్యర్థి వచ్చిన పరీక్షా కేంద్రంలో గురువారం పరీక్ష లేదు.

ఒకటో తేదీ నుంచి అభినయ నేషనల్ థియేటర్ ఫెస్టివల్-2024

- పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అభినయ నేషనల్ థియేటర్ ఫెస్టివల్-2024 ఆగస్టు ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకు జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్, అభినయ థియేటర్ ట్రస్టు ప్రధాన సలహాదారులు సి.పార్థసారథి ప్రకటించారు. తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ, అభినయ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఆ ఫెస్టివల్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆయన హైదరాబాద్‌లో గురువారం ఆవిష్కరించారు. తెలుగు, కన్నడ, నాగ, మణిపురి, మరాఠీ నాటక ప్రదర్శనలుంటాయని, మొత్తం ఆరు నాటకాలతో పాటు ప్రతిరోజూ ప్రారంభ కార్యక్రమంగా కూచిపూడి నత్య ప్రదర్శనలుంటాయని తెలిపారు. ఒకటి నుంచి మూడో తేదీ వరకు ప్రతి రోజూ సాయంత్రం 5:30 గంటలకు రవీంద్రభారతిలో నాటక ప్రదర్శనలు ప్రారంభమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో అభినయ థియేటర్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీనివాస్, ట్రస్టీ క్రోసూరి సుబ్బారావు పాల్గొన్నారు.

నారాయణమూర్తిని పరామర్శించిన వీహెచ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అనారోగ్యంతో బాధపడుతున్న ప్రముఖ నటుడు ఆర్.నారాయణ మూర్తిని కాంగ్రెస్ నేత, రాజ్యసభ మాజీ సభ్యులు వి.హనుమంతరావు పరామర్శించారు. శుక్రవారం నారాయణమూర్తి చికిత్స పొందుతున్న పంజగుట్ట నిమ్స్ ఆస్పత్రిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పతో మాట్లాడి నారాయణమూర్తికి అందిస్తున్న చికిత్సను అడిగి తెలుసుకున్నారు. వీహెచ్‌తో పాటు నిమ్స్ ఎంప్లాయిస్ యూనియన్ లీడర్ రాజ్ కుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి పాలగుల శ్రీనివాస్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

కుక్కల దాడుల నివారణకు చర్యలు తీసుకోండి

- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజలపై ముఖ్యంగా పిల్లలపై కుక్కలు దాడులు చేసి, కరుస్తున్నాయనీ, ఆయా ఘటనల్లో పిల్లలు చనిపోతున్నారని హైకోర్టు పేర్కొంది. అందువల్ల వాటి నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కుక్కల దాడుల నివారణకు తీసుకునే చర్యలకు సంబంధించి తగిన మార్గదర్శకాలతో తమ ముందుకు రావాలని సూచించింది. ఈ విషయంలో కోర్టులు చెప్పేదాని కంటే నిపుణుల కమిటీ ఇచ్చే సలహాలే కీలకమని అభిప్రాయపడింది. వనస్థలిపురానికి చెందిన విక్రమాదిత్య ఇతరులు వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే బెంచ్ గురువారం విచారిం చింది. ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఆరు కమిటీలు వేసిందనీ, జంతు సంరక్షణ కమిటీలతో కలిసి కుక్కల దాడుల నివారణకు చర్యలను నివేదించాలని ఆదేశించింది. రాష్ట్రంలో 3.80 లక్షల వీధి కుక్కలు ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. నిపుణులతో చర్చించి తగిన పరిష్కార ప్రతిపాదనలతో ఈ నెల 31న విచారణకు రావాలని కోర్టు ఆదేశించింది.

డీఎస్సీ పరీక్షల వాయిదాకు హైకోర్టు నో

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డీఎస్సీ పరీక్షలను వాయిదా వేసేందుకు హైకోర్టు నిరాకరించింది. పరీక్షలు ఇప్పటికే మొదలైన కారణంగా తాము జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. తుది ఉత్తర్వులకు లోబడి పరీక్షలు ఉండేలా షరతు విధించాలన్న పిటిషనర్ల వినతిని సైతం తిరస్కరించింది. విచారణను ఈనెల 28కి వాయిదా వేస్తూ జస్టిస్ పి.కార్తీక్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గత ఫిబ్రవరిలో ఇచ్చిన నోటిఫికేషన్ మేరకు గురువారం పరీక్షలు మొదలయ్యాయనీ, ఈ దశలో పరీక్షలను వాయిదా వేయవద్దన్న ప్రభుత్వ వినతిని హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఇప్పటికే 2.5 లక్షల మంది హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని ప్రభుత్వం చెప్పింది. పరీక్షల వాయిదా కోరుతూ వికారాబాద్ జిల్లా నాగులపల్లికి చెందిన రాంపల్లి అశోక్ ఇతరులు వేసిన పిటిషన్‌లో విద్యా శాఖ కౌంటర్ వేయాలని ఆదేశించింది.

యజమానులు పేర్లను ప్రదర్శించాలి

- యూపీ పోలీసుల ఉత్తర్వులుపై తీవ్ర విమర్శలు
- ఫాసిస్టులను అనుసరిస్తున్న బీజేపీ-ఆర్ఎస్ఎస్ .. సీపీఐ(ఎం)

లక్నో : కన్వర్ యాత్ర సందర్భంగా ఉత్తరప్రదేశ్ పోలీసులు తాజాగా ఇచ్చిన ఉత్తర్వులపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కన్వర్ యాత్ర జరిగే మార్గంలో అన్ని హోటళ్ల యాజమానులు తమ పేర్లను ప్రముఖంగా కనబడే విధంగా ప్రచురించాలని ముజఫర్‌నగర్ పోలీసులు ఉత్తర్వులు చేయడం వివాదస్పదంగా మారింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకునే పోలీసులు ఉత్తర్వులు జారీ చేసారని విమర్శలు వస్తున్నాయి. ఈ ఉత్తర్వులపై సీపీఐ(ఎం) తీవ్రంగా స్పందించింది. ఫాసిస్టులతో పోరాడలని చరిత్ర నేర్పిందని అయితే ఫాసిస్టులను బీజేపీ-ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్నాయని ఒక ప్రకటనలో సీపీఐ(ఎం) విమర్శించింది. మతపరమైన విభజనను సృష్టించేందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ పోలీసులు చేసిన సిగ్గు మాలినచర్యగా ఈ ఉత్తర్వులను విమర్శించింది. అలాగే ఉత్తరాఖండ్‌లోనూ ముస్లిం దుకాణ యజమానులను లక్ష్యంగా చేసుకునే యత్నం జరుగుతోందని సీపీఐ(ఎం) విమర్శించింది.

మెడికల్ డివైజెస్ పార్క్ నుంచి ఉత్పత్తి

- కేటీఆర్ హర్షం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సుల్తాన్‌పూర్ మెడికల్ డివైజెస్ పార్క్ నుంచి ఉత్పత్తి ప్రారంభం కావడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన ఈ పార్క్ రాష్ట్రానికి ఎంతో సంపద సష్టించే వనరు కానున్నదని తెలిపారు. ఈ మేరకు గురువారం ట్వీట్ చేశారు. హైదరాబాద్‌ను మెడికల్ ఎక్విప్‌మెంట్ల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దాలన్నలక్ష్యంతో ఏర్పాటు చేసినట్టు గుర్తుచేశారు. ఆ పార్క్‌లో ఏర్పాటైన సహజానంద్ మెడికల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌లో మొట్ట మొదటి సారిగా స్టెంట్‌లను ఉత్పత్తి చేసిందని తెలిపారు. తెలంగాణలో ఉత్పత్తి అయ్యే ప్రొడక్ట్‌లు దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి కానున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.

ఆ ఇద్దరు మాకొద్దు !

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికకు కాంగ్రెస్ నేతల మోకాలడ్డు ?
- చంద్రబాబుతో రేవంత్‌కు సిఫారసు !!
- మంత్రి పదవి ఇస్తేనే వస్తా : మహిళా ఎమ్మెల్యే షరతు
- రసకందాయంలో కప్పదాట్లు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాజకీయాలు ఎప్పుడూ కొంగొత్త పాఠాలు నేర్పుతూనే ఉంటాయి. నేతలు సైతం వాటివెంట పరుగెత్తుతూనే ఉంటారు. అవకాశాలను అందిపుచ్చుకుని అందలమెక్కాలని ఉవ్విళ్లూరుతుంటారు. అయితే పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవు. అప్పుడప్పుడు తట్టు తాకుతూనే ఉంటాయి. ఏండ్ల తరబడి రాజకీయాలను శాసించిన వారే, కాలం తిరగబడితే సాధారణ పౌరుల్లో కలిసిపోవాల్సి వస్తుంది. ఇప్పుడు అర్బన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పరిస్థితి దాదాపు అలాగే ఉంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఇద్దరు ఎమ్మెల్యేలకు ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. అధికార పార్టీలో చేరడానికి ప్రయత్నాలు చేస్తున్నా, అందుకు అవతలి నుంచి సానుకూల పవనాలు వీచడం లేదు. కాంగ్రెస్ నేతలు ససేమిరా ఒప్పుకోవడం లేదు. కష్టాల నావలో పార్టీని వదిలేసి పదవుల కోసం గడపదాటారనీ, ఇప్పుడు పార్టీ అధికారంలోకి రాగానే మళ్లీ పదవులు కట్టబెడితే ఉన్నవాళ్ల పరిస్థితి ఏంటనే ప్రశ్నలు నేతల నుంచి వస్తున్నాయి. తమ సొంత ఇంటికి తాము వస్తామంటూ సెంటిమెంటును ప్రయోగిస్తున్నా, ఆచరణలో ఫలించడం లేదని సమాచారం. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరేందుకు ఏకంగా ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు పైరవీకి వెళ్లినట్టు తెలిసింది. ఆయనతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్ చేయించుకున్నారని సమాచారం. ఇకపోతే చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని మరో మహిళా ఎమ్మెల్యే మంత్రి పదవి ఇస్తేనే వస్తా అంటూ మెలిక పెట్టినట్టు తెలిసింది. ఎమ్మెల్యేగా అయితే ఎక్కడ ఉంటే ఏంటీ ? నాకు కావాల్సింది నియోజకవర్గ అభివృద్ధి అని చెబుతున్నట్టు సమాచారం. ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవడానికి పెద్దగా అభ్యంతరాలు లేనప్పటికీ, ఆ ఇద్దరిని మాత్రం వద్దేవద్దు అంటున్నట్టు గాంధీభవన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సంగతి తెలిసిందే. వారి దారిలో వీరిద్దరూ నడిచేందుకు సిద్ధపడినా, తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఒప్పుకోవడం లేదు. ఆ ఇద్దరి గురించి ఏఐసీసీకి ఫిర్యాదులు సైతం పంపారనే ప్రచారం జోరుగా సాగుతున్నది. సీఎం రేవంత్ ఒకింత సుముఖంగానే ఉన్నా, మిగతా ప్రధాన నేతలు ససేమిరా అంటున్నట్టు అధికార పార్టీకి చెందిన ప్రధాన నాయకుడొకరు వ్యాఖ్యానించడం గమనార్హం.

రేషన్‌కార్డు నిబంధన తీసేశాం

- రుణమాఫీకి పాస్‌బుక్కే ప్రాతిపదిక : మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతు రుణమాఫీకి రేషన్‌కార్డు నిబంధన తీసేశామనీ, పాస్‌బుక్కే ప్రాతిపదికగా తీసుకున్నట్టు మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి స్పష్టం చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేత శ్రవణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏకకాలంలో రూ.31వేలకోట్లు రైతుల ఖాతాల్లో వేయబోతున్నామని తెలిపారు. రుణమాఫీతో రుణ విముక్తులు కాబోతున్న అన్నదాతలకు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ శుభాకాంక్షలు తెలిపారు.

గాంధీభవన్‌లో భారీగా సంబురాలు

రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమైన వేళ గురువారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలించారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని వేడుకలను జరుపుకున్నారు. రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీగౌడ్, ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్, డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, అధికార ప్రతినిధులు సత్యం శ్రీరంగం, కమల్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

గ్రూప్-2 వాయిదా?

- నేడు అధికారికంగా ప్రకటన
- పోస్టుల పెంపు అంశం సీఎం దృష్టికి తీసుకెళ్తాం :అభ్యర్థులతో ఎంపీ చామల, ఎమ్మెల్సీ వెంకట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-2 రాతపరీక్షలు వాయిదా పడే అవకాశమున్నది. శుక్రవారం అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించనుంది. గురువారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో గ్రూప్-2 అభ్యర్థులతో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, కాంగ్రెస్ నాయకులు మానవతారాయ్, బాలలక్ష్మి భేటీ అయ్యారు. అభ్యర్థులు చేపడుతున్న ఆందోళన, వారి డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించారు. డీఎస్సీ రాతపరీక్షలు గురువారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. వచ్చేనెల ఐదో తేదీ వరకు అవి జరుగుతాయి. అదేనెల ఏడు, ఎనిమిది తేదీల్లో గ్రూప్-2 పరీక్షలున్నాయి. ఆ పరీక్షలను వాయిదా వేయాలంటూ అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారు. గ్రూప్-1 తరహాలో గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రూప్-2ను వాయిదా వేసి డిసెంబర్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదే విషయాలను ఎంపీ, ఎమ్మెల్సీతోపాటు కాంగ్రెస్ నాయకులకు వివరించారు. గ్రూప్-2 రాతపరీక్షలు వాయిదా పడతాయనీ, రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల్లో ప్రకటన ఇస్తుందంటూ ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్ హామీ ఇచ్చారు. అయితే గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల పెంపు అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఇంకోవైపు అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం విడుదల చేస్తుందని



అన్నారు. అందులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 ఇలా అన్ని ఉద్యోగాలకు సంబంధించిన వివరాలుంటాయని వివరించారు. ప్రస్తుతం ప్రకటించిన నోటిఫికేషన్ల ప్రకారం గ్రూప్-2, గ్రూప్-3 రాతపరీక్షలను నిర్వహించి ఆ తర్వాత ఉండే ఖాళీలకు కొత్తగా నోటిఫికేషన్లను జారీ చేసే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు. నిరుద్యోగులు ప్రకటించిన పోస్టులకు పరీక్షలు రాసేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్-2 అభ్యర్థులు శివానందస్వామి, మహేష్, జనార్ధన్, ఇంద్ర, మిత్ర, స్రవంతి, క్రాంతికుమార్, యుగంధర్, అభినవ్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో 18 శాఖల్లో 783 పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 29న గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 30న టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,36,477 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. నవంబర్ 17,18 తేదీల్లో గ్రూప్-3 రాతపరీక్షలను నిర్వహిస్తారు. అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్-1 మెయిన్స్ రాతపరీక్షలు జరుగుతాయి. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 19న గ్రూప్-1 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే.

నీటి పారుదల శాఖలో పదోన్నతులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నీటి పారుదల శాఖలో పలువురికి పదోన్నతులిస్తూ ఆ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకూ సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా (ఎస్‌ఈ) ఉన్న బివి కృష్ణారెడ్డిని ఇంజినీర్ ఇన్ ఛీఫ్ (సీఈ)గా నియమించారు. కరీంనగర్ ఎల్ఎమ్‌డీ పరిధిలో ఎస్‌ఈగా ఉన్న పి.శివకుమార్‌కు మంచిర్యాల సీఈగా పదోన్నతి కల్పించారు. వీరితో పాటు హైదరాబాద్‌లో ఇన్‌ఛార్జి సీఈగా విధులు నిర్వర్తిస్తున్న కె.ధర్మాను సంగారెడ్డి ఇన్‌ఛార్జి సీఈగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో వరంగల్‌లో ఎస్‌ఈగా పని చేస్తున్న కాశిరెడ్డి దేవేందర్‌రెడ్డిని నియమించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

22న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్ష ప్రాథమిక కీ విడుదల

- 27 వరకు అభ్యంతరాల స్వీకరణ
- టీజీపీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని వివిధ సంక్షేమ శాఖల పరిధిలో 581 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, వార్డెన్, మ్యాట్రన్, మహిళా సూపరింటెండెంట్ పోస్టుల భర్తీకి గతనెల 24 నుంచి 29 వరకు కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షలు (సీబీఆర్టీ) విధానంలో రాత పరీక్షలు జరిగాయి. అందుకు సంబంధించిన ప్రాథమిక కీని ఈనెల 22న విడుదల చేస్తామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శి నవీన్ నికోలస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేనెల 23 నుంచి 27న సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. రెస్పాన్స్ షీట్‌లు వచ్చేనెల 21న సాయంత్రం ఐదు గంటల వరకు టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని వివరించారు. అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

వచ్చేనెల 21న సాయంత్రం ఐదు గంటల తర్వాత రెస్పాన్స్ షీట్‌లు అందుబాటులో ఉండబోవని స్పష్టం చేశారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు 1,45,359 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. 19 జిల్లాల్లో 115 కేంద్రాల్లో రాతపరీక్షలను నిర్వహించారు. వారిలో ఉదయం మొదటి విడతలకు 82,737 (56.92 శాతం) మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 62,622 (43.08 శాతం) మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం రెండో విడతలకు 82,873 (56.94 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. 62,661 (43.06 శాతం) మంది గైర్హాజరయ్యారు. 581 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 23న టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇతర వివరాలకు www.tspsc.gov.i- వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

గుంతలపై రిపోర్టు ఇవ్వండి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ రోడ్లపై గుంతలు-వాటి పూడ్చివేతకు తీసుకున్న చర్యలపై రిపోర్టు ఇవ్వాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. గుంతల వివరాలు జనం చెప్పడానికి వీలుగా ఒక యాప్ ఏర్పాటు చేయాలని సలహా ఇచ్చింది. ఆ యాప్‌లో గుంతల పూడ్చివేత వివరాలతోపాటు ఆలస్యమైతే ఆ వివరాలు కూడా పొందుపర్చేందుకు వీలుంటుందని సూచించింది. ఈ యాప్ విధానం కర్ణాటకలో అమలవుతోందని చెప్పింది. రోడ్లపై గుంతలు, మ్యాన్‌హోళ్ల నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రజలు చనిపోయిన కుటుంబసభ్యులకు పరిహారం ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేయాలంటూ లాయర్ అఖిల్ శ్రీగురుతేజ వేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఈనెల 31కి వాయిదా వేసింది.

రాయల చంద్రశేఖర్ మృతికి విప్లవ జోహార్లు : మాస్‌లైన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మెన్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్ అకాల మరణం విషాకరమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తెలిపారు. ఆయన మరణం పార్టీకి, కుటుంబానికి చాలా నష్టమని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మరణానికి విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్టు తెలిపారు. తాత్కాలిక ఆవేశానికి గురై మరణించటం ఎంతో బాధాకరమని వివరించారు. ఈ మరణానికి బలమైన కారణాలు ఏమీ లేవనీ, కమ్యూనిస్టులు సమస్యలను ఎదుర్కొని పోరాడాలని పేర్కొన్నారు.

4 లక్షల బిల్లులు.. రూ.40 వేల కోట్ల బకాయిలు

(మొదటిపేజీ తరువాయి)

(రైతు బంధు)కు సగటున మరో రూ.7 వేల కోట్లు కావాలన్నది ఆర్థికశాఖ అంచనా. వెరసి ఇప్పటికిప్పుడు ఈ రెండు పథకాలకు రూ.38 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చుకోవాలి. ఇవిగాక రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మే చివరి వరకూ రూ.7,380 కోట్ల అప్పులు చేసింది. వాటికి వడ్డీల రూపంలో ఇప్పటి వరకూ రూ.3,729 కోట్లను చెల్లించారు. ఉద్యోగుల జీత భత్యాల కోసం రూ.7,572 కోట్లను, పెన్షన్ల కోసం మరో రూ.2,627 కోట్లను చెల్లించినట్టు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) లెక్కలు విశదీకరిస్తున్నాయి. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ నుంచి ఇప్పటి వరకూ నమోదైన గణాంకాలివి. అయితే ప్రతీయేటా ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి వస్తుంది కాబట్టి అప్పటి నుంచి ఇప్పటి వరకూ నాలుగు నెలలుపోను మిగతా ఎనిమిది నెలల కోసం ఇప్పుడు పూర్తిస్థాయి బడ్జెట్‌లో నిధులను కేటాయించాల్సి ఉంటుంది.

రాష్ట్ర ఖజానాకు మే చివరి నాటికి పన్నుల ద్వారా రూ.23,147 కోట్ల ఆదాయం సమకూరింది. రాబడి ఇలా ఉండగా... అన్ని అంశాలకు కలిపి ప్రభుత్వం 23,476 కోట్లను ఖర్చు పెట్టింది. దీంతో ఈ కాలంలో రెవెన్యూ లోటు రూ.329 కోట్లుగానూ, ద్రవ్య లోటు రూ.7,380 కోట్లుగానూ నమోదైంది. ఆర్థిక పరిస్థితి ఈ విధంగా ఉన్నప్పుడు విత్తమంత్రి భట్టి విక్రమార్క తన పూర్తి స్థాయి పద్దులో వీటిని ఎలా సమన్వయ పరుస్తారనేది ఆసక్తికరంగా మారింది. వివిధ ఆర్థిక సంస్థలు, ముఖ్యంగా ఆర్బీఐ వద్ద బాండ్లను తాకట్టు పెట్టటం ద్వారా ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో అప్పులు తీసుకుని, ఆదాయాన్ని సమకూర్చుకోనుందని సమాచారం. దీంతోపాటు అదనపు నిధుల కోసం ప్రభుత్వ భూముల అమ్మకాలు తప్పనిసరనే వాదన కూడా వినిపిస్తోంది.

వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- అధికారులకు సీఎస్ ఆదేశం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట పెద్దవాగు వరదలో చిక్కుఉన్న రైతుల గురించి భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా సహాయ, పునరావాస చర్యలను సమీక్షించారు. ఇందులో డీజీపీ జితేందర్, విపత్తుల నిర్వహణ శాఖ డీజీ , నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రాణనష్టం కలగొద్దంటూ ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. పెద్దవాగుకు చెందిన మూడు గేట్లు ఎత్తడంతో సమీపంలోని నాలుగు గ్రామాలల్లోకి వరద నీరు ఒక్కసారిగా చేరడంతో వ్యవసాయ భూముల్లో పనులు చేసుకుంటూ చిక్కిన 28 మందిని రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ బందాలు రెండు హెలికాప్టర్లతో రక్షించాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. మరో 20 మందిని సైతం తరలించే ప్రక్రియ కొనసాగుతున్నదని వివరించారు. ఇప్పటికీ ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర విపత్తు నిర్వహణా బందాలు సహాయ పునరావాస కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. గుమ్మడివెల్లి, కోయగూడెం, కొత్తూరు, గాజులపల్లి గ్రామాల ప్రజలను పునరావాస శిబిరాల్లోకి తరలించే ప్రక్రియ చేపట్టమని కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు అత్యంత ప్రధానమనీ, సహాయ పునరావాస కార్యక్రమాలకు సంబంధించి హైదరాబాద్ నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎస్ స్పష్టం చేశారు. పరిసర గ్రామాల్లోని చెరువులు, కుంటలు తెగకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని జిల్లా యంత్రాంగానికి సీఎస్ సూచించారు. భారీ వర్షాలు, వరదల వల్ల సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించామని డీజీపీ జితెందర్ తెలిపారు. భారీ వర్షాల వల్ల ఒక్కసారిగా 40 వేల క్యూసెక్కుల వరద రావడంతో గేట్లు ఎత్తాల్సి వచ్చిందనీ, ప్రస్తుతం వరద తగ్గిందని నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా వివరించారు. సీఈతోపాటు ఇతర సీనియర్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుంటున్నారని ఆయన వివరించారు.

పది జిల్లాలకు రెడ్ అలర్ట్

- రెండ్రోజులూ భారీ నుంచి కుండపోత వర్షాలుసూచన
- ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- మిగతా జిల్లాలకు మోస్తరు నుంచి భారీ వర్ష సూచన
- గురువారం రాత్రి వరకు 747 ప్రాంతాల్లో వర్షపాతం
- పెద్దంపేటలో 13.95 సెంటీమీటర్ల వాన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రెడ్ అలర్ట్. రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు 10 జిల్లాల్లో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వానలు, అక్కడక్కడా కుండపోత వర్షం కురిసే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రం మీదుగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉన్నాయి. అదే సమయంలో దక్షిణ, ఉత్తర బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో అల్పపీడనం గురువారం ఏర్పడింది. వీటి ప్రభావం వల్ల శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో, శనివారం ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో పలు చోట్ల అతిభారీ నుంచి కుండపోత వర్షం కురిసే అవకాశమున్న నేపథ్యంలో ఆ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మిగతా జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వానలు పడొచ్చు. 21, 22 తేదీల్లోనూ రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. వచ్చే నాలుగు రోజుల పాటు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో, అప్పుడప్పుడు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయొచ్చు.

రాష్ట్రంలో గురువారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు 747 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. భద్రాద్రి జయశంకర్ భూపాలపల్లి జిలా మహదేవ్‌పూర్ మండలం పెద్దంపేటలో అత్యధికంగా 13.95 సెంటీమీటర్ల అత్యంత భారీ వర్షం కురిసింది. భద్రాద్రికొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జగిత్యాల, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో ఒకటెండ్రు చోట్ల భారీ వానలు పడ్డాయి. చాలా ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది.

రెడ్ అలర్ట్ (అతిభారీ, కుండపోత)

19.7.2024 : ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్

20.7.2024 : ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి

ఆరెంజ్ హెచ్చరిక (భారీ నుంచి అతి భారీ వర్షాలు)

19.7.24 : కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

20.7.24 : నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఎల్లో హెచ్చరిక (మోస్తరు నుంచి భారీ వానలు)

19.7.24 : నల్లగొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

20.7.24 : నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఖమ్మం, భదాద్రి కొత్తగూడెం

గురువారం అత్యధిక వర్షపాతం నమోదైన జిల్లాలు(సెంటీమీటర్లలో)

పెద్దంపేట(భూపాలపల్లి)	13.95
అశ్వరావుపేట (భదాద్రి కొత్తగూడెం)	11.70
మల్లారం(జయశంకర్ భూపాలపల్లి)	10.68
ముత్తారం మహదేవపూర్(భూపాలపల్లి)	10.55
అంకంపాలెం(భదాద్రి కొత్తగూడెం)	9.78
అలుబాక(జెడ్)(ములుగు)	9.73
మంథని(పెద్దపల్లి)	9.28

సీఎం గారూ.. గిరి పుత్రులు ఏం పాపం చేశారు

పోడుసాగుదారులు పండుగ చేసుకోవద్దా..

- వారికి రైతు బంధు, రుణమాఫీ ఎందుకివ్వరు..?
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి
- వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలి : వ్యకాస జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్
- కదం తొక్కిన గిరిపుత్రులు
- వేలాది మందితో కలెక్టరేట్ ముట్టడి



నవతెలంగాణ-పాల్వంచ

"సీఎం రేవంత్‌రెడ్డి రైతులు పండుగ చేసుకోవాలని చెప్పారు.. మరి పోడు సాగుదారులకు పండుగ లేదా? వారేం పాపం చేశారు? వారికి రైతుబంధు, రుణమాఫీ ఎందుకివ్వరు?.. అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ప్రశ్నించారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన, గిరిజనేతర పేదలందరికీ హక్కు పత్రాలు, రైతుబంధు, రుణమాఫీ, వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పోడు సాగుదారులు భద్రాద్రి జిల్లా పాల్వంచ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పాల్వంచ నవభారత్ వెంకటేశ్వర టెంపుల్ మెయిన్ గేట్ దగ్గర నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శనగా బయలుదేరి కార్యాలయాన్ని ముట్టడించారు. ధర్నా చేస్తున్న సమయంలో కలెక్టర్ బయటకు వెళ్తూ ఆగకుండా పోవడాన్ని నాయకులు తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజా సమస్యల కంటే ఏది ముఖ్యమని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు, యలమంచిలి వంశీ, నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో బి.వెంకట్ మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను సీఎం అమలు చేయాలని కోరారు. పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా 83,341 మంది 2,97,410 ఎకరాల సాగుకు సంబంధించి హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేస్తే.. 21,578 దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారని వివరించారు. గత ప్రభుత్వం పోడు సాగుదారుల కు అన్యాయం చేసిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హక్కు పత్రాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీ ఇచ్చారని, దాంతో పోడు సాగుదారులు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. అనేక సంవత్సరాలుగా పోడు సాగు చేస్తున్న భూముల జోలికి రావద్దని హెచ్చరించారు.

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని అయిలయ్య, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడారు. పోడు హక్కుల కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోరాడి పట్టాలు సాధించుకున్నామని ఆ భూముల అభివృద్ధికి త్రీ ఫేస్ విద్యుత్, సాగునీటి బోర్లు ఐటీడీఏ ద్వారా మంజూరు చేయాలని కోరారు. ఈ క్రమంలో ధర్నా నిర్వహిస్తున్న ప్రజల వద్దకు జాయింట్ కలెక్టర్ వచ్చి వినతిపత్రం తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, నాయకులు దొడ్డ రవికుమార్, లిక్కి బాలరాజు, భూక్య రమేష్, నిమ్మల వెంకన్న, ముదిగొండ రాంబాబు, గడ్డం స్వామి, కొండబోయిన వెంకటేశ్వర్లు, వాంకుడోత్ కోబల్, ఆలేటి కిరణ్, బత్తుల వెంకటేశ్వర్లు, కొమరం కాంతారావు, మచ్చ రామారావు, ఈసం నర్సింహారావు, యాసా నరేష్, జంగిలి వెంకటరత్నం, వినోద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ. 18 వేలివ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి, మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి, డీఎంహెచ్వో డాక్టర్ కృష్ణకు, కలెక్టర్ ఏవో శంకర్‌కు వేర్వేరుగా వినతి పత్రాలు ఇచ్చారు. జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో పీఏ రామకృష్ణకు, జడ్చర్ల మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యాలయ అధికారి పరశురాములుకు వినతిపత్రం ఇచ్చారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పీఏ సందీప్‌కు వినతిపత్రం అందించారు. జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ ముందు ధర్నా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ అక్కడికి వచ్చి.. త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. దమ్మపేట మండలం గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎవరూ అందుబాటులో లేకపోవడంతో గోడకు వినతిపత్రం అంటించారు. మణుగూరులో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కార్యాలయం వద్ద పీఏకు వినతిపత్రాన్ని అందజేశారు.

జగిత్యాలలో ఆశాలను అడ్డుకున్న పోలీసులు

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఆశాలు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వకుండా వెళ్లేదిలేదని ఆశాలు పట్టుబట్టడంతో కార్యాలయానికి కొంత దూరంలోనే ఎమ్మెల్యే పీఏకు వినతిపత్రం ఇప్పించారు.

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్‌పటేల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కరోనా కాలంలో ఆశా వర్కర్లు ఎంతో కష్టపడ్డారని, వారి సేవలను గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఆశా వర్కర్లకు న్యాయం చేస్తామన్నారు.

నిజామాబాద్ నగరంలో గాంధీచౌక్ నుంచి అర్బన్ ఎమ్మెల్యే ఇంటి వరకు ర్యాలీ చేపట్టి ధర్నా చేశారు. ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేయగా.. అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. బాన్సువాడలో అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా వెళ్లి పోచారం శ్రీనివాస్ ఇంటి ఎదుట బైటాయించి ఆయనకు వినతిపత్రం అందజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదే విధంగా నిజామాబాద్ రూరల్, బోధన్, కామారెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యేల ఇండ్ల ఎదుట, క్యాంప్ కార్యాలయాల ఎదుట ఆశాలు బైటాయించి, వినతిపత్రాలు అందజేశారు.

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్‌ల ఎదుట ధర్నా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు వినతిపత్రాలు అందజేశారు. వికారాబాద్ జిల్లా తాండూరులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆశాలు నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని ఆశా వర్కర్లు కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ.. బీఆర్ఎస్ తరపున అసెంబ్లీలో ప్రస్తావించి తగిన న్యాయం జరిగేలా చూస్తామన్నారు. బోయిన్‌పల్లిలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆశా వర్కరు కలిసి తమ సమస్యలపై శాసనసభలో మాట్లాడాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆశావర్కర్ల తరపున నిలబడి.. న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

- బాలల హక్కుల పరిరక్షణ వేదిక, తల్లుల సంఘం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక, తల్లుల సంఘం డిమాండ్ చేశాయి. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వేదిక రాష్ట్ర కన్వీనర్ జి.వేణుగోపాల్, తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జి.భాగ్యలక్ష్మి తదితరులు మాట్లాడారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో దేశంలోనే విద్యారంగంలో రాష్ట్రం 35వ స్థానానికి దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని గుర్తుచేశారు. నిధుల లేమి కారణంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దయనీయంగా తయారైందని తెలిపారు. టీచర్ల కొరత, మౌలిక సదుపాయాల లేమి, అటెండర్లు, ఆయాల నియామకం లేకపోవడంతో అపరిశుభ్ర వాతావరణంలో కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రయివేటు పాఠశాలల విద్యార్థుల విద్యాసామర్థ్యాలు తగ్గిపోయాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేసిన అధ్యయనంలో వెల్లడైనట్టుగానే తాము 2018 నుంచి మండలాల వారీగా పెడుతున్న పరీక్షల్లోనూ విద్యార్థుల్లో సామర్థ్యం కనిపించడం లేదని చెప్పారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజనంలో పప్పుతో పాటు ఒక కూరను విధిగా పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వకపోవడంతో ఆకలితో చదువులపై శ్రద్ధ చూపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 475 కేజీబీవీల్లో ఒక లక్షా 15 వేల మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నారనీ, దీన్ని దృష్టిలో ఉంచుకుని సౌకర్యాల కల్పనకు నిధులివ్వాలని కోరారు. సంక్షేమశాఖల పరిధిలో 850 గురుకులాలు, 1,523 సంక్షేమ హాస్టళ్లున్నాయని తెలిపారు. 850 గురుకులాలకు 415 అద్దె భవనాల్లో నడుస్తున్నాయని చెప్పారు. వీటికి కొత్త భవనాలతో పాటు, మౌలిక వసతులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక కార్యదర్శి సీహెచ్.లక్ష్మినారాయణ, తల్లుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బొగ్గుబావుల వేలం రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

భాస్కర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్, ప్రధాన కార్యదర్శి బాల్‌రాజు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డి చంద్రశేఖర్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రెబ్బా రామారావు, బీఆర్ఎస్‌కేవీ అధ్యక్షులు జి రాంబాబుయాదవ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సీతారామయ్య, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు జె వెంకటేశ్, కూరపాటి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె ఈశ్వర్‌రావు, కోశాధికారి వంగూరు రాములును పోలీసులు అరెస్టు చేసి ముషీరాబాద్, చిక్కడపల్లి, ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, బేగంపేట, గోషామహల్ పోలీసు స్టేషన్లకు తరలించారు.సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ సింరేగణి గనులను ప్రయివేటీకరణ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తెలంగాణ ఎంపీ జి కిషన్‌రెడ్డికి గనుల శాఖను కేటాయించి హైదరాబాద్ నుంచే వేలంపాటను ప్రారంభించడం విస్మయం కలిగిస్తున్నదని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును వేలం పెట్టడాన్ని ఖండించారు. దాన్ని సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బొగ్గు బావులను సింగరేణికే కేటాయించే వరకూ ఐక్యంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజు మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వరంగ సంస్థగా సింగరేణి కొనసాగుతున్నదని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డివిడెండ్లు, పన్నుల రూపంలో ఏటా సుమారు రూ.ఎనిమిది వేల కోట్లు చెల్లిస్తున్నదని వివరించారు. సింగరేణిని కాపాడుకోవాలని అన్నారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డి చంద్రశేఖర్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రెబ్బా రామారావు, బీఆర్ఎస్‌కేవీ అధ్యక్షులు జి రాంబాబు యాదవ్ మాట్లాడుతూ సింగరేణిని ప్రయివేటుపరం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సీతారామయ్య, మందా నర్సింహారావు మాట్లాడుతూ మైన్స్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్స్) యాక్ట్‌లోని సెక్షన్ 17ఏ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు కేంద్రం బొగ్గు బావులను కేటాయించే అవకాశముందన్నారు. కానీ కేంద్రం కేటాయించకుండా వేలం పాటలో సింగరేణిని పాల్గొనాలంటూ చెప్పడం మోసపూరితమని విమర్శించారు. గతంలో కోయగూడెం, సత్తుపల్లి బొగ్గుబావులను ప్రయివేటు వారికి ఇవ్వడం వల్ల సింగరేణి నష్టపోయిందని గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బొగ్గు బావుల ప్రయివేటీకరణ వల్ల సింగరేణికి, తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పి శ్రీకాంత్, వై సోమన్న, ఐఎఫ్‌టీయూ నాయకులు ప్రవీణ్, శివబాబు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రిలో భారీ వర్షాలు

పెద్దవాగు ప్రాజెక్ట్ గేట్లన్నీ ఎత్తివేత

- గోదారమ్మ పరవళ్లు
- తెరుచుకున్న తాలిపేరు, కిన్నెరసాని గేట్లు
- అశ్వారావుపేటలో అత్యధిక వర్షపాతం
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ప్రవాహంలో చిక్కుకున్న నారాయణపురం రైతులు, కూలీలు
- హెలికాప్టర్ సహాయంతో కాపాడిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండ్రోజులుగా ఎడతెరిపిలేకుండా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు వరదల్లో చిక్కుకున్నాయి. ఎగువన ఉన్న ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి కూడా వరద వస్తుండటంతో గోదావరి పరవళ్లు తొక్కుతోంది. పెద్దవాగు, తాలిపేరు, కిన్నెరసాని ప్రాజెక్టుల గేట్లను అధికారులు ఎత్తేశారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పెద్దవాగు ప్రవాహంలో రైతులు, కూలీలు చిక్కుకుపోయారు. వారిని సురక్షితంగా తీసుకొచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు. హెలికాప్టర్ సహాయంతో ఎన్‌డీఆర్ఎఫ్ బృందం వారిని కాపాడింది. దమ్మపేట మండలంలో పిడుగు పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు.



గోదారమ్మ పరవళ్లు

వారం రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఛత్తీస్‌గఢ్, ఒడిశా దండకారణ్యంలో విస్తారంగా పడుతున్న వర్షాల ప్రభావంతో భద్రాచలం వద్ద గోదారమ్మ పరవళ్ళు తొక్కుతోంది. గురువారం సాయంత్రం 6 గంటల వరకు 18.2 అడుగులకు చేరుకున్న గోదావరి నీటిమట్టం రెండ్రోజులపాటు పెరిగే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు. గోదావరి ప్రవాహం అధికంగా ఉన్న నేపథ్యంలో రామయ్య దర్శనానికి వచ్చే యాత్రికులు సైతం స్నానాల కోసం నదిలోకి దిగొద్దని రెవెన్యూ అధికారులు సూచించారు.

నవతెలంగాణ - అశ్వారావుపేట

అశ్వారావుపేట నియోజకవర్గం కేంద్రంలో గురువారం ఉదయం 8.30 నుంచి సాయంత్రం వరకు 109.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో ఇదే అత్యధిక వర్షపాతం. జిల్లా వ్యాప్తంగా 566 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా.. దమ్మపేటలో 86, చండ్రుగొండలో 28 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్ట్ సామర్థ్యానికి మించి వరద చేరడంతో ఆనకట్ట పై నుంచి వరద ప్రవహిస్తోంది. ఈ ప్రాజెక్ట్ సామర్థ్యం 40 వేల క్యూసెక్కులు కాగా 60 వేల క్యూసెక్కుల నీరు చేరింది. నారాయణపురం – బచ్చువారిగూడెం మధ్యలో గల పెద్దవాగుకు భారీగా వరద నీరు చేరడంతో పొలాలకు వెళ్లిన రైతులు, కూలీలు ప్రవాహంలో చిక్కుకుపోయారు. పలు వాహనాలు కూడా వరదలో చిక్కుకున్నాయి. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రభుత్వాన్ని సంప్రదించి హెలిక్యాప్టర్ సహాయంతో వారిని కాపాడేందుకు ప్రయత్నాలు చేపట్టారు. తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, సీఐ కరుణాకర్, ఐబీ ఈఈ సురేష్ వరద పరిస్థితిని ఎప్పటికప్పుడూ అంచనా వేస్తున్నారు. అశ్వారావుపేట పట్టణంలో సైతం లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎడతెరిపిలేని వర్షంతో జనజీవనం స్తంభించింది. నారంవారిగూడెం- గుర్రాల చెరువు మధ్య రహదారి వరదకు కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. అశ్వారావుపేట, బూర్గంపాడు మధ్య ఉన్న రహదారిపై నుంచి వరద ప్రవహిస్తోంది.

భద్రాచలం ఏజెన్సీ వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. బుధవారం అర్ధరాత్రి ప్రారంభమైన వర్షం గురువారం రోజంతా కురవడంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతం జనావాసాల్లోకి వర్షపు నీరు చేరింది. ప్రధానంగా పట్టణంలోని రాజుపేట, ఎంపీ కాలనీ, జగదీష్ కాలనీ శివారు ప్రాంతాల్లో ఇండ్లల్లోకి నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు తెల్ల వెంకట్రావు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావుని సంఘటనా స్థలానికి పిలిపించి యుద్ధ ప్రాతిపదికన జేసీబీ ద్వారా పూడికలు తీయించి తాత్కాలిక ఉపశమనం కల్పించారు.

పిడుగుపాటుకు గిరిజన బిడ్డలు బలి

దమ్మపేట మండలంలో జమేదార్ బంజర్ గ్రామ సమీపంలోని పుల్లయ్య చెరువు వద్ద ఉన్న పొలానికి తల్లిదండ్రులు బొర్రా మల్లేష్, నాగమణితో కలిసి వారి కుమారులు చందు(12), సిద్దు(15) వెళ్లారు. అక్కడ చిన్నారుల సమీపంలో పిడుగుపడటంతో ఇరువురు అక్కడికక్కడే మృతిచెందారు. దీంతో బంజర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



తాలిపేరు నాలుగు గేట్లు ఎత్తివేత

తాలిపేరు ప్రాజెక్టు సైతం జలకళ సంతరించుకోవడంతో ఇప్పటికే నాలుగు గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఏజెన్సీ వ్యాప్తంగా వాగులూ వంకలు పొంగిపొర్లుతుండగా ప్రజలు, పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

కిన్నెరసాని మూడు గేట్లు..

వరంగల్ జిల్లా పాకల నుంచి పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో మొత్తం 14 గేట్లలో మూడింటిని ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

జలదిగ్బంధంలో దమ్మపేట

దమ్మపేట మండలంలోని కొడిసలగూడెం, ఆర్లపెంట, జగ్గారం, అంకంపాలెం, సుధాపల్లి, నాగుపల్లి బంజరు, లింగాలపల్లి, నాచారం, నాయుడుపేట, మొద్దులగూడెం, ముష్టిబండ, గాంధీ నగరాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రధానంగా మందలపల్లి, దమ్మపేట పట్టణాల పరిస్థితి దారుణంగా ఉంది. మందలపల్లి అంబేద్కర్ కాలనీ పూర్తిగా జలమయమైంది. ఇండ్లల్లో సామాన్లు నీటిలో తేలియాడుతున్నాయి. పాల్వంచ-దమ్మపేట ప్రధాన రహదారి జలదిగ్బంధంలో చిక్కుకుంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
9
శుక్రవారం | జూలై 19, 2024 | www.navatelangana.com

కుక్కల స్వైరవిహారం



నవతెలంగాణ-కొత్తపేట

న్యూ మారుతీనగర్ రోడ్ నెంబర్ 3, 12లో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో జనాలు భయాందోళనకు గుర వుతున్నారు. ఈ కుక్కలు వచ్చి, పోయే వాహనాలపైకి ఎగబడుతున్నాయి. అంతేకాదు చిన్న పిల్లలు, వృద్ధులపై దాడికి దిగుతున్నాయి. ప్రజలు రోడ్లపైకి రావాలంటే జంకుతున్నారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ప్రధాన కార్యాలయంలో జరిగిన బోనాల పండగ ఉత్సవాలలో మేయర్ గద్వాల విజయలక్ష్మితో కలిసి హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ ప్రత్యేక పూజలు చేశారు.

నవతెలంగాణ - హస్తినాపురం

డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా



- బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

నవతెలంగాణ-వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని బీఎన్‌రెడ్డి నగర్ ఫేస్ 1లో జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఏఎస్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ యాదయ్యలతో కలిసి కార్పొరేటర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలోని ప్రధాన సమస్యలైన పార్కింగ్, రోడ్లు, వీధి దీపాలు, కరెంటు స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. పార్క్ అభివృద్ధికి కూడా కృషి చేయాలన్నారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డివిజన్‌లోని పలు కాలనీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. కాప్రాయి చెరువు కట్ట సుందరీకరణ చేయాలన్నారు. త్వరలోనే డివిజన్లోని ప్రతి సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని కమిషనర్ హామీఇచ్చారు. ఈ పర్యటనలో డీసీ సువర్చల, ఈఈ రమేష్ బాబు, ఏసీబీ పావని, డీఈ దామోదర్ రావు, ఎలక్ట్రికల్ ఏడీ రామచంద్రయ్య, వార్డు ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, ఏఈ రణధీర్, వెంకట్రావు, స్ట్రీట్ లైట్ ఏఈ జగన్నాథం, డీడీఈ లావణ్య, ఎంటమాలజీ ఏఈ రవీందర్ రెడ్డి, టీపీఎస్ మన్సూర్, యూబీడీ మేనేజర్ మేధ, వివో యాదగిరి, ఏఈ నరేందర్ తేజ, వాటర్ వర్క్స్ మేనేజర్ సిరివెన్నెల, భవ్య రెడ్డి, సానిటరీ ఎస్ఎస్ అజీమ్ ఉద్దీన్, జవాన్ రామచందర్, కాలనీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ- సంతోష్‌నగర్

సైదాబాద్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం సైదాబాద్ ఐఓఎస్ వరప్రసాద్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, జిల్లా అధ్యక్షులు చైతన్య యాదవ్‌లు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో సరైన సదుపాయాలు లేక విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్లాస్ రూంలో బెంచీలు లేకపోవడంతో నేల పైననే కూర్చొని విద్యార్థులు పాఠాలు వినాల్సి వస్తుందన్నారు. ఇంకా పాఠశాల ఆవరణం అపరిశుభ్రంగా ఉందన్నారు. మరుగుదొడ్లు, లైబ్రరీ, తాగునీటి తదితర సౌకర్యాలు లేవన్నారు. పాఠశాల భవనం పురాతనమైనదని, వెంటనే కొత్త భవనాన్ని నిర్మించాలని కోరారు. తక్షణమే అధికారులు స్పందించి.. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. వినతి అందజేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ల అనిల్ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీటి బిల్లులు రద్దు చేయాలని ధర్నా



నవతెలంగాణ -నాగోల్

నాగోల్ బండ్లగూడలో ఉన్న రాజీవ్ స్వగృహ నివాస సముదాయం బ్లాక్-సి వారు బకాయి తాగునీటి బిల్లులను రద్దు చేయాలని కోరుతూ గురువారం బండ్ల గూడ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్- సి ప్రెసిడెంట్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ...2023లో తమకు ఈ ప్లాట్లు అమ్మారని, అంతకుముందు ఉన్న వారు నీటిని వాడుకొని జలమండలి వారికి బిల్లు కట్టకుండా తమకు ప్లాట్లు అమ్మారని అన్నారు. పెండింగ్ బిల్లులను ఇప్పుడు ఉన్నవారు కట్టాలని లేదంటే నీటి కనెక్షన్ కట్ చేస్తామని వాటర్ వర్క్స్ వారు నోటీసులు జారీ చేశారని పేర్కొన్నారు.

ఈ పెండింగ్ బిల్లులను రద్దు చేయాలని టిఆర్ఎస్ సీల్ జనరల్ మేనేజర్‌ను కోరినట్టు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఒక కోటి పదిలక్షల రూపాయల బకాయి బిల్లులను రద్దు చేయని ఎడల ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. మేనేజర్ సానుకూలంగా స్పందించి.. జలమండలి యండీతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

'ప్రశాంత వాతావరణంలో డీఎస్సీ పరీక్ష'



నవతెలంగాణ - సంతోష్‌నగర్

ప్రశాంత వాతావరణంలో డీఎస్సీ పరీక్ష జరిగిందని ఎల్బీనగర్ ట్రాఫిక్ సీఐ సర్వర్ అహ్మద్ అన్నారు. గురువారం హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ ఐకాన్ డిజిటల్ జోన్‌ను సందర్శించి, ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా పర్యవేక్షించారు. సెంటర్లో ఉదయం, సాయంత్రం నిర్వహించిన పరీక్షకు 985 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. శాంతి, భద్రలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ -వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయానికి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, రేణుకా రాజరాజేశ్వరి పీఠం అధ్యక్షులు ఎమ్ నవీన్ శర్మల సమక్షంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు రామ సుబ్రహ్మణ్యం శర్మ రూ.25,00,000 విరాళం అందజేస్తానని ప్రకటించారు. ఈ మేరకు గురువారం 5,00,000 (రూ.ఐదు లక్షల) చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వల్లపు రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, ఆంజనేయ స్వామి ఆలయ చైర్మెన్ కొండల్ రెడ్డి, సెక్రెటరీ బుచ్చిరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి, ఆదిత్య శర్మ, విష్ణువర్ధన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తస్మాత్ జాగ్రత్త



సైబర్ సెక్యూరిటీ బ్యూరో వింగ్ డీఎస్పీ నూకల వేణుగోపాల్ రెడ్డి

- రుణమాఫీ పేరుతో లింకులు
- గుడ్డిగా క్లిక్ చేస్తే అంతే సంగతులు
- నేరస్తులకు అనుకూలంగా మల్చుకుంటున్న రుణమాఫీ పథకం

నవతెలంగాణ-సిటీబ్యూరో

నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలోనే రుణమాఫీ డబ్బులు పడుతుందని ప్రభుత్వం ప్రకటించిన వెంటనే సైబర్ నేరస్తులు అప్రమత్తమయ్యారు. ఆన్‌లైన్‌లో రుణమాఫీ రైతుల లిస్ట్‌ను సేకరించిన సైబర్ నేరస్తులు పలానా బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని రైతులకు ఫోన్ చేస్తున్నారు. ఏదో బ్యాంక్‌కు చెందిన లోగోలు, బ్యాంక్ పేరుతో వాట్సా యాప్‌లో 'ఏపీకే ఫైల్స్' లింక్స్‌ను పంపిస్తున్నారు. అలాంటి లింక్‌లను క్లిక్ చేస్తే బాధితుల వాట్సా యాప్ పూర్తిగా సైబర్ నేరస్తుల కంట్రోల్‌లోకి వెళ్తుంది. అంతేకాకుండా మన సెల్‌ఫోన్‌లోని కాంట్రాక్ట్స్ లిస్ట్‌కూడా వెళ్తుంది. దాంతో బాధితుల కాంటాక్ట్స్ నెంబర్స్‌లో ఉన్నవారికి మెసేజ్‌ను పంపిస్తారు. క్లిక్ చేసిన వారికి చెందిన గూగుల్ పే, ఫోన్ పేతోపాటు యూపీఐ ద్వారా డబ్బులను దోచేస్తున్నారు. ముఖ్యంగా ట్రేడింగ్ చేసేవారి నుంచి అధికమొత్తంలో డబ్బులను కొట్టేస్తున్నారు.

సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో వింగ్ డీఎస్పీ నూకల వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా 'ఏపీకే ఫైల్స్' వస్తే వాటిని క్లిక్ చేయడంగానీ, ఓపెన్ చేయడంగానీ చేయొద్దని సూచించారు. ఒక వేలా మీ వాట్సా యాప్ పనిచేయకుంటే వెంటనే ఫోన్‌న్ను రీస్టార్ట్ చేయాలని తెలిపారు. మోసా నికి గురైతే మాత్రం వెంటనే సీపీఎస్‌లోగానీ, 'డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ.సైబర్‌క్రైమ్.జీవో.ఇన్' అనే వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్‌కు సత్కారం

నవతెలంగాణ -సంతోష్‌నగర్

రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నోముల రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్‌గా ఎన్నికైన ఎంఎ ఫెయీంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా



సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, జక్క సందీప్, మద్ది చైతన్య రెడ్డి, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోనాల చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలో ఉన్న నందనవనం దేవీనగర్ కాలనీలోని అమ్మవారి దేవాలయాలకు బోనాల పండుగ నేపథ్యంలో ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మంజూరు చేసిన చెక్కులను జీహెచ్‌ఎంసీ ఏఈ హేము నాయక్‌తో కలిసి కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ ఆలయ నిర్వాహకులకు గురువారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాలకు నిధులు మంజూరు చేయడం ఎంతో సంతోషకరమని, బోనాల జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుకోవడానికి సంబంధిత ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు గౌడ్, నరసింహ, సతీష్ గౌడ్, గోపి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, అనిత, మధు తదితరులు పాల్గొన్నారు.

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'



నవతెలంగాణ - సంతోష్‌నగర్

పర్యావరణ పరిరక్షణ మన అందరీ బాధ్యత అని పల్లవి మోడల్ పాఠశాల ప్రినిపాల్స్ సునీల్ నాగి, విద్యా రావులు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా గురువారం పల్లవి మోడల్ స్కూల్ ఆవరణంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రీన్ పీస్ ఎన్విరాన్‌మెంట్, వాటర్ హార్వెస్టింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుసాన్ జాన్, ప్రధానోపాధ్యాయురాలు షిరిన్ మాధురి, రీనా సజన్, ప్రీ-ప్రైమరీ ఇంచార్జి మనీందర్ కౌర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మెన్ శివసేన రెడ్డికి సన్మానం

నవతెలంగాణ -సంతోష్‌నగర్

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మెన్‌గా ఎన్నికైన శివసేన రెడ్డిని గురువారం రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మెన్, తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, మద్ది చైతన్య రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త





నవతెలంగాణ-నాగోల్

ఆర్యవైశ్యులు వ్యాపారాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. రామంతాపూర్ ఇందిరా ఇంపీరియల్ బ్యాంకెట్ హాల్లో గురువారం జరిగిన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం రామంతపూర్ అంబర్‌పేట శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్యులు రాజకీయాల్లో రాణించాలని అన్నారు. ఆర్యవైశ్యులు ఐక్యతగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి శుభాశ్ రెడ్డి, ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న చింతల రజినీకాంత్, భరత్ కుమార్, వీరేందర్, ఐవీఎఫ్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మంజుల, రాష్ట్ర యూత్ కోశాధికారి నరేష్ గుప్త, అధ్యక్షులు బొనగిరి శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి గట్టు ప్రకాశ్ గుప్త, కోశాధికారి నరేష్ గుప్త, సహాయ కార్యదర్శి కొండయ్య గుప్త, సహాయ కోశాధికారి శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు మంగకు వీడ్కోలు సన్మాన సభ



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 12 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయురాలు మంగ బదిలీపై వెళ్లారు. ఈ మేరకు గురువారం పాఠశాల ఆవరణలో ఆమెకు వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్తా మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలందించిన మంగ సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. 12 ఏండ్లు సుదీర్ఘకాలం అంకితభావంతో పనిచేయడం గర్వకారణమన్నారు. అనంతరం ఉపాధ్యాయురాలు మంగ మాట్లాడుతూ ఇన్నేళ్ల అనుభవంలో తనకు సహాయ, సహకారాలు అందించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం శ్రీ రక్షక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుశీల రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. తర్వాత అంగన్‌వాడీ చిన్నారులకు పలకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాధు శ్రీనివాస్, జగన్, నూతన ఉపాధ్యాయురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీపై సీఎం వీడియో కాన్ఫరెన్స్

- హాజరైన మండల అధికారులు, రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు





నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయడానికి శ్రీకారం చుట్టారు. ఈ పథకం అమలులో భాగంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదిక ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్ రైతు వేదిక ప్రాంగణంలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని అధికారులు, రైతులు, నాయకులు సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ప్రసంగాన్ని వీక్షించారు. మండలంలోని 311 మంది రైతులు, రైతు రుణమాఫీ పథకం ద్వారా ఒక కోటి 75 లక్షల 22 వేల పై చిలుకు రూపాయల రుణాలు నేరుగా లబ్ధి పొందినట్లు అధికారులు తెలిపారు. మొదటి విడతగా ఈ నెల 18న లక్షలోపు రుణమాఫీ చేయడం జరిగిందని, రెండవ, మూడవ విడత ఆగస్టు 15 లోపు మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 31 వేల కోట్ల రూపాయలను మాఫీ చేస్తున్నట్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినట్టు అధికారులు తెలిపారు. రైతు రుణమాఫీపై రైతులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా పట్టాదారు పాసు పుస్తకం ద్వారా రైతు రుణమాఫీ పొందవచ్చునని, తెల్ల రేషన్ కార్డు ప్రామాణికం కాదని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియపర్చినట్లు తెలిపారు. నేరుగా పాస్ పుస్తకాల ద్వారా బ్యాంక్‌లో రైతు రుణమాఫీ పొందవచ్చునన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మండల ప్రత్యేక అధికారి జే. గోవిందరావు, ఎంపీడీవో శ్రీవాణి, మండల వ్యవసాయ అధికారి కవిత, ఏ ఈఓ లక్ష్మణ్, బాటసింగారం రైతు సేవ సహకార సంఘం చైర్మెన్ భరత్ కుమార్, మాజీ జడ్పీటీసీ బింగి దాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కవాడి శ్రీనివాస్ రెడ్డి, రైతులు కళ్లెం లింగారెడ్డి, కోట లక్ష్మారెడ్డి, జనార్దన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో బీఆర్ఎస్‌కు షాక్



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ కార్పొరేషన్ బీఆర్ఎస్‌కు షాక్ తగిలింది. గురువారం అ పార్టీ అధ్యక్షుడు బండారు రవీందర్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గురువారం మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ లో చేరారు. పార్టీ అధ్యక్షుడితో పాటు 15వ డివిజన్ కార్పొరేటర్ బండారు మంజుల, 24వ డివిజన్ కార్పొరేటర్ ఎంపల్ల అనంత రెడ్డిలు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన 19 మంది కార్పొరేటర్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు అవిశ్వాసం నోటీస్ అందచేసిన రోజే బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మరో ఇద్దరు కార్పొరేటర్లు పార్టీ మారడంతో అసలు ఇంకెవరేవరు పార్టీ మారుతారోననే చర్చ జరుగుతుంది. ఈ చేరికల కార్యక్రమంలో పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సెరినిటీ విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ-కీసర

శ్రీ శారదాంబ బ్రాహ్మణ సంక్షేమ సంఘం దమ్మాయిగూడ ఆధ్వర్యంలో సెరినిటి పాఠశాల నాగారం 10వ తరగతిలో అత్యుత్తమ (10/10, 9.8/10, 9.7/10) గ్రేడులు సాధించిన 8 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహ పూర్వకం గా నగదు, మెమెంటోలు, పుస్తకాలు ఇచ్చి సత్కరించారు. విద్యార్థులందరూ జీవితంలో అత్యున్నత శిఖరాలను అందుకోవాలని పెద్దలందరూ ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ జయంతి రామకష్ణ , ముఖ్య కార్యదర్శి శ్రీ కాజ గంగాధరరావు ,సెరినిటి పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజకవర్గంలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరుతూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కలిసి. కొత్తగా జరగాల్సిన అభివద్ధి పనుల ప్రతిపాదనలు ఇస్తూ, అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కోరారు. లేకపోతే డ్రయినేజీ వ్యవస్థ పూర్తి పనికిరాకుండాపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, జగదీష్ గౌడ్, మేకల రాము యాదవ్, అమీనిద్దీన్, నరేందర్, సురేష్ తదితరులున్నారు.

బోడుప్పల్ మేయర్‌ను కలిసిన శ్రీకాంత్



నవతెలంగాణ-జవహర్‌నగర్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన తోటకూర అజయ్ యాదవ్‌ను గురువారం ఆయన నివాసంలో కాంగ్రెస్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ కలిసి శాలువతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులో అజయ్ యాదవ్‌కు మేయర్ బాధ్యతను అప్పగించినందుకు, సీఎం రేవంత్ రెడ్డి మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నగర అభివృద్ధిలో దూసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, మున్సిపల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిల్కానగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

- కార్పొరేటర్ బన్నాల



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కనగర్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. బుధవారం డివిజన్ లోని బలేందర్ షాపు నవోదయ కమ్యూనిటీ హాల్ వద్ద వేస్తున్న కొత్త ఎలక్ట్రికల్ పోల్స్ పనులను అధికారులతో కలసి కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల జూన్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వేయగా చిలకనగర్ గుట్ట పైన ఉన్న ప్రజలు ఎలక్ట్రికల్ పోల్స్ బాగా వంగిపోయి విరిగిపోయే దశలో ఉన్న విషయాన్ని చెప్పారు. వెంటనే నిఖిల్ కుమార్ ఏఈ ఎలక్ట్రికల్‌కు వంగి పోయిన పోల్స్ వివరాలు చెబుతూ కొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్, బాలేందర్, రాజ్ కుమార్, నర్సింగ్ నేత, కుమార్, సంతోష్, నరేష్, శ్రీనివాస్, అంబికా తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని నిర్మాణాల కూల్చివేత



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపల్ పరిధిలో అనుమతి లేకుండా నిర్మాణం చేస్తున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్టు నాగారం మున్సిపల్ టీపీఓ కావ్య తెలిపారు. గురువారం రాంపల్లిలో 5 షెడ్లను, ఒక బిల్డింగ్‌ను, నాగారంలో ఒక షెడ్‌ను కూల్చివేశారు. ఈ సందర్భంగా టీపీఓ మాట్లాడుతూ ఎవరైనా ఇంటి నిర్మాణాలు చేయాలనుకుంటే మున్సిపల్ నుంచి పర్మిషన్ తీసుకొని నిర్మించు కోవాలని, లేని యెడల అక్రమంగా నిర్మించే ఏ నిర్మాణాన్ని అయినా కూల్చివే యడమే కాకుండా చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పీర్జాదిగూడ కార్పొరేషన్‌పై హస్తం గురి

- మేయర్ పై అవిశ్వాసం నోటీస్ అందచేసిన కాంగ్రెస్ కార్పొరేటర్లు
- బీఆర్ఎస్‌ను బలహీన పరచడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రణాళికలు



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో రోజు రోజుకు గులాబీ పార్టీ బలహీనమవుతోంది.గత అసెంబ్లీ ఎన్నికలు పూర్తి కాగానే జవహర్‌నగర్ మేయర్ పీఠం కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ఈ నెల 15న బోడుప్పల్ మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకుంది. ఇప్పుడు ఆ పక్కనే ఉన్న పీర్జాదిగూడ కార్పొరేషన్‌ను హస్తం ఖాతాలో వేసుకునేందుకు పక్క ప్రణాళికలతో ముందుకు సాగుతోంది. అందులో భాగంగానే గురువారం పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై కాంగ్రెస్‌లో చేరిన 19 మంది కార్పొరేటర్లు జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు అవిశ్వాసం నోటీస్ అందచేశారు.

నియోజకవర్గంపై పట్టు పెంచుకోవాడంపై దృష్టి..

గత అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్‌లో ఎలాగైనా గెలవాలని కత నిశ్చయంతో ఎన్నికలకు వెళ్లిన కాంగ్రెస్.. మాజీ మంత్రి మల్లారెడ్డికి చుక్కలు చూపించి అతి తక్కువ మెజారిటీతో ఓటమి పాలైంది. కానీ రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో ప్రణాళికలు మార్చుకుని ముందుకు సాగారు. అందుకే మల్లారెడ్డి మూలాలను దెబ్బ తీయడానికి గాను మేయర్లు, మున్సిపల్ చైర్మెన్లపై అవిశ్వాస తీర్మానాలు పెట్టి రెండు కార్పొరేషన్లలో మేయర్ పీఠం స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు పీర్జాదిగూడ కార్పొరేషన్‌పై ఫోకస్ పెంచి కలెక్టర్‌కు అవిశ్వాసం తీర్మానం నోటీస్ ఇచ్చారు.ఇక కలెక్టర్ తేదీ ఇవ్వడమే తరువాయి మేయర్‌ను దించి త్వరలోనే మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

బీఆర్ఎస్‌ను బలహీన పర్చడమే లక్ష్యంగా

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్‌ను కోలుకోలేని విధంగా దెబ్బ తియ్యాలనేది కాంగ్రెస్ ప్రణాళిక అని తెలుస్తోంది. గ్రామా స్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయి వరకు ఎక్కడా బీఆర్ఎస్ మూలాలు లేకుండా చేయాలనేది కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇదే నిజమైతే వచ్చే లోకల్ బాడీ ఎన్నికలలో బీఆర్ఎస్ తరుపున పోటి చేయడానికి కనీసం అభ్యర్థులు కూడా ఉండరనేది రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది.

రైతు రాజ్యమే కాంగ్రెస్ లక్ష్యం



- కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-మేడ్చల్

రైతు రాజ్యమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు పని చేస్తుందని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.గురువారం మేడ్చల్ మండలంలోని రైలాపూర్ రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు రుణమాఫి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మొక్కలు నాటారు.అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తీసుకున్న రుణమాఫి నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. దశల వారీగా రెండు లక్షల రుణమాఫిని ఆగష్టు నెలలోపే పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని కచ్చితంగా నేరవేరుస్తారన్నారు. అదే విధంగా ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని రేవంత్ సర్కారు పూర్తి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమణారెడ్డి,మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,సాయిపేట శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్‌లు సద్ది సురేష్ రెడ్డి, రణదీప్ రెడ్డి, మర్రి నర్సింహ రెడ్డి ,భేరి ఈశ్వర్, మాజీ సర్పంచులు,కౌన్సిలర్లు, అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తా

- ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఆశావర్కర్లు ఎదుర్కుంటున్న సమస్యలను అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించి ప్రభుత్వ దష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లలో ఆశా వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలు గురువారం బోయినపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. చాలిచాలని వేతనాలతో జీవనం సాగించడం ఇబ్బందిగా ఉన్నదని, వర్క్ లోడ్ కూడా ఎక్కువగా ఉందని ఆశా వర్కర్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు తెలిపారు. తమ సమస్యల మీద ఎమ్మెల్యే ప్రత్యేక దష్టి సారించి తమ తరఫున శాసనసభలో మాట్లాడాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ కచ్చితంగా ఆశావర్కర్ల తరఫున నిలబడి, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అర్హులైన ఆశవర్కర్లకు అందేలా చూస్తానని, మొదటి ప్రాధాన్యతగా కృషి చేస్తానని తెలిపారు. అన్ని విధాలుగా సాధ్యమైనంత వరకు ఆశా వర్కర్లకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మేకల రాము యాదవ్, అమీముద్దీన్, ఉపేందర్ రెడ్డి,లక్ష్మణ్ యాదవ్, సురేష్, నరేందర్, ఆశావర్కర్లు తదితరులున్నారు.

చెట్లే మానవ మనుగడకు జీవనాధారం

- ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి
- వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఎంపీ, ఎమ్మెల్యే



నవతెలంగాణ- మేడ్చల్

మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గురువారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమం లో ఎంపీ, ఎమ్మెల్యే కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భం గా ఎంపీ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు షరతులు లేకుండా రెండు లక్షల రుణ మాఫీ చేస్తానని చెప్పి ఇప్పుడు అనేక రకాల నిబంధనలు పెట్టి అందరిని ఎగరగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరో పించారు. రూ.34వేల కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉండగా ఏదో ఐదు.. ఆరు వేలకోట్ల రూపాయలు ఇచ్చి దాన్ని పండుగలాగా, ఏదో చారిత్రాత్మక దినం లాగా వర్ణించే పిచ్చి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కుక్కల దాడులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గంజాయి, మాదక ద్రవ్యాలు, బెల్టు షాప్‌లపై కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఎక్కడలేని పచ్చదనం రాష్ట్రంలో ఉందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రతి గ్రామంలో నర్సరీలు ఏర్పాటు చేసి హరితహారం పేరుమీద మొక్కలు నాటారన్నారు. ప్రతి మున్సిపాలిటీలో, గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కుక్కల దాడుల జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మెన్ ప్రభాకర్, కమిషనర్ శ్రీహరి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలం కాపాడాలని కమిషనర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో సర్వేనెంబర్ 286 బ్యూటీ నేస్ట్ ఖాళీలలోని పార్కు స్థలాన్ని కొంతమంది బంజారా నాయకులు కబ్జా చేస్తున్నారని కాలనీవాసులు మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ కాలనీలో బంజారా నాయకులు కాలనీవాసులు కలిసి మెలిసి సోదరి సోదర భావంతో నివసిస్తున్నామని తెలిపారు. ఈమ మధ్య లేనిపోని అపోహలు సష్టిస్తూ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. తమ కాలనీలో ఉన్న పార్కు ఎలాంటి కబ్జాలకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకొని పార్కు స్థలాలను కాపాడాలని వారు కోరారు.

రుణమాఫీ రైతులకు పండుగ

మేడ్చల్ కలెక్టర్ గౌతమ్
వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్



నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్

రైతు రుణమాఫీ రైతులకు పండుగలాంటిదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. గురువారం రైతు రుణమాఫీ-2024 నిధుల విడుదల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శామీర్ పేట మండలం, అలియాబాద్ గ్రామంలోని మార్కెట్ కమిటీలో గల రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు రుణ భారాన్ని తగ్గించ డానికి రాష్ట్ర ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. మొదటి విడతలో ఒక లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బు లు రైతు ఖాతాలో జమవుతాయని తెలిపారు. మీ రుణం జీరో అవుతుందని పేర్కొన్నారు. రైతులు రుణమాఫీ కాలేదని అధైర్య పడవద్దని, రెండో విడత, మూడో విడతలో రుణ మాఫీ చేయడం జరుగుతుందన్నారు. వర్షాలు కురుస్తున్నం దున వ్యవసాయం చేసే రైతులు రుణాల కోసం రెన్యువల్ చేసుకో వాలన్నారు. రైతులకు ఏమన్నా సందేహాలు ఉంటే నివత్తి చేసుకోవడానికి వ్యవసాయాధికారులు అందుబాటులో ఉంటారని వారిని సంప్రదించాలని సూచించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా అలియాబాద్ లోని మార్కెట్ కమిటీ ఆవరణలో మొక్కను కలెక్టర్ నాటారు.ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండల ప్రత్యేక అధికారి సైదులు, జిల్లా వ్యవసాయ అధికారి రేఖ మేరీ, శామీర్‌పేట వ్యవసాయాధికారి రమేష్, అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-జవహర్ నగర్

దేశ చరిత్రలోనే ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని కాంగ్రెస్ జవహర్ నగర్ అధ్యక్షులు మల్లేపల్లి శ్రీకాంత్ యాదవ్, మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే రూ. 31 వేల కోట్ల రైతు రుణమాఫీ చేయడం ఇది మొదటిసారి అని, ఈ చరిత్రను సష్టించడం రేవంత్ రెడ్డి సర్కార్‌కు దక్కిందన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డికి రైతుల కష్టసుఖాలు తెలుసునని, రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన మహోన్నత వ్యక్తిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన కొనసాగిస్తుందన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తాన న్న మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్కడ దాక్కున్నారో బయటకు వచ్చి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారంగుల శంకర్ గౌడ్, కార్పొరేటర్ నవీన్ కుమార్, నిహారిక గౌడ్. సీనియర్ నాయకుడు కల్లెపల్లి సదానంద్, రజిత గోపాల్, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, దేవేందర్ రెడ్డి. బూడిద వెంకటేష్, చందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్



రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని రైతు రుణ మాఫీ ఏకకాలంలో చేయడం హర్షణీయం అని కాంగ్రెస్ నాయ కులు నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. గురువారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ రైతువేదిక వద్ద కాంగ్రెస్ శ్రేణులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, శామీర్ పేట మండల కాంగ్రెస్ అధ్య శంకర్ గౌడ్, జిల్లా నాయకులు కంఠం కష్టారెడ్డి, పొన్నాల మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేష్, సీనియర్ నాయకులు మహేందర్ యాదవ్, వెంకటేష్, మాజీ ఎంపీటీసీ ఇంద్ర, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- కుక్కల దాడిలో బాలుడు మరణించడం చాలా బాధాకరం
- ఎంపీ ఈటల రాజేందర్



నవతెలంగాణ-జవహర్ నగర్

కుక్కల దాడిలో బాలుడు మరణించడం చాలా బాధాకరమని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం జవహర్‌నగర్‌లోని బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్ నగర్ లో పేదలే ఎక్కువగా నివసిస్తారని, ఇండ్లల్లో పారిశుధ్య పనులు, మేస్త్రీలు అడ్డా కూలీల జీవనం వెలదీస్తారని తెలపారు. వారికి రక్షణ లేకుండా పోయిందన్నారు. కుక్కల దాడిలో మరణించిన బాలుడి కుటుంబాన్ని పరామర్శించకుండా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనలకే పరిమితం కావడం సిగ్గుచేట న్నారు. బాధిత కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో సీఎం మల్కాజిగిరికి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారని, జవహర్ నగర్ పై పూర్తి అవగాహన ఉన్నదని అయినా పేదల సమస్యలపై కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో గంజాయి ఆగడాలు, పిచ్చికుక్కల స్త్వైర విహారం శివారులలో దొంగత నాలు పెరిగిపోతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని విమర్శించారు. జవహర్‌నగర్‌లోని చికెన్ సెంటర్‌లో వ్యర్థాలు, కళేబరాలు పడేస్తుంటే కుక్కలకు ఆవాసంగా మారిందని మున్సి పల్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్ని చారు. ప్రజలకు జవాబుదారుగా ఉండాల్సిన కమిషనర్ ప్రజలపై కేసులు పెడదామని బెదిరించడం సిగ్గు చేటన్నారు. ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఉన్నతాధికారు లతో మాట్లాడి బాదిత కుటుంబానికి న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఘట్కేసర్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, ఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, పార్టీ జవహర్ నగర్ అధ్యక్షులు కమల్, నాయకులు రామ్ నాయక్, రాజు, సంతోష్ గుప్తా, లిఖిత యాదవ్, సన్నీ లక్ష్మీరెడ్డి, శ్రావణ్, కాలనీ వాసులు బూడిద వెంకటేష్, నరేందర్, చిరంజీవి, రాజు, కిషోర్, మల్లేష్, రవి, చారి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విహాన్ కుటుంబానికి అండగా ఉంటాం

- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ-జవహర్‌నగర్

కుక్కల దాడిలో మరణించిన బాలుడు విహాన్ కుటుంబానికి అండగా ఉంటామని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దొంతగానీ శాంతి కోటేష్ గౌడ్ అధ్యక్షతన గురువారం మున్సిపల్ కార్యాలయంలో అత్యవసర కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలుడు విహాన్ మరణానికి తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. జవహర్ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కార్పొరేషన్ లో అందరిపై ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారి చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ దష్టికి తీసుకెళ్లి భాదిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఏఐఎఫ్‌డిఎస్ జనరల్ బాడీ సమావేశాలను జయప్రదం చేయండి

- ఏఐఎఫ్‌డిఎస్ జాతీయ కన్వీనర్ మేత్రి రాజశేఖర్

నవతెలంగాణ-ముషీరాబాద్

ఆగస్టు 1,2 తేదీలలో ఓంకార్ భవన్‌లో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డిఎస్) జాతీయ జనరల్ బాడీ సమావేశాలను జయప్రదం చేయాలని జాతీయ కన్వీనర్ మేత్రి రాజశేఖర్ పిలుపుని చ్చారు. ఈ మేరకు గురువారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్ బిఎస్ హాల్‌లో జనరల్ బాడీ సమావేశానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెత్రీ రాజశేఖర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్త విద్యార్థి పోరాటాల్లో భాగంగానే 18 రాష్ట్రాలలో బలమైన నిర్మాణం చేసుకునే దిశగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో జాతీయ జనరల్ బాడీ సమావేశాలు నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు. బీజేపీ తన రెండవసారి ప్రభుత్వం ఏర్పడిన కాలంలోనే విద్యా కాషాయీకరణ చేయడమే ముఖ్య అజెండాగా పనిచేస్తుందన్నారు. ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ.. బీజేపీ 2014 ఎన్నికల వాగ్దానాల్లో విద్యార్థి లోకానికి, నిరుద్యోగ యువతకు అనేక వాగ్దానాలు చేసింది వాటిలో ప్రధానంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోగా నేడు దేశంలో అనేక పోటీ పరీక్షల పత్రాల లీకేజీలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా గత ప్రభుత్వంలో విఫలమైన కేజీ టూ పీజీ విద్యా విధానంతో పాటు సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పిస్తూ టీచింగ్ నాన్‌టీచింగ్ సిబ్బంది కొరతను భర్తీ చేసి ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శుక్రవారం | జూలై 19, 2024 | www.navatelangana.com

నేడు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ చలో హైదరాబాద్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేడు చేపట్టనున్న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సునీత, శోభారాణి పిలుపునిచ్చారు. జీవో 10ని రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంచుతూ, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీఓను వెంటనే ఇవ్వాలని, హెల్పర్లకు పాత పద్ధతిలో ప్రమోషన్ ఇవ్వాలని, 24 రోజుల సమ్మె హామీలు అమలు చేయాలని జరిగే ఛలో హైదరాబాద్ కు సెంటర్ బందు పెట్టుకుని వెళ్తామని డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కు మెమొరం అందజేశారు. సీఐటీయూ నాయకులు కె.ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ జిల్లాల వ్యాప్యంగా అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ హైదరాబాద్ ధర్నాకు రావాలని కోరారు. అంగన్వాడి సెంటర్స్‌ను బంద్ చేయాలని తెలిపారు.

విహాన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

- ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్ నగర్



జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో ఇటీవల వీధి కుక్కల దాడిలో మృత్యువాత పడిన విహన్ కుటుంబాన్ని మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డితో కలిసి జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య బాధిత కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ నిహారిక గౌడ్, కార్పొరేటర్ జిట్ట శ్రీవాణి, నాయకులు అల్లూరి రాజశేఖర్, కొండల్ ముదిరాజ్, బండ కింది ప్రసాద్ గౌడ్, సాధిక్, ఇతర నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు న్యాయం జరిగేలా చూస్తాం



- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-కూకట్‌పల్లి

రాష్ట్రంలోని ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు, అవసరమైతే బీఆర్ఎస్ పార్టీ తరపున అసెంబ్లీలో చర్చించి తగిన న్యాయం జరిగేలా చూస్తామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఎమ్మెల్యేను ఆశా వర్కర్లు కలిసి తమ సమస్యలను పరిష్కరించేందుకు గాను, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సీఐటీయు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆశాలు 15 రోజుల సమ్మె కాలంలో సమ్మె శిబిరా లకు చేరి ఆశా కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తప్పకుండా ఇస్తామని, అంతే కాకుండా ఆశా వర్కర్లకు ఎలక్ట్రికల్ టూ వీలర్స్ వెహికల్స్ కూడా ఇస్తామని, ఆశాల సమస్యల అన్నింటినీ పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను, డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేసా రు. గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా నెర వేర్చడం లేదని ఆశా వర్కర్లు పేర్కొన్నారు. ఆశా వర్కర్లు సమస్యలకు ఎమ్మెల్యే స్పందించి, ఎమ్మెల్యే మాట్లాడుతు..

ఆశా వర్కర్ల సమస్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్లి అసెంబ్లీలో ప్రస్తావి స్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆశా వర్కర్ల సమస్యలపై స్పందించాలని రాబోయే అసెంబ్లీ సమావే శాల్లో ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరుతూ హరీశ్‌రావుకి లేఖ రాయడంతో పాటు నేరుగా లేఖను అందజేశారు.

అర్హులకు రుణమాఫీ అందేలా చర్యలు..

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన రైతులకు రుణమాఫీ పథకం అందేలా పకడ్బందీగా బ్యాంకులు, సహకార సొసైటీ బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం విసి మీటింగ్ హాల్ నుండి వ్యవసాయ, బ్యాంక్ అధికారులు, డిసిసి బ్యాంక్ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల బ్యాంక్ అధికారులతో కలసి రైతు రుణమాఫీ పథకం కార్యక్రమం పై తీసుకోవాల్సిన చర్యల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డిసెంబర్ ,12, 2018 తేదీన తర్వాత మంజూరైన, రెన్యువల్ అయిన పంట రుణాలకు, డిసెంబర్ 9, 2023 నాటికి బకాయి ఉన్న పంట రుణాలు తీసుకున్న రైతులకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 2,667 మంది రైతు కుటుంబాలకు రూ.12 కోట్ల 53 లక్షలు రుణమాఫీ పథకం ద్వారా అందజేయనున్నట్టు తెలిపారు. క్రాఫ్ట్ లోన్ కు అర్హులైన వారికి మొదటి విడతలో రూ.లక్ష రైతు ఖాతాలో రెన్యువల్ చేయాలన్నారు. రెండో విడత రూ.లక్షా 50 వేల వరకు, మూడో విడత రూ.2 లక్షల వరకు దశల వారీగా రుణమాఫీ చేయాలని చెప్పారు. రైతు రుణమాఫీ పథకం పై రైతులకు సందేహాలు ఏమైనా ఉంటే జిల్లాలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో (గ్రీవెన్స్ సెల్) ఏర్పాటు చేసి రైతులకు సంబంధిత అధికారులు నివృత్తి చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు బ్యాంక్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మొదటి విడతలో రెన్యువల్ కాని వారికి రెండు, మూడో విడతలో రెన్యువల్ చేయనున్నట్టు తెలిపారు. చేయడం ఈ పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్రాఫ్‌లోన్ రెన్యువల్ విషయంలో ఎలాంటి పొరపాటు లేకుండా చూడాలని బ్యాంక్ అధికారులకు ఆదేశించారు. బ్యాంకు నోడల్ అధికారులు తమ సంబంధిత బ్యాంకు పంట రుణాల డేటాను డిజిటల్ సంతకం చేయాలన్నారు. రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రేఖ మేరీ, ఎల్ డి ఎం శ్రీనివాసులు, బ్యాంక్ మేనేజర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

'అలీ లాడ్జి'ని సందర్శించిన నవాబ్ రౌనక్ యార్ ఖాన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సాలార్ జంగ్ మ్యూజియం ప్రక్కనే ఉన్న సయ్యద్ అబిద్ అలీ నివాసంలోని చారిత్రక 'అలీ లాడ్జ్' ను 10వ మొహరం సందర్భంగా ఆసిఫ్ జాహీ రాజవంశ 9వ నిజాం నవాబ్ రౌనక్ యార్ ఖాన్ సందర్శించారు. ఈ కార్యక్రమానికి జనాబ్ సయ్యద్ సికందర్ మార్గనిర్దేశం చేశా రు. జనాబ్ సయ్యద్ సికందర్, అపారమైన సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన 'అలీ లాడ్జ్' గురించి నవాబ్ రౌనక్ యార్ ఖాన్ కు వివరించారు. ఈ వేడుకకు ప్రత్యేక అతిథిగా వచ్చినందుకు నవాబ్ రౌనక్ యార్ ఖాన్ తన ప్రగాఢమైన ప్రశంసలు, గౌరవాన్ని తెలియజేసారు. రాజ సంఘానికి తన మద్దతు కొనసాగుతుందని ప్రతిజ్ఞ చేశారు. ప్రతిస్పందనగా, నవాబ్ అబిద్ అలీ రెండు కుటుంబాల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తూ, నవాబ్ నుండి భవిష్యత్ సందర్శనలను స్వాగతించారు. 'నవాబ్ రౌనక్ యార్ ఖాన్ 'అలీ లాడ్జ్'ని సందర్శించడం మా కుటుంబానికి, సమాజా నికి గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉంది అని సయ్యద్ సికందర్ అన్నారు. నిజామ్‌కు ఆతిథ్యం ఇచ్చినందుకు మేము గౌరవించబడ్డాము. నిరంతర సహకారం, మద్దతు కోసం ఎదురుచూస్తున్నారు' అని అన్నారు.

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు



- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద ప్రజల నివాసిత ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర, దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాల వల్ల పేద ప్రజలకు మేలు జరుగుతుందని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకులు జగన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా హెల్త్ మేళాను గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజ రై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడమే ధ్యేయంగా బస్తీ దవాఖానాలు, కంటి వెలుగు లాంటి ఎన్నో కార్యక్రమాల ను నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించిందని తెలిపారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, స్థానిక నాయకులు పిల్లి ఆంజనేయులు, బ్రహ్మానంద చారి, రవీందర్ రెడ్డి, సంతోష్, మనోహర్ చారి, శ్రీనివాస్ చారి, అప్పిరెడ్డి, ముఖేష్, మైలారం రాజు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీస్ తీరుపై లారీ డ్రైవర్ల నిరసన



- పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేసిన లారీ డ్రైవర్లు
- లారీ డ్రైవర్లకు మద్దతుగా సీఐటీయూ..

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గండి మైసమ్మ చౌరస్తా దగ్గర బుధవారం రెడీమిక్స్ డ్రైవర్ పట్ల అనుచితంగా ప్రవర్తించిన జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ యాదగిరి, కానిస్టేబుల్ మహేష్‌లను సస్పెండ్ చేయాలని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు డ్రైవర్ల ఆందోళన చేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మద్దతు ఇచ్చారు. రెడీమిక్స్ డ్రైవర్ పట్ల బుధవారం జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ యాదగిరి, కానిస్టేబుల్ మహేష్‌లు అనుచితంగా ప్రవర్తించి దాడికి పాల్పడిన సంఘటనలో ట్రాఫిక్ ఎస్ఐ, కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలన్నారు. జీడిమెట్ల, గాంధీ నగర్ ప్రాంత డ్రైవర్లు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు గురువారం ఆందోళన చేపట్టారు. కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ.. జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్సై, కానిస్టేబుల్ రెడీమిక్స్ డ్రైవర్ పట్ల చాలా దురుసుగా ప్రవర్తించి ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడుతూ.. దాడి చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. అలా ప్రవర్తించిన ఎస్సై, కానిస్టేబుల్ పై చర్య తీసుకోవాలని జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్‌కి వినతి పత్రం అందజేశారు. ప్రజలకు కావలసిన అన్ని వస్తువులను గమ్యస్థానాలకు చేరుస్తున్నది డ్రైవర్ అని పేర్కొన్నారు. డ్రైవర్ లేనిదే సమాజం మనుగడ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, సీఐటీయూ నాయకులు బాసని, ఉమేష్ రెడ్డి, ముఖేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను తరిమికొట్టాలి

- సూరారం ఎస్ హెచ్ ఓ ఎస్.భరత్ కుమార్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మత్తుపదార్థాలను తరిమికొట్టడంలో విద్యార్థులు భాగ్యస్వామ్యం కావాలని సూరారం ఎస్‌హెచ్‌ఓఎస్.భరత్ కుమార్ అన్నారు. గురువారం మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో సూరారం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓఎస్ భరత్ కుమార్, ఎస్ఐ సిహెచ్. వెంకటేష్ 'యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఓఎస్. భరత్ కుమార్ మాట్లాడుతూ.. యువత డ్రగ్స్‌కి అలవాటు పడి తమ యొక్క విలువైన జీవితాన్ని పాడుచేసుకవద్దని, చెడు వ్యాసనాలకి,గురి కావొద్దని వీటికి ముఖ్య కారణం చెడు స్నేహమేనన్నారు. డ్రగ్స్ వాడడం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్‌ని త్రాగడం వలన చెడు అలవాట్లకి గురై విద్యార్థులు తమ కుటుంబాన్ని రోడ్డు మీదకి తీసుకురావద్దని సూచించారు. డ్రగ్స్ కేసులో జైలుకి వెళ్ళిన వారికి 20 సం॥ వరకు శిక్ష పడుతుందని విద్యార్థులకు హెచ్చరించారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని, సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. ఒక వ్యక్తి డ్రగ్స్‌కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని మత్తులో నిద్రిస్తాడని క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు.

ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్ ఎన్‌డీపీఎస్

చట్టాల గురించి పీపీటీ ప్రజెంటేషన్ వీడియోస్ ద్వారా విద్యార్థులకు వివరించారు. తరువాత వారితో డ్రగ్ జోలికి వెళ్లము అని విద్యార్థులు అన్నారు. తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు అనుమానం వచ్చిన, విక్రయిస్తున్నట్లు తెలిసిన పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాల డీన్ బి.వి.ఎస్ శాస్త్రి, ప్రొఫెసర్ రో సిబ్బంది 250 మంది విద్యార్థులు సూరారం పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి



- బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ హనుమంతరావు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పారిశ్రామికవాడలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మ సూటికల్ ఎడ్యుకేషన్ (నైపర్) బాలానగర్‌లోని గురువారం డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ హనుమంతరావు, అడిషనల్ ఎస్పీ, బాలానగర్ సీఐ నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత చెడు వ్యసనాలకు బానిసలై డ్రగ్స్‌కు అలవాటుపడి తమ విలువైన జీవితాన్ని బలి చేసుకుంటున్నారని, విలాసాల కోసం చేసే వారి పనుల వల్ల వారితో పాటు వారి కుటుంబాలు కూడా బలవుతున్నాయని అన్నారు. చట్ట వ్యతిరేక చర్యలైన డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని లేదంటే డ్రగ్స్ కేసులో 20 సంవత్సరాల వరకు శిక్ష అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు తమ లక్ష్యంపై దృష్టి పెట్టాలని, తమ భవిష్యత్తును బంగారు బాటగా మార్చుకోవాలని సూచించారు. అనంతరం వారు పలు వీడియోల ద్వారా డ్రగ్స్ నివారణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్ళమని, తమ పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ సమాచారాన్ని, తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. సమాజం పట్ల బాధ్యతగా నడుచుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవోను విడుదల చేయాలి



- చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

షాపూర్ నగర్ సీఐటీయూ ఆఫీసులో గురువారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ...అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు ఏండ్ల తరబడి పనిచేసిన అత్యంత తక్కువ వేతనాలు చెల్లిస్తూ 65 సంవత్సరాలు పైబడిన అంగన్వాడి టీచర్లను, ఆయాలను ఉత్త చేతులతోటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏమి చెల్లించలేదన్నారు. 2024 జులై 24 తర్వాత ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి. టీచర్లకు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయా లని, ఆసరా పెన్షన్లు కాకుండా అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, జీవో నెంబర్ 10ని ఉపసంహ రించుకోవాలనీ తెలిపారు. 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారు. ఈ సమ్మె సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలను కొత్తగా ఎన్నికైన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి వివిధ సందర్భాలలో వినతి పత్రాల ద్వారా ఆందోళనల ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ డైరెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కోరుకుం టున్న విధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని పేర్కొన్నారు. జూన్ 17న ఐసీడీఎస్ మంత్రి సీతక్కకి అంగన్వాడి యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కలిసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని వినతిపత్రం అందజేసిన సందర్భంలో... మంత్రి మాట్లాడుతూ టీచర్స్‌కు రూ. 2 లక్షలు, హెల్పర్స్‌కు రూ. 1 లక్ష పెంచుతూ సంతకం చేశానని మంత్రి తెలియజేశారన్నారు. అంగన్వాడి హక్కుల సాధనకై నేడు జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఈ దేవదానం, కరుణాకర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చారిత్రాత్మకం



- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రెండు లక్షల రుణమాఫీ చేయడం చారిత్రాత్మకమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పథకం ప్రారంభిస్తున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆయనతోపాటు కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఎన్నికల ప్రచారంలో పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం.. తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల రైతు రుణమాఫీ ప్రారంభించడం పట్ల ఎంతో మంది రైతుల కండ్లల్లో సంతోషం వెల్లివిరుస్తుందన్నారు. మన దేశానికి రైతన్నలే వెన్నుముక అని రైతు బాగుంటేనే మన దేశం బాగుంటుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రానున్న నాలుగున్నర ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం రూపురేఖలే మార నున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ మొహమ్మద్ బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, డివిజన్ యువ నాయకులు దండే రాజు, రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్ 2.ప్రధాన కార్యదర్శి రాజేందర్ కుమార్, అనంతరావు, కిషోర్ కుమార్, ఎస్.కె.బాబావాలి, జలీల్, సంజయ్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీలలో ఒకటైన రైతుల రుణమాఫీ పథకాన్ని, అమల్లోకి తీసుకువచ్చి తెలంగాణ అన్నదాతలకు తీపి కబురందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి,ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎల్లమ్మబండ చౌరస్తాలో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి



తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాలను, ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతిపక్షాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని, కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి

సింగరేణి గనుల ప్రయివేటీకరణను రద్దు చేయాలి



- ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఏసురత్నం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సింగరేణి బొగ్గు గనులను ప్రయివేటికరించి అమ్ముకునేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయ త్నిస్తుందని దానిని వెంటనే ఆపాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.ఏసురత్నం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు కె.ఏసురత్నం మాట్లా డుతూ గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో.. చలో రాజ్ భవన్ ముట్టడికి వెళ్లడం జరిగిందన్నారు. సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వపరంగానే ఈ సంస్థ ఉండాలని కార్మికులకు అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి నష్టం వస్తుందని పెట్టుబడిదారులకు బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని దాన్ని విరమించుకోవాలని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుంచి భారీ ఎత్తున ఏఐటీయూసీ కార్యకర్తలు, నాయకులు పాలొన్నారు. ఏఐటీయూసీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. అరెస్టులు చేస్తే ప్రజా ఉద్య మాలు పెరుగుతాయే తప్పతగ్గవాని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు వి.శ్రీనివాసు లు, జిల్లా మున్సిపల్ అధ్యక్షులు చర్లపల్లి రాములు, నియోజకవర్గ అధ్యక్షులు వి.హరినాథ్ రావు, జగద్గిరి గుట్ట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఓ.రాములు, క్యాషియర్ ముసలయ్య, ఆటో డ్రైవర్స్ యూనియన్ రాజ్ కుమార్, జంగిర్ కుమార్, నగేస్ రెడ్డి, హమాలి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరకు రావాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ కు ఆహ్వాన పత్రికను అందజేసిన ఈవో మనోహర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-బేగంపేట

నవతెలంగాణ
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | జులై 19, 2024 | www.navatelangana.com

నిలకడగా నారాయణమూర్తి ఆరోగ్యం



నవతెలంగాణ-బంజారా హిల్స్

నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ప్రముఖ సినీ నిర్మాత, డైరెక్టర్, నటుడు నారాయణమూర్తి ఆరోగ్యం నిలకడగా ఉంది. ఆస్పత్రిలో ఆయనను మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారులు జూపూడి ప్రభాకరరావు, ప్రముఖ సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్, ప్రముఖ సినీ గాయకులు అర్జున్‌లు పరామర్శించారు. నిమ్స్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, సూపరింటెండెంట్ డా.నిమ్మ సత్యనారాయణను నారాయణమూర్తి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. కంగారు పడవలసిన అవసరం లేదని ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని వారు తెలిపారు.

ఓయూలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు ఆదేశాలతో గురువారం ఓయూ బీఆర్ఎస్వీ నాయకులు వడ్డేపల్లి సందీప్ ఆధ్వర్యములో కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపెల్లి నరేష్ , నల్గొండ అంజి, వేల్పుకొండ రామకృష్ణ ,అవినాష్ ,నాగేందర్ ,సురేష్ ,పృధ్వి, మల్లేష్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



బోనాల ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-బేగంపేట్

ఆషాఢ మాస బోనాలను పురస్కరించుకుని సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయంలో జరిగే బోనాలకు సంబంధించిన ఏర్పాట్లను దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో మనోహర్ రెడ్డి, మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురాం పరిశీలించి సమీక్షించారు. ఆలయంతో పాటు ఆలయ పరిసరప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందిగా చేయాలని సూచించారు. భక్తులకు మంచినీరు, వైద్యసదుపాయాలు, ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయానికి బోనాలతో వచ్చే మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తరాదని, బోనమెత్తిన మహిళలు క్యూలైనల్లో గంటల తరబడి నిలబడకుండా వారికోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లలో వారిని పంపిస్తూ అమ్మవారి దర్శనం త్వరగా జరిగేటట్టు చూడాలన్నారు.

బోనాల నేపథ్యంలో గురువారం ఆలయంలో చండీహోమం నిర్వహించారు. ఆలయ వేద పండితులు యాగ మంత్రాలతో హోమం నిర్వహించంగా 120 మంది భక్తులు పాల్గొని అమ్మవారికి దూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.



నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపిస్తున్న ప్రభుత్వం

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణలో కొత్త ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపిస్తున్నదని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. టీఎస్ జేఏసీ, ఓయూ జేఏసీ, నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ న్యూ సెమినార్ హాల్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా డా.రుద్రవరం లింగస్వామి వ్యవహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ దొరల రాజ్యం పోయి దొంగల రాజ్యం వచ్చిందన్నారు. అసెంబ్లీ సాక్షిగా గవర్నర్‌తో రెండు లక్షల ఉద్యోగాలు ప్రకటిస్తామని మాట్లాడి నేడు గత ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగాలనే నిర్వహిస్తున్నారన్నారు. పోరుగడ్డ ఓయూ విద్యార్థుల దెబ్బకి కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితమయ్యారని.. ఆ పరిస్థితి నేడు రేవంత్ రెడ్డి తెచ్చుకోవద్దని సూచించారు. ఒక్క కలం పోటుతో నిరుద్యోగుల జీవితాలనే మార్చే అవకాశం ముఖ్యమంత్రికి ఉంటుందని గుర్తు చేశారు. ఓయూ మాజీ పూర్వ విద్యార్థి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓయూ విద్యార్థుల విలువ రేవంత్ రెడ్డికి తెలవట్లేదని, నిరుద్యోగుల పట్ల గత ప్రభుత్వం కంటే ఎక్కువ దమనకాండను పోలీసులతోటి చేయిస్తున్నాడని ఆరోపించారు. యూనివర్సిటీని మొత్తాన్ని పోలీసు, ఇనుప కంచెలతో నింపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ భృతికి దిక్కేలేదని, కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ డిక్లరేషన్‌కు అడ్రస్ లేదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ సమావేశాలలోపే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని లేనియెడల అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ నాయక్, గద్దల అంజిబాబు, మేడి రమణ, నెహ్రూ నాయక్,అంజి యాదవ్, దాత్రిక స్వప్న ఆంజనేయులు ముదిరాజ్, శ్రీకాంత్, వెంపటి సైదులు, పాల్గొన్నారు.



హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలంటూ విద్యార్థుల ఆందోళన

నవతెలంగాణ-బేగంపేట్

హాస్టళ్లలో నెలకొన్నసమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సికింద్రాబాద్ పీజీ కాలేజీ విద్యార్థులు రెడ్డెక్కి ఆందోళనకు దిగారు. గురువారం విద్యార్థులంతా ఒక్కసారిగా కాలేజీ నుంచి బయటకు వచ్చి రోడ్డుపై నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఏబీవీపీ సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ మాట్లాడుతూ హాస్టళ్లలో దోమల బెడద తీవ్రంగా ఉందని, దోమల వల్ల చాలా మంది విద్యార్థులు జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు. ఇప్పుడు అంతా డెంగ్యూ, చికున్ గున్యా వ్యాధులు ప్రబలుతున్నాయని, దోమ కాటుతో విద్యార్థులు ఆ వ్యాధుల భారిన పడే ప్రమాదముందన్నారు. అధికారులు వెంటనే పరిసరాలను శుభ్రంచేసి దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. అలాగే శిథిలావస్థకు చేరుకున్న తరగతి గదులను పునరుద్ధరించాలన్నారు. జిమ్‌లో సతులు కల్పించాలని, రౌండ్ ద క్లాక్ విద్యార్థులకు వైద్య సేవలు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రతినెలా మెస్ బిల్లులను నోటీస్ బోర్డ్‌లో పెట్టాలని, అధిక బిల్లులపై చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తి సౌకర్యాలతో కూడిన కాలేజ్ క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలని, పూర్తి సౌకర్యాలతో కూడిన స్టడీహాల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు దిగిన విద్యార్థులతో కాలేజీ ప్రిన్సిపాల్ చర్చలు జరిపారు. సాధ్యమైనంత తొందరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.



సనత్ నగర్ నియోజకవర్గంలోని డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ లీడర్ అరాఫత్ ముహర్రం వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐక్యత, మత సామరస్య స్ఫూర్తిని వివరించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు అమీర్‌పేట్ డివిజన్ శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డితో పాటు స్థానిక నాయకులు రాజేష్, నవీన్, శ్రీవేణి, దీపక్ తదితరులు ముహర్రం సంస్మరణలో పాల్గొన్నారు. సాంస్కృతిక సమ్మేళనం, మత సామరస్యాన్ని ప్రోత్సహించడంలో కాంగ్రెస్ పార్టీ అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు.
నవతెలంగాణ-బేగంపేట్

కౌలు రైతులకూ రుణమాఫీ వర్తింపజేయాలి

- ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి ఇచ్చే పరిహారం కౌలు రైతుకు ఇవ్వాలి
- ఆత్మహత్య పరిష్కారం కాదు.. రైతులు ధైర్యంగా ఉండాలి
- పలువురు వక్తలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

కౌలు రైతులకూ రుణమాఫీ వర్తింపజేయాలని, వారికి రక్షణ కల్పించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో బుధవారం సోమాజిగూడా ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ బి చంద్రకుమార్, అలాగే రాష్ట్రంలోని వివిద పౌర సంఘాల నేతలో పాటు రైతు సంఘాల నాయకులు, రైతులు,న్యాయవాదులు పాల్గొని ప్రసంగించారు.

కౌలు రైతులకు అన్ని రకాల రక్షణలు, సదుపాయాలు కల్పించాలన్నారు. చనిపోయిన రైతు కుటుంబాలకు ఇస్తున్న నష్ట పరిహారాన్ని పెంచాలని, దాన్ని కౌలు రైతులకు కూడా వర్తించేలా చూడాలన్నారు. పంటల బీమా కూడా అందించాలన్నారు. ఎం ఎస్ స్వామి నాథన్ సిఫారసులను అమలు పరిచి రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని తద్వారా వ్యవసాయ రంగాన్ని బలికించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇప్పటివరకూ ఆత్మహత్య చేసుకున్న అనేక మంది రైతు కుటుంబాలకు తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. మరో ఐదు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 10 వేల రూపాయల చొప్పున ఈ కార్యక్రమంలో కూడా ముఖ్య అతిథి చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. బక్క సందీప్-పరకాల, దండు మంజుల -వరంగల్, భాషిపాక కుమార్ (ప్రదీప్)-మహబూబాబాద్,యాకమ్మ ఏర్పుల - మల్లంపల్లి తదితరులు చెక్కులు అందుకున్న వారిలో ఉన్నారు.

జీఎల్ నరసింహారావు మాట్లాడుతూ సమస్య ఏదైనా ఆత్మహత్యలు పరిష్కారం కాదని ధైర్యంగా ఉండాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఇచ్చే నష్టపరిహారాన్ని రూ. 10 లక్షల వరకు పెంచుతూ కౌలు రైతులకు కూడా వర్తించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. పాండురంగ చారి మాట్లాడుతూ దేశంలో ఏ ఒక్క రైతు కూడా పేద రైతు కాకూడదు అన్నారు. రుణ మాఫీ కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలన్నారు. సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ... పంటల బీమా ప్రభుత్వం ప్రతి రైతుకూ అందేలా చూడాలన్నారు. నల్ల సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. రైతు దేశానికి రాజు కానీ ఈరోజుల్లో రైతు పేదవాడిగా మిగిలిపోతున్నాడు అన్నారు. పృథ్వి రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. తాను పండించే పంటకు రైతు ధర నిర్ణయించే పరిస్థితి మనదేశంలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంక్షేమ సమితి నాయకులు సూర్య కిరణ్, రైతు సంక్షేమ సమితి రాష్ట్ర నాయకులతో పాటు, వివిధ ప్రజాసం ఘాల నాయకులు, ప్రముఖ న్యాయ వాదులు, విద్యార్థి నాయకులు, రైతు సంఘాల నాయకులు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన మాట నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి లు అన్నారు. గురువారం తార్నాక డివిజన్ లో డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసు కుంటూ, రైతులకు స్వీట్లు పంచుతూ సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆగస్టు 15లోపు రుణ మాఫీ చేస్తా అని పార్లమెంట్ ఎన్నికల్లో మాటిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి జూలై 18 నే ఇచ్చిన మాట నిలుపుకోవడం అనేది వారి పాలనా దక్షతను, రైతుల పట్ల ఉన్న ప్రేమను చాటుతుందన్నారు. రాష్ట్ర రైతాంగానికి ఒకే దఫానా ప్రతీ కుటుంబానికి 2లక్షల రూపాయలు రుణ మాఫిని చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు.

భారీగా బంగారం చోరీ

- క్లాక్ టవర్ వద్ద ఘటన

నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా బంగారం చోరీ జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మోండా మార్కెట్‌లోని ఓల్డ్ జైల్ ఖానా ఎస్ఎస్ జువెలర్స్ నుండి క్లాక్ టవర్ వైపునకు కిలో బంగారం ఉన్న బ్యాగ్‌తో ద్విచక్ర వాహనంపై దినేష్ అనే వ్యక్తి వెళుతున్నాడు. అయితే క్లాక్ టవర్ సమీపంలో మరో ద్వి చక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని దుండగులు బ్యాగ్‌ను లాక్కెళ్లి పారిపోయారు.ఘటనా స్థలికి చేరుకున్న మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించేందుకు పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

బొల్లారంలో పర్యటించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్

బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గురువారం బొల్లారం ఎనిమిదో వార్డ్‌లో పర్యటించారు. ముందుగా సాయిబాబా మందిరంలో బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బస్తీలో తిరిగి స్థానికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఓం సాయి కాలనీలో రాత్రిపూట పాములు ఇంట్లోకి వస్తున్నాయని, వీధి దీపాలు కొన్ని ప్రాంతాల్లో లేవని ఉన్నవాటిని కూడా మరమ్మతు చేయాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. దాంతో వెంటనే కరెంటు అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంటోన్మెంట్ బోర్డు సీఈవోతో మాట్లాడి సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. సీఈఓ కూడా సానుకూలంగా స్పందించి ఆ సమస్యలపైన వెంటనే చర్యలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ సందర్శన



ఎమ్మెల్యే శ్రీ గణేష్ గురువారం బొల్లారంలోని చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌ను సందర్శించారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. కాసేపు పిల్లలతో సర దాగా గడిపారు .చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌కు తన సహ కారం ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు.

తక్షణమే సమగ్ర కులగణన చేపట్టండి

- పలువురు వక్తల డిమాండ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

తక్షణమే సమగ్ర కులగణన చేసి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచడం, కులగణన విధివిధానాల కోసం సామాజిక శాస్త్రవేత్త ఓయూ రిటైర్డ్ ప్రొ.ఎస్.సింహాద్రి, న్యాయ కోవిధులైన మాజీ న్యాయమూర్తులు జస్టిస్ చంద్రకుమార్,జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవుల నేతృత్వంలో నిపుణుల కమిటీ వేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఇందుకు సంబంధించిన వినతి పత్రాలను విడుదల చేస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తమ డిమాండ్లను పరిగణలోకి తీసుకోవాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సమగ్ర కుల గణన జరిపి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. దీనిపై గత రెండు నెలలుగా బీసీ జనసభ, బీసీ కులాలు, బీసీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించలేదన్నారు.

ఉద్దేశపూర్వకంగానే ఏనాడు కులగణనను పెద్దగా పట్టించుకోలేదనీ కాలయాపన చేస్తూ దీన్ని ఇప్పుడు లీగల్ ఇష్యూలోకి నెట్టివేయాలని చూస్తున్నారాని, మీరే కొంత మంది ప్రయివేట్ వ్యక్తులతో కేసులు వేయించి, ఆలస్యమైతే రాజ్యాంగ సంక్షోభం వస్తుందని చెప్పించి, ఎన్నికలు వెంటనే నిర్వహించాలంటూ కోర్టు ఆదేశాలు వచ్చేలా కుట్రలు చేస్తున్నారని తమకు విశ్వసనీయ సమాచారం ఉందని ఆరోపించారు. సమగ్ర కులగణనను అటకెక్కించి,స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండానే ఎన్నికలకు వెళ్లాలని తమరు పగడ్బందీ వ్యూహంతో వెళుతున్నారని తెలిపారు. మాజీ మంత్రి జానారెడ్డి,సలహాలు తీసుకోవాలని తమరు సెలవిచ్చారని వార్తలు వచ్చాయని.. ఇక్కడే తమరి చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుందన్నారు. ఎందుకంటే గతంలో పంచాయితీరాజ్ మంత్రిగా పని చేసిన జానారెడ్డి, స్థానిక సంస్థలలో బీసీలకు ఉన్న 33 శాతం రిజర్వేషన్ లు, 22 శాతానికి పడిపోవడానికి ప్రధాన కారకుడు అనే ఆరోపణలు ఉన్నాయన్నారు. వెంటనే సమగ్ర కులగణన చేసి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి, అసెంబ్లీలో బిల్లు పెట్టి,కులగణనకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.

కులగణన కోసం బీహార్ రాష్ట్రాన్ని మోడల్‌గా తీసుకుని కులగణన విధివిధానాల కోసం సామాజిక శాస్త్రవేత్త ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొ.ఎస్. సింహాద్రి, న్యాయ కోవిధులైన మాజీ న్యాయ మూర్తులు జస్టిస్ చంద్రకుమార్,జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవుల నేతృత్వంలో నిపుణుల కమిటీ వేయాలనీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ హిందూ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్లు,ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు కరుణాకర్ ముదిరాజ్, అడ్వొకేట్ జేఏసీ అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్, ఎంబీసీ సంఘం జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ,జర్నలిస్టుల ఫోరం ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం జాతీయ సభ్యులు.కొంగర నరహరి,విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య అధ్యక్షుడు కొంపెల్లి రాజు,ఓయూ విద్యార్థి సంఘాల జేఏసీ అధ్యక్షుడు.బొడ్డుపల్లి లింగం,తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు.భారి అశోక్ లు పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవ కేంద్రాలను సద్వినియోగించుకోవాలి

- సీఎం ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో ప్రజాసేవా కేంద్రం ఏర్పాటు
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా పాలన ఆరు గ్యారంటీల్లో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు రాని దరఖాస్తుదారుల డేటా సవరణ(కరెక్షన్) కోసం ప్రజా పాలన సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. గురువారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈ మేరకు కేంద్రాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆరు గార్యంటీల్లోని గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు రానివారు.. ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి డేటా సవరణ చేసుకొని లబ్ది పొందాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజా పాలన సేవ కేంద్రాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. డేటా సవరణ కోసం వెళ్లే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్పీజీ కస్టమర్ ఐడీ, మొబైల్ నెంబర్ తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ వెంకటాచారి, ఈడీఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజూ 10.30 నుంచి 5.00 వరకు..



జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని గురువారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించి మాట్లాడారు. ఈ కేంద్రాలు ప్రతిరోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు. ప్రభుత్వ సెలవు రోజులలో ఈ సేవా కేంద్రాలు అందుబాటులో ఉండవన్నారు. ప్రభుత్వ ఆరు గ్యారెంటీలకు సంబంధించిన డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట అవసరమైన పత్రాల ను తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, ఈడీఎం రజిత, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రాములు, ప్రజా పాలన వార్డ్ అధికారి బిందు, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ ఆఫ్ డిజైన్ ఇన్నోవేషన్‌ను ప్రారంభించిన మహీంద్రా యూనివర్సిటీ



నవతెలంగాణ-బేగంపేట్

మహీంద్రా విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో స్కూల్ ఆఫ్ డిజైన్ ఇన్నోవేషన్‌ను ప్రారంభించింది. పినిన్‌ఫరినా డిజైన్ అకాడమీ, టొరినో, ఇటలీ, షెనోయ్ ఇన్నోవేషన్ స్టూడియో ఐడీసీ ఐఐటీబీతో స్కూల్ ఆఫ్ డిజైన్ ఇన్నోవేషన్ భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. మొదటి అకడమిక్ సెషన్ 15 ఆగస్టు 2024న బ్యాచిలర్స్ ప్రోగ్రామ్ ఇన్ డిజైన్‌తో ప్రారంభమవుతుంది. ఈ మేరకు గురువారం బేగంపేట్‌లోని తాజ్ వివంతలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేడూరి మాట్లాడుతూ, "భారతదేశం తన ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా సాంకేతిక వద్ధి తదుపరి దశ వైపుగా వెళ్తున్న వేళ, కొత్త నైపుణ్యాలు, సామర్థ్యాలు అవసరమయ్యే కొత్త సాంకేతికతలను స్వీకరించడంలో విపరీతమైన వద్ధిని చూస్తున్నాం. విద్యలో శ్రేష్టత, ఆవిష్కరణల వైపు మహీంద్రా విశ్వవిద్యాలయం ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని స్కూల్ ఆఫ్ డిజైన్ సూచిస్తుంది. డిజైన్ అనేది సౌందర్యానికి సంబంధించినది మాత్రమే కాకుండా వాస్తవ-ప్రపంచ సవాళ్లను పరిష్కరించే పరిష్కారాలను రూపొందించడం అని మేము నమ్ముతున్నాము. మా కఠినమైన పాఠ్యాంశాలు, అత్యాధునిక సదుపాయాలు ద్వారా భవిష్యత్తు ఉద్యోగాల కోసం మా విద్యార్థులను సిద్ధం చేయాలనుకుంటున్నాము" అని అన్నారు.

డిజైన్, స్కెచింగ్ పట్ల మక్కువ కలిగిన 10 ప్లస్ 2 విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఎంపికైన అభ్యర్థులను ఇంటర్వ్యూకి పిలుస్తారు. ఈ స్కూల్ మొదటి బ్యాచ్‌కి ప్రతి సంవత్సరం రూ. 1 లక్షకు సమానంగా 25 శాతం ఛాన్సలర్ స్కాలర్‌షిప్‌ను అందించనుంది. మహీంద్రా విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ డిజైన్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక డీన్ ప్రొఫెసర్ బి. కె. చక్రవర్తి మాట్లాడుతూ , " ప్రయోగాత్మక అనుభవాలు, ఫీల్డ్ విజిట్‌లు, క్రాస్-కల్చరల్ డిజైన్ బూట్ క్యాంపుల ద్వారా, సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కోవడానికి అవసరమైన నైపుణ్యాలు, మనస్తత్వాన్ని మా విద్యార్థులలో పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాము" అని అన్నారు.



రాబోయే ఉజ్జయిని మహంకాళి జాతర కోసం త్రికాల మనోజ్ పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ సమక్షంలో జరిగిన పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విశ్వాసం, సాంస్కృతిక వారసత్వం, సాంప్రదాయ విలువల పండుగ బోనాలు అని అభివర్ణించారు. భక్తులందరూ అమ్మవారిని దర్శించి దీవెనలు అందుకోవాలని, పండుగను విజయవంతంచేయాలని కోట నీలిమ తెలిపారు. నవతెలంగాణ-బేగంపేట్

ఆర్ట్స్ కాలేజ్ ఎదుట సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా మునుముందు ప్రజా సంక్షేమంలో ఇచ్చినటువంటి ప్రతి గ్యారెంటీని అమలుపరుస్తారని ఆశిస్తూ గురువారం ఆర్ట్స్ కాలేజ్ ఎదుట సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఓరుగంటి కృష్ణ మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం రైతులకు రుణమాఫీ చేస్తున్నదని.. మాట మీద నిలబడి హరీశ్‌రావు తన పదవికి రాజీనామా చేయాలని, తెలంగాణ ప్రజలకి రైతాంగానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



బోనాలు జాతర పండుగ సమీపిస్తున్న తరుణంలో శ్యామల నగేష్ దంపతులు ప్రత్యేకంగా రూపొందించిన విశేషమైన కుండను కాంగ్రెస్ అమీర్‌పేట్ డివిజన్ సభ్యులు మంగ, నవనీత, శ్రీను, అరవింద్ కూడి, మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించడానికి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో జరగనున్న బోనాల జాతరలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. అమీర్‌పేట్‌లోని ప్రతిభావంతులైన కళాకారుల నుంచి ఈ కుండను పొందడం కేవలం ఉత్సవ చర్య మాత్రమే కాదు, మన సాంస్కృతిక వారసత్వం, మన స్థానిక కళాకారుల నైపుణ్యానికి నిదర్శనమని అన్నారు. నవతెలంగాణ-బేగంపేట్

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
శుక్రవారం | జులై 19, 2024 | www.navatelangana.com

యువకుడి అదృశ్యం



నవతెలంగాణ-బేగంపేట్

ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన తుకారాంగేట్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సబ్ ఇన్స్పెక్టర్ మాన్సింగ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తుకారాంగేట్‌లోని విక్టరోరియా అపార్ట్మెంట్‌లో నివాసముండే సురేష్ లేబర్‌గా పనిచేస్తున్నాడు. సురేష్ ఈనెల 17న ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లి అర్ధరాత్రి వరకు తిరిగి రాలేదు. దాంతో సురేష్ భార్య ఉమామహేశ్వరీ ఆయనకు ఫోన్ చేయగా, ఫోన్ స్విచాఫ్ ఉంది. ఆమె గురువారం తుకారాంగేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. కాగా సురేష్ గతంలో కూడా ఇదే విధంగా పలుమార్లు ఇంటి నుంచి వెళ్లిపోయాడని, అతనిపై తుకారాంగేట్ పోలీసు స్టేషన్‌లో పలు మిస్సింగ్ కేసులు నమోదు అయినట్టు పోలీసులు తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-ఓయూ

ఏకకాలంలో రైతు రుణమాఫీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ గురువారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వలిగొండ నరసింహ మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రుణమాఫీ చేశారని తెలిపారు. మాట మీద నిలబడి ఎమ్మెల్యే హరీశ్‌రావు తన పదవికి రాజీనామా చేయాలని, తెలంగాణ ప్రజలకి రైతాంగానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కాంగ్రెస్ అభిమానులుపేర్ల బాలు, నోముల శేషు, కొమ్మనబోయిన సైదులు యాదవ్, పార్థు, శేఖర్, శంకర్, మీసాల రవి, ప్రవీణ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్
- ఉమ్మడి దేవాలయాల కమిటీలకు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆషాఢమాస బోనాల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని , సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో, భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హైదరాబాద్ కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఆషాఢమాస బోనాల దశాబ్ది ఉత్సవాలకు ఉమ్మడి దేవాలయాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసం తోషాలతో ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆలోచనలతో దేవాలయ కమిటీల సహకారం కోరుతున్నామని తెలిపారు. ఇప్పటి వరకు బోనాల ఉత్సవాలు సాఫీగా కొనసాగుతున్నాయని, 21న ఉజ్జ యిని మహంకాళి బోనాలు, 28న లాల్‌దర్వాజా సింహవాహిని బోనాలు, రంగం , భవిష్యవాణి, ఏనుగు ద్వారా అంబారీ ఊరేగింపు కార్యక్రమాలు సజావుగా జరగాలని ఆకాంక్షిస్తు న్నానని చెప్పారు. గతేడాది కంటే ఈసారి దేవాలయాలకు 10 శాతం అదనంగా నిధులు కేటాయిస్తూ చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. 24 నియోజకవర్గాల్లో చెక్కుల పంపిణీ పూర్తయిందని, కార్వాన్ ఒకటి మిగిలి ఉందన్నారు. నియోజకవర్గాల వారీగా చెక్కుల పంపిణీ జరిగిందనీ, కష్టపడిన అధికారులందరికి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ వెంకటా చారి, దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ బాలాజీ, రామకృష్ణ దేవాలయాల కమిటీ చైర్మెన్‌లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలోని ఖైరతాబాద్ మండలంలోని జీహెచ్ఎస్, జీపీఎస్ శ్రీరాంనగర్ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పీఆర్టీయూ టీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బి.మధుసూదన్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం కాంతయ్య, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం వీరకుమారి, మండల ప్రధానకార్యదర్శి చంద్రరావ్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీదేవి, ఉపాధ్యక్షురాలు దుర్గా దేవి, కార్యదర్శి నాగమణి, రాముడు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ బూతుపురాణం ...

- లారీ డ్రైవర్ పట్ల అసభ్య ప్రవర్తన
- వీడియో వైరల్ కావడంతో సదరు ఎస్ఐ పై బదిలీ వేటు

నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్సై అత్యుత్సాహం చూపించాడు. ఓ లారీ డ్రైవర్ ను పట్టుకొని కొట్టడమే కాకుండా బూతులు తిట్టాడు. అందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో సదరు ఎస్సై పై బదిలీ వేటు పడింది. వివరాల్లోకెళ్తే.. దుండిగల్ మునిసిపల్ పరిధిలో గండి మైసమ్మ నుండి నర్సాపూర్ వెళ్ళే దారిలో ట్రాఫిక్ ఎస్ఐ యాదగిరి తన విధుల్లో భాగంగా వాహనాల నియంత్రణతోపాటు, చెకింగ్ వంటి విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డుపై ఓ లారీ ఆగి ఉండగా డ్రైవర్ ను ఎస్సై యాదగిరి పట్టుకున్నాడు. అయితే లారీ సాంకేతిక సమస్యతో ఆగిపోయిందని కావాలని పెట్టలేదని డ్రైవర్ చెబుతున్నా ఎస్సై వినలదు. డ్రైవర్‌ను అసభ్య పదజాలంతో తిట్టడం, కొట్టడం చేశాడు. రాయలేని భాషలో డ్రైవర్‌పై బూతు పురాణం అందుకున్నాడు. లారీ డ్రైవర్ తల్లిని, భార్యని, తిట్టడం, ఏకంగా చేయి చేసుకున్నాడు. ఎవరో దీన్ని వీడియో తీసి ట్విట్టర్ లా పోస్ట్ చేయగా వైరలైంది.



దాంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ దీనిపై స్పందించారు. ఈ మధ్యకాలంలో ప్రజలతో పోలీసులు ప్రవర్తిస్తున్న తీరు అనేకసార్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పదుల సంఖ్యలో సోషల్ మీడియాలో వీడియోలు వస్తున్నా పోలీసులు స్పందించడం లేదన్నారు. ప్రజలతో వ్యవహరించే విషయంలో పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. దాంతో తెలంగాణ పోలీసులు స్పందించారు. ఎస్ఐ యాదగిరిపై బదిలీ వేటు వేశారు. ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ప్రజలకు నిరంతరం సేవ చేయడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.



హైదరాబాద్‌లో గురువారం పలు చోట్ల వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, యూసఫ్ గూడ్, పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్ పల్లి, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫిల్మ్‌నగర్, ఖైరతాబాద్, లక్డీకపూల్, ఎల్బీనగర్, ఉప్పల్, నాగోల్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. దాంతో ట్రాఫిక్ జామ్ అయ్యి వాహనదారులు ఇబ్బంది పడ్డారు.



'దౌర్జన్యం చేస్తున్న మాజీ కార్పొరేటర్'

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఆర్య సమాజ్ కోసం పాటుపడుతూ గత 70 సంవత్సరాలుగా ఆర్య సమాజ్‌కు చెందిన స్థలంలో తాము అద్దెకు ఉంటున్నామని తమను ఇప్పటికిప్పుడు వెళ్లిపోవాలని ఓ మాజీ కార్పొరేటర్ తమపై దౌర్జన్యం చేస్తున్నాడని, అతనిపై ప్రభుత్వం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. గురువారం కోఠిలోని దేవి దిన్బాగ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బాధితులు గాయత్రి ఆర్య, బన్సీలాల్, అశోక్ అహుజా, రాకేష్ శర్మ, నిధి పాండే, రిద్విజ్ రెడ్డిలు మాట్లాడారు. ఆర్య సమాజ్ కోసం పాటుపడుతూ గత 70 ఏండ్లుగా తమ తాత ముత్తాతల హయాం నుండి సుల్తాన్ బజార్‌లోని దేవీధిన్ బాగులో నివాసం ఉంటున్నామని తెలిపారు. గత 60 సంవత్సరాలుగా రూ.20ల అద్దెతో ఉంటూ ఆర్య సమాజ్‌కు అద్దెలు కడుతూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అయితే సుల్తాన్ బజార్ మాజీ కార్పొరేటర్ రామచందర్ రాజు తన అనుచరులతో కలిసి తాము నివసిస్తున్న ఇండ్లను దౌర్జన్యంగా కూల్చివేశాడని వారు ఆరోపించారు. దీనికి తోడు జీహెచ్ఎంసీ అధికారులను సైతం తీసుకువచ్చి దౌర్జన్యానికి పాల్పడ్డాడని ఈ విషయం సుల్తాన్ బజార్ పోలీసుల దృష్టికి వెళ్లడంతోఅధికారులను అడ్డుకొని తగిన పత్రాలతో రావాలని సూచించడంతో వారు వెనిదురగారని తెలిపారు. ఈ విషయమై తాము సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎంతో బలిష్టంగా ఉన్న తమ ఇండ్లు కూలిపోతాయని అధికారులకు రాంచందర్ రాజు తప్పు తోవ పట్టించి తాము లేని సమయంలో నోటీసులు అంటించి ఆ తర్వాత తీసివేసి తమ ఇండ్లను కూల్చేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ఈ విషయమై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్టు తెలిపారు. న్యాయస్థానం తమకు ఈ నెల 26వ తేదీ వరకు స్టే ఆర్డర్ ఇచ్చిందని స్టే ఉన్న సమయంలో తాము నివసిస్తున్న ఇండ్లను ఎలా కులగొడతారని వారు ప్రశ్నించారు. ఎన్నో ఏండ్లుగా నివసిస్తున్న స్థలాన్ని ఇప్పటికిప్పుడు ఖాళీ చేయమంటే ఎక్కడికి వెళ్లాలని వారు ప్రశ్నించారు. తమ 13 కుటుంబాలు రోడ్డు పాలు అయ్యే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై రేవంత్ రెడ్డి సర్కార్, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తమకున్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆత్మహత్యలే శరణ్యమని వారు వాపోయారు. ఈ విషయమై మాజీ కార్పొరేటర్ రామచందర్ రాజును వివరణ కోరగా తాము నిబంధనలను అనుసరించి ముందుకు పోతున్నామన్నారు. తాము యజమానులుగా ఇక్కడ ఓ వేద పాఠశాల నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.



ఓయూలో రైతు రుణమాఫీ సంబరాలు

నవతెలంగాణ-ఓయూ

రైతు రుణమాఫీ అమలు సందర్భంగా ఓయూ జేఏసీ చైర్మెన్ బాలకృష్ణ నేత ఆధ్వర్యంలో గురువారం ఆర్ట్స్ కళాశాల ఎదుట మిఠాయిలు పంచుతు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్ర వ్యవసాయ చరిత్రలో లిఖించాల్సిన రోజు ఈ రోజు అని అన్నారు. ఆగస్టు 15 లోపు ఇచ్చిన హామీనీ అమలు చేయాలని మంత్రిమండలిలో ఆమోదం తెలుపుతూ విధివిధానాలు ఖరారు చేయడం లక్షల మంది రైతుల కండ్లల్లో ఆనందం కలిగించే విషయమన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతు రుణమాఫీ చెయ్యక అప్పుల ఊబిలో కురుకపోయి ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. మళ్ళీ ఆ చీకటి రోజులు రాకుండా ప్రజా ప్రభుత్వంలో ఏక కాలంలో రైతు రుణమాఫీ పథకం అమలు చేయడం చారిత్రక నిర్ణయం అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయుడు, రాపోలు వాసు, సాయిప్రకాష్, వీరబాబు పాల్గొన్నారు.

TO WHOMSOEVER IT MAY CONCERN

My client **Sri.Chellaboina Shiva Kumar, S/o.Sri.Chellaboina Manga** Rao, had purchased Plot No.1592, ad measuring 160.00 sq.yards in Sy. Nos. 388, 407 & 408, situate at Weaver's Colony, Bhavana Nagar, Dammaiguda Village & GP, Kapra Mandal, Medchal-Malkajgiri District vide Sale Deed bearing document No.5213/2021 regd. in SRO, Keesara and he had lost the 6 th page and 7 th page of the original link document bearing No. 4612/2015 and now he had applied for housing loan with SBI. Those who had found the same may approach the undersigned **within 7 days** from the date of publication of this notice else, it will be treated as lost and he would proceed with the bank for loan.

CH. SATISH
Advocate
RD No. 5K, Krishna Nagar, Moula-Ali, Hyderabad.
+91 91775 77267

IN THE COURT OF THE SJFM (EXCISE) CUM V ADDL JUNIOR CIVIL JUDGE, V METROPOLITAN MAGISTRATE, R.R.DIST. AT: L.B. NAGAR.
O.S.NO.172 OF 2023

Between:-
Merugu Sravan Kumar, ...Plaintiff.
AND
Nimmala Kumar Raju. ...Defendant.

Nimmala Kumar Raju, S/o. N.Srisailam, Age: 34yrs, Occ: Pvt Job, H.No.10-04-80/D/1/560, ACS Nagar, Addagutta, East Marredpally , Secunderabad. (Defendant)

Whereas the Plaintiff filed the above Suit against you for recovery of a sum of Rs.2,05,800/-The above Suit is posted **to 6.08.2024.** for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with your defense if any **At 10-30 A.M.** on the above said date before the Hon'ble, Court, failing which the Suit will be heard And determined exparte.

(BY ORDER OF THE HON'BLE, COURT)
K. MADHAVA REDDY
ADVOCATE
Plot No. 3, Above Union Bank of India B.N. Reddy Nagar Vanasthalipuram, Hyderabad-70
9948334249, 9440434249

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S.No.3148 of 2024

Between:-
Gopalapuram varalaxmi and 4 others. ...Plaintiffs.
AND
The Mandal Revenue Officer Asifnagar Mandal, Hyd., and a nother. ...Defendants.

NOTICE

To:
ALL CONCERNED.
The above named plaintiffs have filed the above case against the defendants for seeking relief of Declaration to declare them as legal heirs of deceased GOPALAPURAMVENKATESHWARLU who expired on 04-05-2005, and the said case stands posted to 08-08-2024 for your appearance **on 8-8-2024 at about 10:30 AM** before this Hon'ble Court, failing which the matter will be decided in your absence.

// BY ORDER OF THE HON ELE COURT //
M/s A. MANIK PRABHU GOUD RANI ANANTHALAXMI, Advocates.
Off: 18-6-636, Laldarwaza, Hyderabad-T.S.
Cell No:9391350841

-IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM CHIEFF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
M.V.OP. NO.534 OF 2024

Between:
Bandaru Rama Devi and Others. ...Petitioner
And
M/s.Snigdha Infra ,Rep By Madhavi Ravavarapu and Others. ...Respondents

To,
1. M/s.Snigdha Infra Rep by Madhavi Ravvarapu ,Occ:Owner Of The Car bearing No.TS-08-HM-6979,Plot No.63,FN-501,BSS Infra Nizampet Village ,Medchel ,T S R1

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case **on 6-8-2024.at 10.30 am** for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s.Sri Manidi Srinivas, Advocate
Flat no.203,R.K Residency, Medipally,Uppal,Hyderbad.

IN THE COURT OF THE HON'BLE I ADDL DISTRICT AND SESSIONS JUDGE CUM ADDL FAMILY COURT MEDCHAL MALKAJGIRI DISTRICT. AT : MALKAJGIRI
O.S. NO. 108 OF 2024

BETWEEN:
Smt.Nandini Vaidya .....Plaintiff
AND
1.The Tahsildar,M.R.O. Malkajgiri, Medchal Malkajgiri District, Telangana State And Others
2. All Concerned .....Defendants

To
All Concerned.

Please take Notice that the above named Plaintiff filed above Suit for Declaration of Declaring her as the Legal Successor/Legal Heir of Deceased Sri.Chetan Vaidya Manohar for his Suit Suchedule Properities those are Property No. 1 i.e.,Flat No. G-1, on ground floor, Municipal No.33-142/3/G1, (PTIN No. 1170813297) having its Plinth Area 800 Sft, Land Admeasuring 30.00 Sq.yards or 25.08 Sq. Meters, out of 300 Sq.yards. Property No.2 i.e.,Flat No. 203, on Second Floor, having its plinth Area 900 Sft., including common Area, Land admeasuring 40 Sq.yards or 33.44 Sq.meters, out of 300 Sq.Yards. Property No.3 i.e., Flat No. G-3, Municipal No. 33-142/3/G3, on Ground Floor, having its total plinth Area 250Sq.Feet., Land Admeasuring 10.00 Sq.yards or 8.30 Sq.meters, out of 300 Sq.yards. Property No.4 i.e., Flat No. 101, on First Floor, having its plinth Area 760 Sft., including common Area Land Admeasuring 35 Sq.yards or 29.26 Sq.meters, out of 300 Sq.yards. Property No. 5 i.e., Unit No. G-2, Municipal No. 33-90/F G2, in ground Floor, having its plinth Area 800 Sft Land Admeasuring 35.0 Sq.yards or 29.26 Sq.meters, out of 300 Sq.yards.
All the properties are in the Building known as "GRACE RESIDENCY", on plat No. 70, in Survey No. 211, Situated at OFFICERS COLONY, Shakti Nagar Colony, Ammuguda, Under Block No. 33, Malkajgiri Village, Under GHMC of Malkajgiri Circle and Mandal, Medchal Malkajgiri District. The said case stands posted to 16-10-2024 for objections if any from all concerned. Therefore, make it to be convenient to present at 10.30 A.M. on 16-10-2024 before the Hon'ble I Addl District and Sessions Judge Cum Addl Family Court, Medchal Malkajgiri District, at Malkajgiri with your objections or claims if any. Failing which the matter will be heard and decided in your absence as per the material available on record. Hence this Notice.

(BY ORDER OF THE COURT)
SUMAN MANUKONDA
Advocates & Associates
Plot.No.37, Durga vihar colony,Tirumalagiri, Secunderabad-15
Cell: 8074000406

IN THE COURT OF THE HON'BLE XITH JUNIOR CIVIL JUDGE AT: SECUNDERABAD .
O.S.NO.497 OF 2024

Between:
1) Rajendra Togari S/o Late T.Venkataiah ,Age: 70yrs,, R/o Hno:12-11-1254/A,Flat No:202 Boudha Nagar,Opp Kanka Durga Temple, Warasiguda, Secunderabad.
2)Smt.Rayala Padmavathi D/o Late Togari Venkataiah@Togari Padma D/o T.Venkataiah@ Smt.Rayala Padma W/o Rayala Madhu Kumar,,Age: 44 yrs, R/o ,Hno:49-W1/1/D, BapuNagar, Chintal,Quthbullapur,Beside Shivalayam,Secunderabad. ...PLAINTIFFS
And
1)MRO,Musheerabad, Hyderabad
2) All concerned ...Defendants

To,
All Concerned
Please take notice that the above suit filed by the plaintiffs against all concern and MRO Musheerabad , Hyderabad to declare the status of the plaintiffs as legal heirs of deceased Late T0GARI VENKATAIAH AND TOGARI BUCHAMMA the above said court, as per the court order the plaintiffs issued the notice to all concern through publication in Nava Telangana local daily news paper to concern person/ persons for your appearance **on 09-08-2024 at 10-30 A.M.** before the above said court. Please make it convenient and attend on said date either in person or through an advocate; otherwise, the matter will be decided in your absence as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
C.RAMA KUMARI, ADVOCATE, HYDERABAD

FROM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE: CCC AT HYDERABAD
OS.NO.1566 OF 2024

BETWEEN :-
Smt. Chandrakant & Anr. ...Plaintiffs
AND
Dungarmal @ Mahesh Kumar Agarwal & Ors. ... Defendants

To,
1. Smt. Vijayalakshmi, W/o. Late Devdutt Agarwal, Aged 69 Years, Occ: Household, R/o. 21-3-364, Petlaburg, Hyderabad. (Defendant No.4)
2. Mr. S Nitin Kumar, S/o Late Devdutt Agarwal, Aged 42 years, occ: Business, R/o. 21-3-364, Petlaburg, Hyderabad. (Defendant No.5)

Whereas the Plaintiffs have instituted a suit for perpetual injunction in O.S.No.1566/2024 on the file of Hon'ble VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, at HYDERABAD. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such question on the **24th day of July, 2024** at 10-30 A.M. clock.

Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence.

//BY ORDER OF COURT//
M/s. DMA ADVOCATES,
DAMODAR MUNDRA,
DINESH K GILDA,
G. VENKATESH,
SHREYA MUNDRA,
DIVYA MUNDRA,
RIDHI RANKA,
NITHIN D.
ADVOCATES
#102, II Floor, KGN Plaza, Street No.8, Himayatnagar,Hyderabad
Cell No. +91 98480 46501

IN THE COURT OF THE HON' BLE SENIOR CIVIL JUDGE AT KAMAREDDY
O.S.No. 85 of 2022
(Old O.S.No. 55 of 2015)

Between:-
Kola Raja Goud **...Petitioner/Plaintiff**
And
Kolala Manohar & others **...Respondents/Defendants**

To Defendant No.10.
Bejjanki Sai Krishna S/o Gajasimha Rao, aged 30 years, Occ: Business, R/o Flat No.106, Arihant Ashray, Shamlal Building, Begumpet, Secunderabad.

Take notice that in the above case the plaintiff filed suit before the court and you are made as respondent/defendant No.10, since you are the purchaser of the above suit schedule property in above case.

That several times summons /notices were sent to you and the same were returned un-served.

That the above case was stands posted on **19.08.2024** for your appearance and you are hereby informed to appear on the above date at **10:30 AM** either personally or through an Advocate, failing which the matter will be heard and decided in ex-parte.

// BY THE ORDER OF THE COURT //
Sd/-
G. JAGANNATHAM
CHINTHALA GOPI
K. LATHA
Advocates, Kamareddy.
Cell No: 9440090190.

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE-CUM XIII ADDITTIONAL METROPOLITAN MAGISTRATE: RANGA REDDY DISTRICT: AT: RAJENDRANAGAR
I.A.No.112 OF 2023
IN
O.S.No.113 OF 2023

Between:
Yelugani Ramu Goud & Others ...Petitioners/Plaintiffs
And
Nandkishore Agarwal &Others ...Respondents/Defendants

To,
1.Smt.Varsha Agrawal, W/o. Sri. Nand Kishor Agarwal, Aged: about 45Yrs, Occ: Household, R/o.15-1-470, Feelkhana, Hyd-500012.
2.Smt.Ramdulari Bai W/o. Sri. Shankarlala Agarwal, Aged: about 74Yrs, Occ: Household, R/o.15-1-470, Feelkhana, Hyd-500012.
3.Smt.Rekha Agarwal, W/o.Rajesh Agarwal, Aged:48 Yrs, Occ: House wife, R/o.15-1-470, Feelkhana, Hyderabad-500012.
4.Smt.Sunita Agarwal W/o.Mahesh Agarwal, Aged:about 58 Yrs, Occ: Household, R/o.15-1-470, Feelkhana, Hyderabad-500012.
...Respondent No.2 to 5 /Defendants No.2 to 5

Whereas the above named petitioners/plaintiffs herein filed an application I.A.No.112 of 2023 In OS.No.113 of 2023 to this Hon'ble Court under order XXXIX Rule-1&2 of CPC to grant temporary injunction restrain the respondents/ defendants from interfering into the peaceful possession of the petitioners/plaintiffs in respect of the suit schedule property.

You are hereby wanted to appear in this court in person or by a pleader duly instructed **on the 18 th day of August, 2024 at 10-30 o' clock** in the forenoon to show cause of against the application failing which, the said applications will be heard and determined exparte.

GIVEN under the hand and seal of this court this 02 nd of May, 2024

//BY ORDER OF THE COURT//
S.RAGHAVENDER REDDY
Advocate
Office At: # 3-6-305/A, Avanthi nagar Colony Basheerbagh, Hyderabad-500 029
P.No.9948797639.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTA AT: HYDERABAD
O.S.No.2809 of 2019

Between:
Canara Bank, Afzalgunj Branch, Hyderabad ...Petitioner/Plaintiff
And
Sri.K.Ramesh and another ...Respondents/Defendants

To
1.Sri.K.Ramesh s/o Late K.Hanu maiah, aged about 61 yrs, Occ: Business, R/o.H.No.15-9-197, Maharaj Gunj, Gowliguda, Hyderabad. PH NO: 9346814910.
2.Sri.K.Abhishek s/o K.Ramesh, aged about 37 yrs, Occ: Senior Executive, R/o H.No.15-9-197, Maharaj Gunj, Gowliguda, Hyderabad. PH NO: 9246387009.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.78,396/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person **on the 31 July, 2024, at 10.30 am**. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1, Plot.No.2/P, Road.no.4, S.R.L.Colony, kothapet, Hyderabad
Cell:9849264568

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE-CUM XIII ADDITTIONAL METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT: AT: RAJENDRANAGAR
O.S.No.113 OF 2023

Between:
Yelugani Ramu Goud &Others ...Plaintiffs
And
Nandkishore Agarwal &Others ...Defendants

To,
1.Smt.Varsha Agrawal, W/o. Sri. Nand Kishor Agarwal, Aged: about 45Yrs, Occ:Household, R/o.15-1-470, Feelkhana, Hyde-500012.
2.Smt.Ramdulari Bai W/o.Sri. Shankarlala Agarwal, Aged: about 74Yrs, Occ:Household,R/o.15-1-470, Feelkhana, Hyd-500012.
3.Smt.Rekha Agarwal, W/o.Rajesh Agarwal, Aged:48 Yrs, Occ: House wife, R/o.15-1-470, Feelkhana, Hyderabad-500012.
4.Smt.Sunita Agarwal W/o.Mahesh Agarwal, Aged:about 58 Yrs, Occ: Household, R/o.15-1-470, Feelkhana, Hyderabad-500012.
...Defendants

Whereas, the above named plaintiffs has instituted the suit against you for Perpetual Injunction. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions o**n the 18 th day of August, 2024 at 10-30 O' clock** in the forenoon to answer the claim and further you are hereby to file within (30) days of Service of this Summon a written statement of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense.

TAKE notice that in default of your appearance and to file your written statement within (30) days the suit will be heard and determined in your absence. GIVEN under the hand and seal of this court this 02 th day of May, 2024.

//BY ORDER OF THE COURT//
S.RAGHAVENDER REDDY
Advocate
Office At: # 3-6-305/A, Avanthi nagar Colony Basheerbagh, Hyderabad-500 029
P.No.9948797639.

TO WHOMSOEVER IT MAY CONCERN
PUBLICATION

It is hereby informed that the Hon'ble XII Addl.District & Sessions Judge cum XII Addl.MS), L.B.Nagar has posted the case in Crl. Appeal No.854/2019 on 03-07-201&for the appearance of defacto complainant ie., Subhas Kapoor, S/o. Bankat Prasad shall appear before the court **on 05-08-2024 at about 10.00 Am.,** personally or through your Advocate. Otherwise the matter will be decided in your absence.

E. VENU NATH
ADVOCATE
86-3-714, Chital Beli istabad, Hyderabad Ph: 90055 57983.

BEFORE THE H'BLE STATE CONSUMER DISPUTES REDRESSEL COMMISSION ERUVAKA BUILDING. KHAIRATA BAD.HYDERABAD TS.
CASE NO :F.A/30/2024

BETWEEN:
C.V.Shyamala , W/ol,Srinivasulu ...APPELLANT
VS
M/s. SBI Life Insurance Co Ltd.., Rep by Its : The 1. Regional Director, 2.The Br, Manager 3.The Insurance Advisor Mrs.Prabhavati . ...Opposite Parties .

Pl be informed that the above Appellant has filed the Case in above Consumer Corp.vide No.A/30/2024 with Next hearing on 25/07/2024 against the Opposite Parties. Further note that this is pending adjudication before the H'ble State Commission vide Order Dt.06.06.2024 has Orderd Paper Publication against Opp.Party No.3.i.eMrs,Prabhavati SBI Life Insurance Adviser.
Therefore the all Opp.parties and No.3 also i.e Mrs, Prabhavati Insurance Advisor SBI Life to be Present before the above mentioned Commission **on 25/07/2024 at 10.30.A.M.** Failing which the above Case would be heared in your absence.

Sd/-
SOWRAB ADWANT,
ADVOCATE
AS Rao Nagar, Hyderabad.
Cell:9346246146

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT:: L.B NAGAR
O.S.NO. 420 OF 2024

BETWEEN
Donkena Sukanya And others ...Plaintiffs
AND
The Tahsildar, Abdullapurmet Mandal And All Concern ...Defendants

TO
ALL CONCERNED
Take notice that the plaintiffs had filed the above suit for Declaration to declare the plaintiffs as legal hairs of Late Donkena Bala Raju and successor of the suit schedule property and the suit stands posted to 23.07.2024. if any person or persons having any objections or claims, they have may appear before the above Court **on 23.07.2024 at about 10:30 am** either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record

SUIT SCHEDULE 'A' PROPERTY
All that the piece and parcel of Open Land bearing plot No.241, in Survey No.181, Admeasuring 306 Sq.Yds, or 255.84 Sq.Mtrs., Situated at Batasingaram Village, Hayathnagar Mandal present Abdullapurmet Mandal, Ranga Reddy District, Under SRO. Pedda Amberpet and Bounded by: NORTH : Plot No.242. SOUTH: 30' Wide Road. EAST:PlotNo.245.WEST: Neighbors Land.

SUIT SCHEDULE 'B' PROPERTY
All that the piece and parcel of Open Land bearing plot No.242, in Survey No.181, Admeasuring 277 Sq.Yds, or 231.59 Sq.Mtrs., Situated at Batasingaram Village, Hayathnagar Mandal present Abdullapurmet Mandal, Ranga Reddy District, Under SRO. Pedda Amberpet and Bounded by:NORTH :30' Wide Road.SOUTH : Plot No. 241. EAST : Plot No. 246.WEST : Neighbors Land.

SUIT SCHEDULE 'C' PROPERTY
All that the piece and parcel of Open Land bearing plot No.246, in Survey No.181, Admeasuring 202 Sq.Yds, or 168.88 Sq.Mtrs., Situated at Batasingaram Village, Hayathnagar Mandal present Abdullapurmet Mandal, Ranga Reddy District, Under SRO. Pedda Amberpet and Bounded by: NORTH:Plot No. 246.SOUTH : 30' Wide Road.EAST : Plot No.151. WEST: Plot No. 241.

SUIT SCHEDULE 'D' PROPERTY
All that the piece and parcel of Open Land bearing plot No.245, in Survey No.181, Admeasuring 202 Sq.Yds, or 168.88 Sq.Mtrs., Situated at Batasingaram Village, Hayathnagar Mandal present Abdullapurmet Mandal, Ranga Reddy District, Under SRO. Pedda Amberpet and Bounded by: NORTH: 30' Wide Road.SOUTH : Plot No.245. EAST: Plot No.71. WEST : Plot No. 242.

(By order of the Court)
Sd/-
D.Sreedhar,
Advocate
Flat No.103, Sri Vishnu Sai Nilayam, Sriramahills Colony, Mansurabad, Saroornagar, R.R. Disrict. Cell:9000003713.
Counsel for the plaintiffs.

సీఐ రాంబాబుకు సన్మానం



నవతెలంగాణ-ముషీరాబాద్
ముషీరాబాద్ పోలీసు స్టేషన్ సీఐగా రాంబాబు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం మైనారిటీ నాయకులు మహ్మద్ ఫారూఖ్, రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎం.ఎ. వాహెద్ అలీ, మహ్మద్ అబ్దుల్లా ఫారూఖ్ తదితరులు సీఐ రాంబాబు ను కలిసి ఘనంగా సన్మానించారు.

కొత్త క్రిమినల్ చట్టాలతో బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం

- ఎంపీజే అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్

నవతెలంగాణ-ధూల్‌పేట్
కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్తగా తీసుకువచ్చిన క్రిమినల్ చట్టాలతో బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశముందని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అభిప్రాయపడ్డారు. పురానీ హవేలీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..2024 లోక్సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలను కుట్రపూరితంగా సస్పెండ్ చేసి హడావిడిగా క్రిమినల్ చట్టాలకు సంబంధించిన మూడు బిల్లులను ప్రవేశపెట్టిందన్నారు. ఆ చట్టాలు ప్రస్తుతం అమలులోకి వచ్చాయన్నారు. ఈ చట్టాలతో బలహీన వర్గాలు, ముఖ్యంగా మైనార్టీలకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం దేశంలో కారాగారాలలో ఏండ్ల తరబడి మగ్గుతున్న వారిలో అత్యధిక మంది నిరుపేదలు, పీడితులు, కార్మికులేనన్నారు. ప్రభుత్వం ఈ కొత్త చట్టాలపై పునః పరిశీలన చేసి, సముచితమైన సవరణలతో వాటిని తిరిగి పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్
గోషామహల్ నియోజకవర్గం గన్ ఫౌండ్రీ డివిజన్‌లో సీఎం రేవంత్ రెడ్డి తలపెట్టిన రైతు రుణమాఫీ పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ గన్ ఫౌండ్రీ డివిజన్ ప్రెసిడెంట్ చంద్రమోహన్ యాదవ్, ఆర్‌పి వినోద్ కుమార్, రవీందర్ చారి, పద్మ, ఈశ్వర్, కరుణాకర్ పాల్గొన్నారు.

ఉజ్జయిని మహంకాళి ఆలయానికి బంగారు బోనం



నవతెలంగాణ-ధూల్‌పేట్-చాంద్రాయణగుట్ట
సప్తమాతృకులకు సప్త బంగారు బోనం కార్యక్రమంలో భాగంగా భాగ్య నగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ చైర్మెన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలో గురువారం సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బంగారు బోనం, పట్టు వస్త్రాలు వడిబియ్యం సమర్పించారు. మీరాలం మండి శ్రీ మహాకాళేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సికింద్రాబాద్‌కు బయలుదేరివెళ్లారు. సికింద్రాబాద్‌లో నార్త్ జోన్ డీసీపీ లక్ష్మి పరిమళ, మహాకాళి పీఎస్ ఇన్‌స్పెక్టర్ పరశురాం తదితరులు బంగారు బోనం ఊరేగింపుకు ఘనంగా స్వాగతం పలికారు.

ప్రమాదకరంగా ప్రధాన రహదారులు

- భారీ గుంతలతో వాహనదారుల ఇక్కట్లు



నవతెలంగాణ-ముషీరాబాద్
ముషీరాబాద్ నియోజకవర్గంలో ప్రధాన రహదారులు ప్రమాదకరంగా మారాయి. ఎక్కడ చూసినా భారీ స్థాయిలో గుంతలు ఏర్పడి వాహనదా రులకు ప్రాణ సంకటంగా తయారయ్యా యి. నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ స్టీల్ బ్రిడ్జి సాయి వాణి ఆస్పత్రి ఎదురుగా గల ప్రధాన రహదారిపై భారీ స్థాయిలో గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ వాహనాలు గుంతలలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు జీహెచ్‌ఎంసీ వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కనీసం స్పందించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రధాన రహదారులపై మరమ్మత్తు పనులు చేపట్టి గుంతలను పూడ్చి వాహన దారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరారు.

రుణమాఫీ చేయడం హర్షనీయం

అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ రైతుబిడ్డగా రూ.31 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేయడం అభినందనీయమని అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ప్రజా ప్రయోజనాలకు కాంగ్రెస్ పనిచేస్తుంది

- సెంట్రల్ డీసీసీ ప్రధాన కార్యదర్శి పరమేశ్వరి సింగ్



నవతెలంగాణ-ధూల్‌పేట్
కాంగ్రెస్ ప్రజా ప్రయోజనాల కోసం పని చేస్తుందని సెంట్రల్ డీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్ అన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా మంగళ్‌హాట్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ నుండి ఇది రైతులకు చారిత్రాత్మక ఘట్టమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. తెలంగాణ రైతు కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారన్నారు. ప్రజల కోసం పనిచేసే పార్టీ, గత ఏడు నెలల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన వాగ్దానాలన్నీ నెరవేర్చి రానున్న కాలంలో మరెన్నో వాగ్దానాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం పరిచారు. రాష్ట్ర ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని, అందుకను గుణంగా పనిచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-ధూల్‌పేట్
గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోయి గూడ కమాన్ సమీపంలోని శ్రీరామ ల్యామినేట్స్ ఎదురుగా ఉన్న ఫుట్ పాత్‌లో అపస్మారక స్థితిలో ఉన్నాడు. ఆ ప్రాంతం గుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నా పోలీసులు వెళ్లి పరిశీలించగా మృతి చెంది ఉన్నాడు. సుమారు 35 నుండి 40 ఏండ్ల వయస్సు ఉంటుంది. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రుణమాఫీ హర్షనీయం



నవతెలంగాణ-అంబర్‌పేట
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీలో భాగంగా రూ. లక్ష మాఫీకి చర్యలు తీసుకోవడంపై కాంగ్రెస్ నాయకులు ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోలు పునూరి కృష్ణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 ఏండ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి.. మొదటి విడతగా రూ. లక్షలోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోశ్రీమన్ గిరి, ఏనుగంటి దిలీప్, నాయకులు పాల్గొన్నారు .

ఆ పార్కులను థీమ్ పార్కులుగా అభివృద్ధి చేయాలి



- టెండర్ల ప్రక్రియ వేగవంతం చేయాలి
- జూబ్లీహిల్స్ సర్కిల్‌లో పర్యటించిన కమీషనర్ ఆమ్రపాలి కాట

నవతెలంగాణ-సిటీబ్యూరో
జూబ్లీహిల్స్ సర్కిల్ పరిధిలో చేపట్టిన వివిధ సివిల్ వర్క్స్ టెండర్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. గురువారం జూబ్లీహిల్స్ సర్కిల్‌లో కమిషనర్ పర్యటించి లోటస్ పాండ్, పాత్ వే, మంగోలియా బేకరీ వద్ద గల పార్క్, తదితరాలను పరిశీలించి ఆయా అధికారులకు పలు సూచనలు చేశారు. లోటస్ పాండ్‌లోని సివరేజ్ కనెక్షను తొలగించాలని, నాలాలలో స్ట్రామ్ వాటర్, ఫ్లోటింగ్ మెటీరియల్ రాకుండా మెష్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. డ్యామేజ్ అయిన పాత్ వే లకు వెంటనే రిపేర్లు చేయాలని సూచించారు. మంగోలియా బేకరీ వద్ద నుండి రోడ్ నెంబర్ 44- 45 వరకు రోడ్డు, సీవరేజి పనులు చేపట్టడానికి సంబంధించిన సివిల్ వర్క్ టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మంగోలియా బేకరీ వద్ద గల పార్కులో సీవరేజి నీరు నిలుస్తున్నాయని, శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

అంతేకాకుండా అట్టి స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయో లేదో పరిశీలించాలన్నారు. హైటెన్షన్ వైర్లు దిగువన గల అన్ని పార్కులను థీమ్ పార్కులుగా అభివద్ధి చేయడానికి చర్యలు చేపట్టాలని యూబీడీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, ఈఈ విజయ కుమార్, డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, వాటర్ వర్క్స్, స్పోర్ట్స్, శానిటేషన్, ఇంజనీరింగ్, మెడికల్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దోమల హాట్ స్పాట్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టండి

నగరంలో దోమలు ఉత్పత్తి అయ్యే హాట్ స్పాట్‌లను గుర్తించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ జోనల్ కమిషనర్‌లు, అడిషనల్ కమిషనర్ యుసిడీ, హెల్త్, చీఫ్ ఎంటమాలజీ, కాల్ సెంటర్ ఓఎస్డిలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణలో భాగంగా పాఠశాల, కాలేజీలలో చేపట్టే అవగాహన కార్యక్రమాలను వెంటనే పూర్తి చేసి, హాట్ స్పాట్‌లపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా బస్తీలు, భవన నిర్మాణ స్థలలా వద్ద పని చేసే కార్మికులు, వసతి గహాల్లో, ఓపెన్ స్థలలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ ఆటో డ్రైవర్ నిర్దేశించిన ప్రకారంగా చెత్త సేకరణ, డైలీ హాజరు అయిన వారికి సర్కిల్, జోన్ వారీగా గుర్తించి అవార్డు ప్రదానం చేయాలని శానిటేషన్ అడిషనల్ కమిషనర్‌ను ఆదేశించారు. స్వచ్ఛ ఆటో హాజరు సరిగా లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈఎంఐ పూర్తి కానీ స్వచ్ఛ ఆటో చెత్త సేకరణలో గాని, సక్రమంగా హాజరు కాని పక్షంలో ఆసక్తి ఉన్న నిరుద్యోగికి వాటిని కేటాయించాలన్నారు. షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లలో టాయిలెట్‌లు పరిశుభ్రంగా ఉండే విధంగా, ఫైర్ సేఫ్టీ కూడా పరిశీలన చేసి సర్కిల్ వారీగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయాలి

- ఐద్వా సౌత్ జిల్లా కమిటీ పిలుపు



నవతెలంగాణ-ధూల్‌పేట్
నేటి కాలంలో యువత ఎక్కువగా మత్తుమందుకు అలవాటు పడుతున్నారని అది సమాజానికి చెడు చేస్తుందని ఐద్వా మహిళా సంఘం హైదరాబాద్ సౌత్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.లక్ష్మమ్మ, శశికళ అన్నారు. ఐద్వా సౌత్ జిల్లా కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో ముఖ్యంగా యువత సరైన ఉద్యోగాలు లేకపోవడం, వారికి అవకాశాలు సరిగ్గా రాకపోవడం వల్ల యువత మత్తుకు బానిసలు అవుతున్నారన్నారు. యువతకు సరైన ఉపాధి అవకాశాలు చూపించడంతో సమాజంలో వస్తున్నటువంటి చెడు రుగ్మతల నుండి కాపాడుకోవచ్చన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. మత్తుమందుకు బానిసలైన ఎంతోమంది యువకులు రాత్రి పూట ఇతర సందర్భాలలో ఒంటరి మహిళల మీద అఘాత్యాలకు పాల్పడుతూ, దొంగతనాలకి, చెడు వ్యసనాలకు లోనవుతూ జీవితాలు నాశనం చేస్తుకుంటున్నారని వాపోయారు. శాంతిభద్రతలు కాపాడాల్సినటువంటి పోలీసులు, ఇతర ప్రభుత్వ అధికారులు, దృష్టి పెట్టి యువతలో చెడు అలవాట్లకు కట్టడి చేసే ప్రణాళికలు రూపొందించుకొని యువతను మత్తు పదార్ధాలకు దూరంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మత్తు పదార్ధాలు విక్రయిస్తున్నటువంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలని, తద్వారా ఈ సమాజాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్ జిల్లా అధ్యక్షురాలు మీసాల లక్ష్మమ్మ, కార్యదర్శి పద్మాల శశికళ, జిల్లా కమిటీ సభ్యులు ఎం జ్యోతి, ఎల్. కవిత, జాకియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేసేవరకు పోరాటం

కమిషనర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఏఐటీయుసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహా



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్
గత 17 సంవత్సరాలుగా నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసే అంతవరకు ఏఐటీయుసీ పోరాడుతూనే ఉంటుందని ఏఐటీయుసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ వెల్లడించారు. రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. యాపులను మెర్జ్ చేసి పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్స్‌తో ఏఐటీయుసీ ఆధ్వర్యంలో గురువారం ఎన్‌హెచ్ఎం కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో నరసింహ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో వీళ్లను రెండవ ఎంఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఎన్నోసార్లు పోరాటం చేశామన్నారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో జరిగిన సమ్మె సందర్భంగా ప్రస్తుత అధికార పక్ష నాయకులు అప్పుడు ప్రతిపక్షంలో ఉండి సమ్మె శిబిరాలను సందర్శించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మిమ్మల్ని కచ్చితంగా రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడి తర్వాత ఎమ్మెల్యేలను, ఎంపీలను, మంత్రులను కలిశామని ప్రజాభవన్ కు వెళ్లి సీఎం కలిశామన్నారు. ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో ధర్నాకు దిగాల్సి వచ్చిందన్నారు. రెండవ ఏఎన్ఎంలప సమస్యలు పరిష్కరించే అంతవరకు ఏఐటీయుసీ విశ్రమించబోదన్నారు. రెండవ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు మాట్లాడుతూ గత సంవత్సరంలో సమ్మె చేసినప్పుడు ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందని ఇంతవరకు ఆ కమిటీ సమావేశం పరచలేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెండవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని శ్యామల, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు పి.పద్మ, పి జయమ్మ, ఉపాధ్యక్షురాలు హారతి, రాష్ట్ర నాయకురాళ్లు, రాజేశ్వరి, గుణవతి , తమ్మిశెట్టి జయమ్మ, యధాలక్ష్మి, పాయం సరోజ, పాయం బాలనాగమ్మ, భూక్య జ్యోతి, సరిత, సావిత్రి, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

'అన్ని రంగాల్లో నష్టపోతున్న మాదిగలు'



- ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ

నవతెలంగాణ-హిమాయత్ నగర్
గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ సాధ్యం కాకపోవడంతో మాదిగలు అన్ని రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని ఎమ్మార్పీఎస్ (దండోరా) వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి తన స్వార్థం కోసం ఎస్సీ వర్గీకరణ అంశాన్ని వాడుకుని మాదిగలను మోసం చేశారని విమర్శించారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గత పది ఏండ్లు అధికారంలో ఉండి వర్గీకరణ చేయకుండా అణిచివేసిందని ఆరోపించారు.కొంత మంది మనువాద అంబేద్కర్ పేరుతో బీజేపీ పార్టీకి మద్దతిస్తున్నారన్నారు. వర్గీకరణ సాధనే లక్ష్యంగా మాదిగలు ఉద్యమించాలని సూచించారు. త్వరలో అందుకు ప్రణాళికల ను రూపొందిస్తామని ఆయన తెలిపారు. అనంతరం దక్షిణ భారత రాజకీయ జేఏసీ చైర్మెన్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ 371డి ద్వారానే సాధ్యమవుతుందని, బీజేపీకి లోక్ సభలో 400 సీట్లు వచ్చిన అది సాధ్యం కాదన్నారు. ఎమ్మార్పీఎస్ నాయ కుడు మంద కృష్ణ మాదిగ గత 30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ పేరుపై తెలుగు రాష్ట్రాలలో రెండు కోట్ల మంది మాదిగలకు ద్రోహం చేస్తున్నారని, రాజకీయ నాయకులను తన స్వార్థం కోసం ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. 371డి ద్వారా వర్గీకరణ సాధ్యమని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని, ఈ విషయాన్ని తాము స్వాగతిస్తున్నామని, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రు లు 371డి విషయంపై ప్రధాన మంత్రికి లేఖలు రాయాలని ఆయన కోరారు.అఖిల భారత ముస్లిం పోరాట సమితి జాతీయ అధ్యక్షులు ఇస్లాముద్దీన్ మాట్లాడుతూ వర్గీకరణకు తమ సమితి పూర్తి మద్దతు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు మాదిగ, ఓదెలు మాదిగ, లింగం మాదిగ, విజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలకు పారామెడికల్ శిక్షణ ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం



- ఐఎంఎ రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్
ఆర్ఎంపి, పీఎంపీలకు రాష్ట్ర ప్రభుత్వం కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడాని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) రాష్ట్ర కమిటీ ప్రతినిధులు తీవ్రంగా ఆక్షేపించారు. గురువారం కోఠి లోని ఐఎంఎ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి.ఖాళీ ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.విజయ రావు లు మాట్లాడుతూ .. ఆధునిక వైద్యం గురించి ఏమీ తెలియని పీఎంపీ , ఆర్ఎంపీలకు ప్రజారోగ్యంలో స్వల్పకాలిక శిక్షణ ఇవ్వడం వలన ప్రజలకు హాని కలుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 428 వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. గ్రామీణ ప్రాంతాలలో శిక్షణ పొందిన ఆధునిక వైద్యులను నియమించి ప్రభుత్వం ఆరోగ్య సదుపాయాలు మెరుగుపరిచే ప్రక్రియలు ఆర్ఎంపీలకు స్వల్పకాలిక శిక్షణ ఇచ్చి వైద్య సిబ్బంది కొరతను పరిష్కరించుట సరైన పద్ధతి కాదన్నారు. తాము ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో వైద్య కళాశాలలు ప్రారంభించి వైద్యులను తయారుచేసి ప్రజారోగ్యంతో చేయూతనిస్తున్న సమయంలో నాటు వైద్యులకు శిక్షణ ఇవ్వడం వలన ప్రజారోగ్యంతో తీవ్ర నష్టం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ఆర్ఎంపీ పిఎంపీ లకు శిక్షణ సర్టిఫికెటపై తాము గతంలోనే హైకోర్టుకు వెళ్ళామని ఇప్పటివరకు దీనిపై స్టే ఆర్డర్ ఉందని ప్రభుత్వం గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్ఎంపి ,పిఎంపీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తే తాము న్యాయపరంగా ఎదుర్కొంటామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐఎంఎ రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ డాక్టర్ రాజేంద్ర కుమార్, ఐఎంఎ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ టి దయశ్ సింగ్, ప్రతినిధులు ద్వారకనాథ్ అశోక్ రెడ్డి. యశ్వంత్ రావ్ డాక్టర్ గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సంతానలేమి పట్ల అవగాహన పెరగాలి'

- ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి.బుడి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్
సంతానలేమి పట్ల ప్రజల్లో అవగాహన పెంగాల్సిన అవసరం ఉందని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి.బుడి అన్నారు. సంతానలేమిని ఎదుర్కొంటున్న వారి పట్ల అవగాహన, మద్దతును పెంపొందించడానికి తమ నిబద్ధతను సూచిస్తుందని ఆమె చెప్పారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 'టుగెథెర్ ఇన్ ఐవీఎఫ్' ప్రచార లోగో-2024ను ఆవిష్కరించారు. ప్రపంచ ఐవీఎఫ్ (వంధ్యత్వ) దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ ఫెర్టీ9 ప్రత్యేక అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ఫెర్టీ9 ప్రారంభించిన ఈ అవగాహన ప్రచారం, లక్ష్యాలు వంధ్యత్వం, ఐవీఎఫ్ చికిత్సలను గుర్తించడంలో ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. వీధి నాటకాలు, ఇతర కార్యకలాపాల ద్వారా వంధ్యత్వం ఐవీఎఫ్ చికిత్సల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృత స్థాయి అవగాహన ప్రచారాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఇతర ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా వంధ్యత్వం ఐవీఎఫ్ చికిత్సల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం తమ లక్ష్యమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వంధ్యత్వంతో బాధపడుతున్న వారికి 'మ్యూజిక్ ఆఫ్ హోప్' పేరుతో ఫెర్టీ9 ట్యూన్ ను పరిచయం చేస్తున్నామన్నారు. టుగెథెర్ ఇన్ ఐవీఎఫ్ ప్రచారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా నిమగ్నమైన వీధి నాటకాల ద్వారా సంతానలేమి, ఐవీఎఫ్ చికిత్సల గురించి అవగా హన పెంచడానికి రూపొందించబడిందన్నారు. దేశంలో దాదాపు 28 మిలియన్ల జంటలు సంతానో త్పత్తి సమస్యలను ఎదుర్కొంటున్నారని, నిశ్చల జీవనశైలి, పెరుగుతున్న ఒత్తిడి స్థాయిలు, ఊబ కాయం, ఇతర వైద్య పరిస్థితులు వంటి కారణాల వల్ల ఈ సంఖ్య పెరుగుతోందన్నారు. దేశంలోని అనేక ప్రాంతాలలో వంధ్యత్వం అనేది ఒక నీడ అంశంగా మిగిలిపోయిందని, ఈ ప్రచారం ద్వారా ప్రజల అవగాహనను మార్చడం ఐవీఎఫ్‌ని మరింత అందుబాటులోకి తీసుకురావడం, అర్థం చేసుకో వడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆమె పేర్కొన్నారు.

లాల్ దర్వాజా బోనాల వేడుకలకు ప్రత్యేక అధికారిగా అంజన్ రెడ్డి



నవతెలంగాణ-ధూల్‌పేట్-చాంద్రాయణగుట్ట
చారిత్రక లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయం బోనాల వేడుక ప్రత్యేక అధికారిగా అంజన్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ రంగ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారికి సంప్రదాయంగా స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ సీనియర్ అధికారులు శ్రీనివాస్ శర్మ. మహేందర్ రెడ్డి సురేందర్ల సమక్షంలో అంజన్ రెడ్డి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాని మహంకాళి ఆలయ కమిటీ ప్రతినిధులు పోసాని సదానంద ముదిరాజ్ కమిటీ చైర్మెన్ సురేందర్ ముదిరాజ్, ఎమ్ఐఎం శివ కుమా ర్, ఆలయ కమిటీ భక్తజన కమిటీ ప్రతినిధులు మణికంఠ గౌడ్ తదితరులు ప్రత్యేక అధికారికి స్వాగతం పలికారు. వందల మంది మహిళా భక్తులు ప్రత్యేక అధికారి అంజన రెడ్డికి స్వాగతం పలికి ఆలయ సంప్రదాయ ఆచారాలను వివరించారు. జూలై 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న బోనాల వేడుక బ్రహ్మోత్సవాల కార్యక్రమాల నిర్వహణ పై ఆలయ కమిటీ ప్రతినిధులు రంగా రమేష్ గౌడ్ పోసాని సదానంద ముదిరాజ్, సురేందర్ ముదిరాజ్, శివ మదిరాజులు ప్రత్యేక అధికారి అంజన రెడ్డితో చర్చించారు. బోనాల వేడుకలకు ప్రముఖులు విచ్చేస్తున్న సందర్భంగా వారికి స్వాగతం పలికే ఏర్పాట్ల గురించి చర్చించారు.





తన కొడుకు డైస్లాఫియా అభ్యాస రుగ్మతలతో బాధపడడం **టీనా పాల్**ను ఆలోచించేలా చేసింది. కొడుక్కు చికిత్స చేయించేందుకు ఎంతో అధ్యయనం చేసింది. చికిత్స ఎంతో ఖర్చుతో కూడుకొని ఉండటం, దీనిపై అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. ఇతర పిల్లలు అలాంటి సమస్య ఎదుర్కోకూడదని భావించింది. అందుకే పిల్లలకు సహాయం చేయాలని నిర్ణయించుకుంది. దీని కోసమే Giftolexiaని ప్రారంభించింది.

అపోహలు తొలగించేందుకు..

టీనా కొడుక్కి 13 ఏండ్ల వయసులో ఉన్నప్పుడు డైస్గ్రాఫియా అనే లెర్నింగ్ డిజార్డర్ ఉన్నట్టు నిర్ధారణ అయింది. మూడేండ్ల తర్వాత టీనా, ఆమె భర్త దృష్టికి సంబంధించిన సమస్యను స్క్రీనింగ్ చేసే సాధనం స్వీడన్‌లో ఉన్నట్టు తెలుసుకున్నారు. ఇది ప్రారంభ స్క్రీనింగ్ పద్ధతి. డైస్గ్రాఫియా అనేది నాడీ సంబంధిత రుగ్మత. అలాగే అభ్యాస వైకల్యం. అక్షరాలు రాయడంలో కూడా ఇబ్బంది కలిగిస్తుంది. ముఖ్యంగా చేతిరాత సమస్యగా ఉంటుంది. ఆ సమయంలో టీనా ఎనిమిదేండ్లుగా ఎడ్టెక్ స్టార్టప్‌తో లెర్నింగ్ స్పేస్‌లో పని చేస్తున్నారు. తన కొడుకు అనుభవిస్తున్న సమస్య వల్ల స్వీడన్‌లో ఉన్న ఆ సాధనాన్ని భారతదేశానికి తీసుకురావాలని నిర్ణయించుకుంది.

స్క్రీనింగ్ ప్రాముఖ్యత

'ఐఐఎం-బెంగళూరులోని NSRCELలో మహిళల స్టార్టప్ ప్రోగ్రామ్‌లో మొదటి బ్యాచ్‌లో నేను చేరినప్పుడు స్వీడిష్ సంస్థ నుండి లైసెన్స్ తీసుకోవాలని నిర్ణయించు కున్నాం. బూట్ క్యాంప్ కోసం ఎంపిక చేసిన 50 మంది మహిళల్లో నేనూ ఉన్నాను. అది ఎలా ప్రారంభించాలో నాకు మంచి ఎక్స్‌పోజర్‌ని ఇచ్చింది' అని టీనా పంచుకున్నారు. 2017లో డైస్లెక్సియాతో పాటు ఇతర అభ్యాస ఇబ్బందులున్న పిల్లల సమస్యలను ముందే గుర్తించి, నివారణ కోసం సహాయం చేయడానికి NSRCEL నుండి సీడ్ ఫండింగ్‌తో ఆమె Giftolexiaని ప్రారంభించింది. 'స్వీడిష్‌లోని సాధనం కోసం తీసుకోవల్సిన లైసెన్సింగ్ ధర చాలా ఎక్కువగా ఉంది. ఒక్క విద్యార్థికి రూ. 1,500 ఖర్చు అవుతుంది. ఇది మన భారత మార్కెట్‌కు సాధ్యం కాదు. దాంతో NSRCELలోని మా మెంటర్లు సొంత సాధనాన్ని అభివృద్ధి చేయమని మాకు సలహా ఇచ్చారు. ఇక మేము దాని గురించి ఆలోచించడం మొదలుపెట్టాం' అని టీనా చెప్పారు.

స్క్రీనింగ్ అవసరం

డిసెంబర్ 2017 నాటికి ఆమె కంటి ట్రాకింగ్ పరికరాలకు ప్రసిద్ధి చెందిన బెంగళూరు స్టార్టప్ సైక్లోప్స్ మెడ్‌టెక్‌లో సహకారం తీసుకున్నారు. ఆమె మొదట్లో పిల్లలతో ప్రయత్నించారు. 'ఒక పిల్లవాడిని పరీక్షించడం వల్ల అభ్యాస వైకల్యాన్ని గుర్తించలేము. ఇది మేధోపరమైన సమస్య కాదు. దీనిని గుర్తించడానికి స్క్రీనింగ్ అవసరం.



భారతదేశంలో అభ్యాస రుగ్మతల అంచనా వయసు సుమారు 13 ఏండ్లు. ప్రత్యేక రాయితీలను పొందడం కోసం బోర్డు పరీక్షలకు ముందు వాటిని అంచనా వేస్తారు. వికలాంగుల హక్కు చట్టం తొమ్మిదేండ్ల కంటే ముందు స్క్రీనింగ్ చేయమని సలహా ఇస్తుంది. ఇది డయాగ్నస్టిక్ స్క్రీనింగ్ కాదు. అయితే పిల్లలకి ప్రమాదం ఉంటే గుర్తిస్తుంది. పియర్సన్ డీఎస్టీతో సహా డైస్లెక్సియాకు మంచి పేరు ఉన్నప్పటికీ, వారికి నైపుణ్యం అవసరం. పిల్లల మనస్తత్వవేత్త, శిక్షణ పొందిన క్లినికల్ సైకాలజిస్ట్ లేదా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు దీన్ని నిర్వహించాలి. భారతదేశంలో క్లినికల్ సైకాలజిస్ట్‌ల కొరత, అభ్యాస రుగ్మతల గురించి ఉన్న తక్కువ అవగాహన Giftolexia టెక్-ఎనేబుల్డ్ స్క్రీనింగ్ సాధనం అవసరాన్ని చూసింది.

అభ్యాస రుగ్మతల కోసం...

'గాగుల్స్ వంటి కంటి ట్రాకింగ్ పరికరాన్ని ధరించమని మేము పిల్లలకు చెబుతాం. కొంత స్టడీ స్మార్ట్ స్క్రీన్‌పై ప్రొజెక్ట్ చేయబడుతుంది. పిల్లలు స్క్రీన్‌పై వచనాన్ని చదవడం ప్రారంభిస్తారు' అని ఆమె వివరించారు. టెక్స్ వయసు, పాఠశాలలో బోధనా భాషా మాధ్యమంలో యాక్సెస్ చేయవచ్చు. రిస్క్ ఉందా లేదా అనే విషయాన్ని నిర్ధారించడానికి సేకరించిన డేటాను విశ్లేషిస్తారు. 'మేము చాలా సరళమైన పారామితుల ఆధారంగా ఫ్లూయెన్సీ రిపోర్ట్ అని కూడా పిలుస్తాం. దాన్ని మేము నివేదికలో వివరంగా వివరిస్తాము' అని ఆమె జతచేశారు. ఈ డీప్ టెక్ టూల్‌తో స్క్రీనింగ్ వయసు ప్రస్తుత సగటు 12 ఏండ్ల నుండి ఎనిమిదేండ్లకు తగ్గించబడింది. అలాగే పెన్, పేపర్ స్క్రీనింగ్ కోసం ఒక్కో చిన్నారికి తీసుకునే సమయం 30 నిమిషాల నుండి ఐదు నిమిషాలకు తగ్గించబడింది. ఇది నిర్దిష్ట అభ్యాస వైకల్యాలను పరీక్షించగలదు.

అవగాహన లేకపోవడం

Giftolexia తన దృష్టి పాఠశాలలపై పెట్టింది. టీనా ప్రకారం చాలామంది ఈ అభ్యాస వైకల్యాలను గుర్తించడానికి, అంగీకరించడానికి ఇష్టపడరు. వాస్తవానికి ఉపాధ్యాయులకు ఈ వైకల్యాలను అర్థం చేసుకోవడానికి అవసరమైన శిక్షణ లేదు. అందుకే ముందస్తు జోక్యానికి అవగాహన కీలకం. డైస్లెక్సియాపై అపోహలను ఛేదించేందుకు యూట్యూబ్‌లో వీడియోలతో పాటు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలకు సహాయం చేయడానికి Giftolexia ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైకాలజీ అండ్ రీసెర్చ్‌తో భాగస్వామ్యం అయ్యింది. స్టార్టప్ ప్రభుత్వ పాఠశాలల్లో 4,500 మంది విద్యార్థులను పరీక్షించింది. NASSCOM భాగస్వామ్యంతో త్వరలో 30 పాఠశాలల్లో విద్యార్థులను పరీక్షించనుంది. స్క్రీనింగ్ సీఎస్ఆర్ ఫండ్ ద్వారా అందించబడినట్లయితే దానికి ఛార్జీలు వుండవు. దీంతో స్క్రీనింగ్ సాధనాన్ని అభివృద్ధి చేయడానికి ఉన్న అనేక అడ్డంకులు దాటిపోయినట్టు టీనా చెప్పారు.



అపోహ అతిపెద్ద సవాలు

టీనాకు పర్యావరణ వ్యవస్థ భాగస్వాముల నుండి కూడా అపారమైన మద్దతు లభించింది. 'సి-క్యాంప్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ప్రముఖ విద్యాసంస్థలు, ఎన్‌జీఓల నుండి సలహాదారులు, ముఖ్యంగా ఎన్ఎస్ఆర్‌సిఇఎల్‌లో భాగమైన అనలిటిక్స్‌లో నిపుణుడైన వ్యవస్థాపకుడితో కలిసి పని చేయడం మాకెంతో ఉపయోగపడింది. అయితే అవగాహన లేకపోవడం, అభ్యాస రుగ్మతల చుట్టూ ఉన్న అపోహ అతిపెద్ద సవాలుగా ఉందని టీనా చెప్పారు. నేర్చుకునే లోపాలతో బాధపడుతున్న పిల్లలకు పరిష్కారాన్ని కనుగొనవలసిన అవసరం టీనా విశ్వాసాన్ని మరింత ఎత్తుకు తీసుకువెళ్లింది. 'ఎనిమిదేండ్ల తర్వాత కూడా NSRCELలో నేను నిర్మించిన నెట్‌వర్క్ నన్ను మంచి స్థితిలో నిలిపింది. మీరు ఎటువంటి అనుభవం లేకుండా దీన్ని ప్రారంభించినట్లయితే మీకు సరిపోయే ప్రోగ్రామ్ కోసం చూడండి. అలాగే మీకు మార్గనిర్దేశం చేయడానికి సరైన సలహాదారులను చూసుకోండి' ఆమె సలహా ఇస్తున్నారు. ■

ఆన్‌లైన్ ప్రోగ్రామ్ ద్వారా

2018లో మహారాష్ట్ర స్టార్టప్ వీక్‌లో గిఫ్టోలెక్సియా విజేతలలో ఒకటి. దీని తర్వాత ఇది ఒక ఏడాదిలో పింప్రి-చించ్వాడ్ మునిసిపాలిటీ నుండి 2,400 మంది పిల్లలను పరీక్షించింది. ఇది మరాఠీలో స్క్రీనింగ్‌ను అభివృద్ధి చేసింది. ఈ ప్రాంతంలోని ఉపాధ్యాయులకు శిక్షణను నిర్వహించింది. ఈ పరికరాలు సైక్లోప్స్ మెడ్‌టెక్ నుండి అవుట్‌సోర్స్ చేయబడి ఉన్నాయని టీనా చెప్పారు. ఇది అంతర్గతంగా అభివృద్ధి చేయబడిన సాఫ్ట్‌వేర్‌తో నడుస్తుంది. మహమ్మారి సమయంలో Giftolexia నేర్చుకునే సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రతి బిడ్డకు ఆన్‌లైన్ ప్రోగ్రామ్‌లను నిర్వహించింది. రెండేండ్ల విరామం తర్వాత మలయాళం, కన్నడ భాషలను కూడా జోడించింది.

పరీక్షా కేంద్రం

నగరాల వారీగా వెల్లడించాలి



న్యూఢిల్లీ : నీట్-యూజీ పరీక్ష రాసిన అభ్యర్థులందరి ఫలితాలను పరీక్షా కేంద్రం, నగరాల వారీగా ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోగా ప్రకటించాలని సుప్రీంకోర్టు గురువారం జాతీయ టెస్టింగ్ సంస్థ (ఎన్‌టీఏ)ను ఆదేశించింది. అభ్యర్థుల గుర్తింపును బహిర్గతం చేయకుండా మార్కులు ప్రచురించాలని ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన బెంచ్ సూచించింది. నీట్ పరీక్షలో కచ్చితంగా అక్రమాలు, అవకతవకలు జరిగాయని రూఢీ అయితేనే రీఎగ్జామ్‌కు ఆదేశిస్తామని గతంలో సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

పరీక్షా ఫలితాలను వెబ్‌సైటులో అందుబాటులో ఉంచాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. నీట్-యూజీ పరీక్షకు సంబంధించి దాఖలైన పిటిషన్లను ఈ నెల 22న తిరిగి విచారిస్తామని తెలిపింది. పరీక్షా కేంద్రాల వారీగా ఫలితాలు ప్రకటించేటప్పుడు విద్యార్థుల వివరాలు కన్పించకుండా చూడాలని సూచించింది.

విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ గతంలో పలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. సామాజిక పరిణామాలను దృష్టిలో ఉంచుకొని నీట్ పరీక్షకు సంబంధించిన పిటిషన్ల విచారణకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. కోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందోనని లక్షలాది మంది విద్యార్థులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. 'దేశంలో ఎన్ని మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి? అభ్యర్థులు నీట్ పరీక్షలో పొందిన కనీస మార్కులు ఎన్ని? ఎంతమంది విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు?' అని న్యాయవాదులను ప్రశ్నించారు. 23 లక్షల మంది పరీక్ష రాస్తే లక్ష మంది మాత్రమే వైద్య కళాశాలల్లో ప్రవేశం పొందగలరని గుర్తు చేశారు. పెద్ద ఎత్తున పేపర్ లీక్ అయిందని తేలితేనే రీ-ఎగ్జామ్‌కు ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ ఉదంతంపై సీబీఐ కూడా విచారణ జరుపుతోందని, అయితే ఆ సంస్థ అందజేసిన వివరాలను బయటపెడితే దర్యాప్తుపై ప్రభావం పడుతుందని చెప్పారు.

మే ఐదవ తేదీన నీట్-యూజీ 2024 పరీక్షను దేశంలోని 571, విదేశాల్లోని 14 నగరాల్లో నిర్వహించారు. దీనికి 23.33 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షా పత్రం లీక్ అయిందని, పరీక్ష నిర్వహణలో అనేక అవకతవకలు జరిగాయని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. నీట్ ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్ రావడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. 1,563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, ఓఎంఆర్ షీట్లు అందుబాటులో లేకపోవడంపై కూడా విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని, పరీక్షను రద్దు చేయాలని డిమాండ్లు వినవచ్చాయి. అయితే గోప్యతను పెద్ద ఎత్తున ఉల్లంఘించినట్లు ఆధారాలేవీ లభించనందున పరీక్షను రద్దు చేస్తే ప్రతికూల ఫలితాలు వస్తాయని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని కేంద్రం, ఎన్టీఏ తమ అఫిడవిట్లలో తెలియజేశాయి.

ఇదిలావుండగా వైద్య కళాశాలలు తమ అధికారిక వెబ్‌సైట్లలో సీట్ల వివరాలు పొందుపరచాలని మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ (ఎంసీసీ) నోటీసు జారీ చేసింది. యూజీ కౌన్సిలింగ్‌లో పాల్గొనే కళాశాలలు ఈ నెల 20వ తేదీ నుండి ఆ వివరాలను ఎంసీసీ పోర్టల్‌లో ఉంచాలని సూచించింది.

పాట్నాలో నలుగురు ఎయిమ్స్ డాక్టర్లు అరెస్టు

పాట్నాలో ఎయిమ్స్ ఆస్పత్రికి చెందిన నలుగురు వైద్యులను అధికారులు అరెస్టు చేశారు. పేపర్ అమ్మకాల కేసులో వారిని అరెస్టు చేసినట్టు అధికార వర్గాలు తెలిపాయి. కరణ్ జైన్, కుమార్ స్వాన్, రాహుల్ ఆనంద్, చందన్ సిన్హాలను అరెస్టు చేశారు.

రైతులకు కొత్త రుణాలివ్వండి

(మొదటిపేజీ తరువాయి)

రివకరీ కోసం కృషి చేయాలని సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దని కోరారు. రుణమాఫీ అమలు, కొత్త రుణాల మంజూరుతోపాటు సాంకేతిక సమస్యల వల్ల రుణం మాఫీ కాకపోవడం వంటి సమస్యల విషయంలో లీడ్ బ్యాంక్ పెద్దన్న పాత్ర పోషించాలని ఆదేశించారు. రైతుల రుణమాఫీ నేపథ్యంలో బ్యాంకు ఆవరణలో బ్యాంకర్లు సంబరాలు నిర్వహించి కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశాన్ని నిర్వహించారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. రూ.2లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదని వివరించారు. 'ఆగస్టు నెల దాటకముందే రుణమాఫీ కింద రూ.31వేల కోట్ల నిధులను విడుదల చేస్తాం. 11 లక్షలకుపైగా రైతులకు రూ.6వేల కోట్లు విడుదల చేశాం. ఈ నెలలోనే రెండో దఫా రూ.లక్షన్నర వరకు ఉన్న రుణాలకు, ఆ తర్వాత రూ.2లక్షల రుణాలకు నిధులు విడుదల చేస్తాం. రూ.2 లక్షలకు పైబడి రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకోవాలి. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2లక్షలు కలిపి మొత్తంగా ఏ రైతూ రుణ బకాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి' అని బ్యాంకర్లకు సూచించారు. రూ.2 లక్షల వరకు రుణాలు పొందిన రైతులకు బీమా వర్తిస్తుం దన్నారు. రైతుల రుణమాఫీ అనే తమ ఎన్నికల వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టుదలతో నెరవేరుస్తున్నదని చెప్పారు. విడుదలైన నిధులను రైతుల రుణాల మాఫీకే కచ్చితంగా వినియోగించాలని పునరుద్ఘాటించారు. అధికారంలోకి రాకముందు రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా, తాను సీఎల్పీ నేతగా రుణమాఫీ హామీపై సంతకం చేసి ఎన్నికల ప్రచారానికి వెళ్లామని గుర్తు చేశారు. రుణమాఫీ కింద రాష్ట్ర ప్రభుత్వం 40 లక్షల బ్యాంకు ఖాతాల్లో రూ.31,000 కోట్లు జమ చేస్తుందని ఆయన వెల్లడించారు. భారత దేశ బ్యాంకింగ్ చరిత్రలో ఒకేసారి ఇంత భారీ మొత్తం రికవరీ కావడం ఇదే తొలిసారి అని భట్టి అభిప్రాయపడ్డారు. కార్పొరేట్ బ్యాంకింగ్ రంగంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో బ్యాంకులు ఒక్కసారిగా రికవరీ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం బ్యాంకింగ్ రంగానికి భారీ ప్రోత్సాహకమని పేర్కొ న్నారు. రుణమాఫీపై రైతులు పండుగ చేసుకున్నట్లే, బ్యాంకర్లు కూడా ఈ వేడుకను జరుపు కోవాలని సూచించారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను ప్రవేశపెడుతుందని తెలిపారు. రాష్ట్ర జీఎస్ జీడీపికి వ్యవసాయ రంగం 16.5 శాతం దోహదపడిందన్నారు. జనాభాలో 45 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారని గుర్తు చేశారు.

నియామక పరీక్షలో రిగ్గింగ్

(మొదటిపేజీ తరువాయి)

పిలవాల్సి వచ్చింది. నియామక పరీక్షలో అవకతవకలేవీ జరగలేదని అప్పటి వరకూ వాదిస్తూ వచ్చిన సీఎస్ఐఆర్ కూడా రెండో దశ తర్వాత నోటీసు జారీ చేసింది. సాంకేతిక సమస్యలపై ఫిర్యాదులు అందాయని, వాటిని పరిశీలించిన తర్వాత అభ్యర్థులకు వెబ్ నోటీసు ద్వారా నిర్ణయాన్ని తెలియజేస్తామని చెప్పింది. ఈ పరీక్షను గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన ఓ కంపెనీ నిర్వహించిందని, దానిని ఇప్పటికే యూపీ ప్రభుత్వం బ్లాక్‌లిస్టులో పెట్టిందన్న విషయాన్ని సీఎస్ఐఆర్ విస్మరించింది. తొలి దశ పరీక్షలో ఇబ్బందులు ఎదురైనప్పటికీ అదే కంపెనీ ఆధ్వర్యంలో రెండో దశ పరీక్షను నిర్వహించడం దొంగ చేతికే తాళం అప్పగించినట్లు ఉన్నదని అభ్యర్థులు ఆరోపించారు.

పరీక్ష నిర్వహణ ఇలా...

దేశంలోని ఢిల్లీ, చండీఘర్, కొల్‌కతా, లక్నో, పూనే, భోపాల్, హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్, గౌహతి నగరాల్లోని 33 కేంద్రాల్లో ఈ నెల 7న రెండో దశ పరీక్ష జరిగింది. దీనిని రెండు షిఫ్టులుగా (లిఖితపూర్వక సమాధానాలు ఇవ్వాల్సిన పరీక్ష, కంప్యూటర్ నైపుణ్య పరీక్ష) నిర్వహించారు. రాజధాని ఢిల్లీలోని ఓ పరీక్షా కేంద్రంలో మొదటి షిఫ్టు పరీక్ష ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా 11.40కి మొదలైంది. దీనిపై కొందరు విద్యార్థులు నిరసన వ్యక్తం చేసి బయటికి వెళ్లిపోవాలని ప్రయత్నించినా పోలీసులు అనుమతించలేదు. రెండో షిఫ్టు పరీక్ష మధ్యాహ్నం 3 గంటలకు మొదలు కావాల్సి ఉండగా గంట ఆలస్యమైంది. పరీక్ష సమయంలో అనేక సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. సమయం పూర్తయినప్పటికీ కొందరు వ్యక్తులు ఓ మహిళా అభ్యర్థికి సాయం చేయడం కన్పించింది. సమయానికి పరీక్ష ప్రారంభం కాకపోవడానికి నీదంటే నీదే కారణమని కేంద్రం యజమాని, సీఎస్ఐఆర్ సిబ్బంది పరస్పరం నిందించుకున్నారు. కొందరు సిబ్బంది తమకు తెలిసిన అభ్యర్థులతో సంప్రదింపులు జరిపారు. ఇదేమిటని ప్రశ్నిస్తే జోక్యం చేసుకోవద్దని హెచ్చరించారు.

అనేక పరీక్షా కేంద్రాల్లో ఇలాంటి దృశ్యాలే కన్పించాయి. పరీక్షకు ఉపయోగించిన సాఫ్ట్‌వేర్ భద్రమైనది కాదని అభ్యర్థులు తెలిపారు. పరీక్ష కోసం వాడిన కంప్యూటర్‌లో పెన్‌డ్రైవ్ పెట్టి మోసం చేయడం తేలిక అని చెప్పారు. కొన్ని పరీక్షా కేంద్రాల్లోకి సమయం దాటినప్పటికీ అభ్యర్థులను అనుమతించారు.

వ్యవస్థాపకుడికి బీజేపీతో సంబంధాలు

గుజరాత్ కంపెనీ ఎడుటెస్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, బీజేపీ మధ్య ఉన్న సంబంధాలపై ది వైర్ హిందీ పోర్టల్ ఆరా తీసింది. ఎడుటెస్ట్ వ్యవస్థాపకుడు సురేష్ చంద్ర ఆర్య ఓ హిందూ సంస్థ అధ్యక్షుడు. ఆయన నిర్వహించే కార్యక్రమాలకు ప్రధాని మోడీ తరచుగా హాజరవుతుంటారు. ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వినీత్ ఆర్య పేపర్ లీకేజీ కేసులో జైలుకు వెళ్లారు. అయినప్పటికీ ఆ కంపెనీ బీజేపీ ప్రభుత్వాల నుండి పరీక్షల నిర్వహణ కాంట్రాక్టులు సంపాదిస్తోంది. తొలి దశ పరీక్షలో అవకతవకలపై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. చీటింగ్ ఆరోపణలపై జైళ్లలో ఉన్న కొందరు అభ్యర్థుల పేర్లు పరీక్ష పాసైన వారి జాబితాలో ఉండడం గమనార్హం. ఈ వ్యవహారంపై ప్రస్తుతం క్యాట్ విచారణ జరుపుతోంది.

రుణమాఫీ పేరిట రేవంత్ సర్కార్ మోసం

- ఎక్స్ వేదికగా స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రుణమాఫీ పేరిట రైతులను రేవంత్ సర్కారు మరోసారి మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. ఈ మేరకు గురువారం ఆయన ఎక్స్‌వేదికగా స్పందించారు. జూన్‌లో రైతుబంధు కింద వేయాల్సిన నిధుల్లోంచి రూ.7 వేల కోట్లను రుణమాఫీకి మళ్లించారని ఆరోపించారు. హక్కుగా రావాల్సిన రైతుబంధు డబ్బుల నుంచి కొంత మొత్తం విదిల్చి రుణమాఫీ చేస్తున్నమని ఫోజులు కొట్టడమేంటని నిలదీశారు. 40 లక్షల పైచిలుకు రైతులు లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎట్లా ఎంపిక చేశారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే ఇప్పుడు పావు వంతు రైతులే అర్హులా? అని నిలదీశారు. 2014 లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ. 16,144 కోట్లు వెచ్చించి సుమారు 35 లక్షల రైతులకు లబ్ది చేకూర్చిందని గుర్తుచేశారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ. 19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్దిదారుల సంఖ్య సుమారు 37 లక్షలని తెలిపారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయల పంట రుణాలన్నింటినీ వెంటనే మాఫీ చేయాలనీ, అర్హులందరికీ రైతు బంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఆగస్టు 15లోగా చేసి చూపించు

- నేను రాజీనామాకు సిద్ధం.. చేయకపోతే నువ్వు చేస్తావా? : సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు సవాల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలను ఆగస్టు 15 లోపు చేసి చూపించాలని సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. అవి చేస్తే తాను రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు. చేయకపోతే రేవంత్‌రెడ్డి రాజీనామా చేసేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా వెన్నుచూపి రేవంత్‌రెడ్డి పారిపోయారని విమర్శించారు. 2018లో కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించి మాటతప్పింది ఆయనేనన్నారు. అనునిత్యం ప్రజల పక్షాన నిలబడి మంత్రి, ఎమ్మెల్యే పదవులను తృణ ప్రాయంగా వదిలేసిన చరిత్ర తనదన్నారు. పేదలకు, అణగారిన వర్గాల వారికి మంచి జరుగుతుందంటే రాజీనామా చేయడానికి వెనుకాడనని చెప్పారు.

కవిత కస్టడీ పొడిగింపు

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కోర్టు మరోసారి జ్యుడీషియల్ కస్టడీని పొడిగించింది. ఈ కేసులో 22 వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో జ్యుడీషియల్ కస్టడీపై గురువారం కోర్టులో విచారణ జరిగింది. విచారణకు కవితను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జైలు అధికారులు హాజరుపరిచారు. ఈ సందర్భంగా తనకు ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను, ల్యాబ్ టెస్టుల్లో వ్యత్యాసాలను కవిత న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో, కవితకు మరో సారి వైద్య పరీక్షలకు కోర్టు అనుమతించింది. వైద్య పరీక్షల అనంతరం రిపోర్టును కోర్టుకు అందించాలని ఆదేశాలు జారీ చేసింది. రెండు రోజుల క్రితం జైలులో కవిత అస్వస్థతకు గురికావడంతో దీనదయాళ్ ప్రభుత్వ ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే, ఆమె తరుపు న్యాయవాదులు ప్రయివేటు ఆసుపత్రిలో చెకప్ కోసం పిటిషన్ దరఖాస్తు చేయడంతో కోర్టు అంగీకరించింది.

థ్రిల్ చేసే బడ్డీ సాహసాలు



అల్లు శిరీష్

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బడ్డీ'. గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కింది. ఆగస్టు 2న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

ఇండియన్ సిల్వర్ స్క్రీన్ మీద ఒక కొత్త అటెంప్ట్‌గా ఈ సినిమా ఉండబోతోంది. ఈ సినిమాకు హిప్ హాప్ తమిళ అందించిన సాంగ్స్ ఇప్పటికే రిలీజై ఛాట్ బస్టర్స్ అయ్యాయి. ఈ సినిమా ట్రైలర్ కొత్త సినిమాటిక్ అనుభూతినిచ్చి భారీ రెస్పాన్స్ తెచ్చుకుంది. దీంతో ఈ సినిమాపై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఏర్పడ్డాయి.

అజ్మల్ అమీర్, ముఖేష్ కుమార్, అలీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎడిటర్ - రూబెన్, సినిమాటోగ్రఫీ - కృష్ణన్ వసంత్, ఆర్ట్ డైరెక్టర్ - ఆర్ సెంథిల్, మ్యూజిక్ - హిప్ హాప్ తమిళ.

నవచిత్రం

తను ఉరుమో లేక పిడుగో..



విజయ్ ఆంటోనీ

హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న నూతన చిత్రం 'తుఫాన్'. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి.ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జోనర్‌లో ఈ సినిమాను దర్శకుడు విజయ్ మిల్టన్ రూపొందిస్తున్నారు. ఈ సినిమాను ఆగస్టు 2న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుండి 'ఇతడెవరు' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు.

ఈ సాంగ్‌ను విజయ్ ఆంటోనీ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, భాష్యశ్రీ గుర్తుండిపోయే సాహిత్యాన్ని అందించారు. సంతోష్ హరిహరన్ ఆకట్టుకునేలా పాడారు. 'ఇతడెవరు ఇతడెవరు తెలియని ఓ చరితో, లోతైన ఓ కడలో ..తను గాథో ఎద బాధో..తను ఉరుమో లేక పిడుగో..' అంటూ కథానాయకుడి ఫ్లాష్ బ్యాక్ నేపథ్యంలో పవర్‌ఫుల్‌గా సాగుతుందీ పాట. ఈ లిరికల్ సాంగ్ ను థియేటర్స్ లో ప్రేక్షకులు ఎంజాయ్ చేయబోతున్నారు.

శరత్ కుమార్, సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘా ఆకాష్, మురళీ శర్మ, పృథ్వీ అంబర్, శరణ్య పొన్వన్నన్, తలైవాసల్ విజయ్ ముఖ్యతారాగణం.

కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో..

విక్రమ్ నటిస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్'. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది.

ఈ సినిమా త్వరలోనే వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి 'మనకి మనకి..' లిరికల్ సాంగ్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు.

'ఈ లిరికల్ సాంగ్‌ను జీవీ ప్రకాష్ కుమార్ మంచి బీట్‌తో కంపోజ్ చేశారు. ఈ పాటకు భాస్కరభట్ల సాహిత్యాన్ని అందించగా, సింధూరి విశాల్ ఎనర్జిటిక్‌గా పాడారు. 'మనకి మనకి మనలో మనకి పండగ వచ్చిందే చాన్నాళ్లకి ..అలికీ అలికీ ఊరే అలికీ.. ముగ్గులు ఏసేద్దాం ముంగిళ్లకీ..' అంటూ సాగుతుందీ పాట. ఓ శుభవార్త విన్న గూడెం ప్రజలంతా సంతోషంలో తేలిపోతున్న సందర్భంలో ఈ పాటను చిత్రీకరించారు.

రీసెంట్‌గా రిలీజ్ చేసిన ఈ సినిమా ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో టాప్ ప్లేస్‌లో ట్రెండ్ అయ్యింది. ఈ మూవీ మీద ఉన్న క్రేజ్‌ను ట్రైలర్‌కు వచ్చిన రెస్పాన్స్ చెప్పకనే చెప్పింది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు త్వరలోనే ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది.

'ఈ సినిమా కోసం హీరో విక్రమ్ మేకోవర్ అయిన తీరు అందర్నీ సర్‌ప్రైజ్ చేస్తుంది. వినూత్న కథలతోపాటు వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించడంలో విక్రమ్ ఎప్పుడూ ముందుంటారు. ఈ సినిమాలో ఆయన పోషించిన పాత్ర, గెటప్, ఆయన హావభావాలు.. ఇలా ప్రతీ ఒక్కటీ థ్రిల్ చేసేలా ఉంటుంది. ఆయన కెరీర్‌లోనే ది బెస్ట్ సినిమాగా ఈ సినిమా నిలుస్తుంది. త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్‌తో విక్రమ్ అభిమానులతోపాటు ప్రేక్షకులను కూడా ఆశ్చర్యపరిచేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు' అని చిత్ర యూనిట్ తెలిపింది.



విక్రమ్, పార్వతి తిరువోతు

పశుపతి, హరికృష్ణన్, అన్బు దురై తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం - జీవీ ప్రకాష్ కుమార్, ఆర్ట్ - ఎస్.ఎస్.మూర్తి, ఎడిటింగ్ - ఆర్కే సెల్వ, స్టంట్స్ - స్టన్నర్ సామ్, నిర్మాత - కేఈ జ్ఞానవేల్ రాజా, దర్శకత్వం - పా రంజిత్.

పక్కా కామెడీ ఎంటర్‌టైనర్



ఏడు చేపల కథ' ద్వారా పరిచయమైన అభిషేక్ పచ్చిపాల హీరోగా, నజియా ఖాన్, వినీషా జ్ఞానేశ్వర్ హీరోయిన్లుగా రెడ్ స్వాన్ ఎంటర్టైన్మెంట్, కార్తీక్ ధర్మపురి సమర్పణలో సుధర్మ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు తన్వీర్, ప్రకాష్ ధర్మపురి సంయుక్తంగా యశ్వంత్ దర్శకత్వంలో నిర్మిస్తున్న సినిమా 'జస్ట్ ఎ మినిట్'. ఈ సినిమాకి సంబంధించి సుధర్మ మూవీ మేకర్స్ బ్యానర్ ఫస్ట్ లుక్ పోస్టర్, మూవీ ట్రైలర్‌ను 'ఘాజి, అంతరిక్షం' మూవీ డైరెక్టర్ సంకల్ప్ రెడ్డి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'కార్తీక్ ధర్మపురితో నాకు మంచి అనుబంధం ఉంది. టెక్నికల్‌గా ఎంతో నాలెడ్జ్ ఉన్న వ్యక్తి. ఈ సినిమాతో ప్రొడక్షన్ వైపు వచ్చారు. అలాగే అభిషేక్ రెడ్డి గతంలో చేసిన 'ఏడు చేపల కథ' ఒక మంచి మెసేజ్ ఉన్న సినిమా. నాకు తెలిసిన ఇద్దరు ఈ మూవీతో ప్రేక్షకుల ముందుకు రావడం మంచి విషయం. ఇదొక మంచి కామెడీ ఎంటర్‌టైనర్‌గా వస్తోంది. మంచి కామెడీ ఆరోగ్యానికి మంచిది. ఈ సినిమా కార్తీక్, అభిషేక్ రెడ్డికి మంచి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. 'ఎంతో బిజీగా ఉండి కూడా మా కోసం సమయం కేటాయించి మా సుధర్మ మూవీ మేకర్స్ బ్యానర్ లోగో, మా మూవీ ట్రైలర్‌ని లాంచ్ చేసిన సంకల్ప్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈనెల 19న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నాం. ప్రేక్షకులు సినిమా చూసి, మంచి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాం' అని నిర్మాతలు తన్వీర్, ప్రకాష్ ధర్మపురి చెప్పారు.

అభిషేక్ పచ్చిపాల, ఇషిత సింగ్, వినీషా, నజియా ఖాన్, జబర్దస్త్ ఫణి, సతీష్ సారిపల్లి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎడిటర్ : దుర్గ నరసింహ, సినిమాటోగ్రాఫర్ : అమీర్, మ్యూజిక్ : ఎస్.కే.బాజీ, మ్యూజిక్ లేబుల్ : మధుర ఆడియో.

హామీ అమలయ్యేనా..!

రిటైర్మెంట్ బెన్‌ఫిట్ రెట్టింపుపై జీవో ఇవ్వాలంటూ డిమాండ్

- సర్కారు నిర్ణయంపై ఆధారపడిన 10వేల మంది అంగన్‌వాడీల జీవితాలు
- రాష్ట్రంలో 33వేలకుపైగా సెంటర్లు
- టీచర్లకు రూ.2లక్షలు, హెల్పర్లకు లక్ష అందిస్తామని మంత్రి ప్రకటన
- నేడు చలో హైదరాబాద్



(ఫైల్)

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో 65 ఏండ్లు దాటిన టీచర్లు, హెల్పర్లను దాదాపు 10వేల మంది ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. వీరి వయస్సు 65 ఏండ్లు దాటడంతో విధుల నుంచి తొలగించింది. అదే సమయంలో రిటైర్మెంట్ బెన్‌ఫిట్స్ కింద టీచర్లు రూ.లక్ష, ఆయాలకు 50వేల చొప్పున ఇస్తామని సర్కారు ప్రకటించింది. కానీ ఈ బెన్‌ఫిట్స్ తీసుకోవడానికి అంగన్‌వాడీ ఉద్యోగులు ససేమిరా అంటున్నారు. దశాబ్దాలపాటు విధులు నిర్వహించడంతో తగిన రీతిలో రిటైర్మెంట్ బెన్‌ఫిట్స్ ఇచ్చి గౌరవమివ్వాలని కొన్ని రోజులుగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండ్రోజుల కిందట మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పందించారు. టీచర్లకు రూ.2లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష చొప్పున ఇస్తామని ప్రకటించారు. త్వరలో కొత్త జీవో కూడా ఇస్తామన్నారు. అయితే కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా.. దానికి సంబంధించిన జీవోను తక్షణమే విడుదల చేసి పదివేల కుటుంబాలకు బాసటగా నిలువాలని అంగన్‌వాడీ ఉద్యోగులు కోరుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుతో పాటు అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం నేడు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చింది.

రాష్ట్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్టుల కింద దాదాపు 33,700 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో సుమారు 70వేల మంది టీచర్లు, హెల్పర్లు పనిచేస్తున్నారు. దశాబ్దాలుగా వీరంతా అతితక్కువ వేతనంతో పనిచేస్తున్నారు. ప్రస్తుతం టీచర్లకు రు.13,650, ఆయాలకు రూ.7800 వేతనం అందుతోంది. ఇన్నేండ్లు వారికి తప్పనిసరి రిటైర్మెంట్ లేదు. శక్తి ఉన్నంత వరకూ పనిచేసి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకునేవారు. వారికి తప్పనిసరి ఉద్యోగ విరమణను ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఏప్రిల్ 30 నాటికి 65 ఏండ్లు పూర్తి చేసుకున్న టీచర్లు, హెల్పర్లకు రిటైర్మెంట్ ప్రకటించింది. తమకు కనీస గౌరవం ఇవ్వకుండా.. పక్కన పెడుతున్నారని అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిటైర్మెంట్ బెన్‌ఫిట్స్ పెంచడంతో పాటు పెన్షన్, వీఆర్‌ఎస్ సౌకర్యం కల్పించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

జీవో విడుదల చేయాల్సిందే..

సర్కారు గతంలో ఇచ్చిన జీవో 10లో రిటైర్మెంట్ బెన్‌ఫిట్ కింద టీచర్లకు రూ.లక్ష, ఆయాలకు రూ.50వేలు పొందుపర్చింది. దీనిని అమలు చేస్తే తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రకటించినట్టుగా టీచర్లకు రూ. రెండు లక్షలు, ఆయాలకు లక్షపై కొత్త జీవో విడుదల చేస్తే.. దాదాపు 10వేల మందికి మేలు జరగనుంది. దాంతో వారు కూడా తమ విధుల నుంచి తప్పుకునే ఆస్కారం ఉంటుంది. కొత్త జీవో ఇచ్చేవరకు తమను విధుల్లో కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. జీవో వచ్చేదాకా మంత్రి హామీపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో వారంతా ఆందోళనకు సిద్ధమయ్యారు.

కొత్త జీవో తక్షణమివ్వాలి



అంగన్‌వాడీ టీచర్లకు, హెల్పర్స్‌కు నష్టం కలిగించే జీవో 10ని తక్షణమే రద్దు చేయాలి. రిటైర్మెంట్ బెన్‌ఫిట్ రెట్టింపు చేస్తామన్న మంత్రి హామీ మేరకు కొత్త జీవోను వెంటనే విడుదల చేయాలి. ఆ జీవోలో వీఆర్‌ఎస్ సౌకర్యం, పెన్షన్ పెంచుతూ నిర్ణయం తీసుకోవాలి. హెల్పర్లకు పాత పద్ధతిలోనే(ఎస్ఎస్‌సీ విద్యార్హత ప్రకారం) ప్రమోషన్ ఇవ్వాలి. వ్యతిరేక విధానాలతో రాష్ట్రంలోని టీచర్లు, హెల్పర్స్ తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి శుక్రవారం చలో హైదరాబాద్ చేపడుతున్నాం.

- పి.జయలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ)

మరోసారి తెరుచుకున్న 'రత్న భండార్'

పూరి : ఒడిశాలో పూరి జగన్నాథ దేవాలయంలోని రహస్య గది రత్న భండార్‌ను గురువారం మరోసారి తెరిచారు. ఉదయం 9:51 గంటలకు గది తెరిచి ఇందులోని విలువైన వస్తువులను లెక్కింపు కోసం తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌కి తరలించారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టూ సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు, తగినంత భద్రతా సిబ్బందిని మోహరించినట్లు పూరి ఎస్‌పి పినాక్ మిశ్రా తెలిపారు.

పాములు పట్టేవారిని, ఒడిశా ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, అగ్నిమాపక సిబ్బంది ఎటువంటి పరిస్థితిని ఎదుర్కొవడానికైనా సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు.

46 ఏళ్ల తరువాత ఈ నెల 14న ఈ గదిని తొలిసారిగా తెరిచిన సంగతి తెలిసిందే. గదిలో ఖజానాకు వెలుపలి ఉన్న వస్తువులను స్ట్రాంగ్ రూమ్‌కి తరలించారు. ఒడిశా ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ బిశ్వనాథ్ రాత్ నేతృత్వంలోని పర్యవేక్షక కమిటీ ఈ గది తెలుపులు తెరిచింది.

సారథి సూర్య!

ఆటలు

- సూర్యకు టీ20 జట్టు పగ్గాలు
- వన్డే, టీ20ల్లో వైస్ కెప్టెన్ గిల్
- వన్డే జట్టులో రోహిత్, విరాట్ కోహ్లి
- శ్రీలంక పర్యటనకు భారత జట్ల ఎంపిక

సెలక్షన్ కమిటీ ఊహించిన నిర్ణయమే తీసుకుంది. టీమ్ ఇండియా టీ20 ఫార్మాట్ పగ్గాలు అనూహ్యంగా సూర్యకుమార్ యాదవ్‌కు దక్కాయి. ఫిట్‌నెస్, పని భారం పరిగణనలోకి తీసుకుని హార్దిక్ పాండ్యను నాయకత్వ బృందం నుంచి తప్పించింది. టీ20 ప్రపంచకప్ విజయం సాధించిన జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించిన హార్దిక్ పాండ్య.. వైట్‌బాల్ ఫార్మాట్‌లో నాయకత్వ బాధ్యతలకు దూరమయ్యాడు. భారత జట్టు భవిష్యత్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌కు సెలక్షన్ కమిటీ ఓటేసింది. వైట్‌బాల్ ఫార్మాట్‌లో వన్డే, టీ20 జట్లకు శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. పొట్టి ప్రపంచకప్ విజయాన్ని ఆస్వాదిస్తున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి లంకేయులతో వన్డే సిరీస్‌కు రానున్నారు. భారత్, శ్రీలంక ద్వైపాక్షిక సిరీస్ ఆగస్టు 27న తొలి టీ20తో ఆరంభం కానుంది.

నవతెలంగాణ-ముంబయి

ఉత్కంఠ వీడింది. సస్పెన్స్‌కు తెరపడింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ విజయంతో రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకగా.. ఆ ఫార్మాట్‌లో నయా నాయకుడిని బీసీసీఐ ఆల్ ఇండియా సీనియర్ సెలక్షన్ కమిటీ గురువారం ఎంపిక చేసింది. పొట్టి ఫార్మాట్ సూపర్ స్టార్, మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్ భారత టీ20 జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. రోహిత్ గైర్హాజరీలో కెప్టెన్‌గా, టీ20 ప్రపంచకప్‌లో వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యను అజిత్ అగర్కార్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ పక్కనపెట్టింది. యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ భారత వైట్‌బాల్ ఫార్మాట్ జట్లకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. శ్రీలంక పర్యటనలో భారత టీ20, వన్డే జట్లకు వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపికయ్యాడు. గురువారం ముంబయిలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో సమావేశమైన సెలక్షన్ కమిటీ శ్రీలంక పర్యటనకు భారత జట్లను ఎంపిక చేసింది. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఓ ప్రకటనలో తెలిపింది.

సూర్యకు తొలి సవాల్

సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్సీ కొత్త కాదు. దేశవాళీ సర్క్యూట్‌లో ముంబయి రంజీ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ సారథ్యం వహించాడు. భారత జట్టుకు కెప్టెన్సీ వహించిన అనుభవం ఉంది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలతో ద్వైపాక్షిక టీ20 సిరీస్‌ల్లో భారత్‌ను ముందుండి నడిపించాడు. కానీ 2026 ఐసీసీ టీ20 ప్రపంచకప్ రోడ్‌మ్యాప్ దిశగా సెలక్షన్ కమిటీ ఓ అడుగు ముందుకేసింది. సూర్యకుమార్ యాదవ్‌కు ఈ ఫార్మాట్ సారథ్య పగ్గాలు అప్పగించింది. శ్రీలంకతో మూడు మ్యాచుల టీ20 సిరీస్‌తో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ ప్రయాణం ప్రారంభించనున్నాడు.



టీ20 ప్రపంచకప్‌లో వైస్ కెప్టెన్‌గా నిలిచిన హార్దిక్ పాండ్యకు సారథ్య పగ్గాలు దక్కటం లాంఛనమే అనుకున్నారు. కానీ ఇటీవల హార్దిక్ పాండ్య గాయాలు సెలక్షన్ కమిటీ ఆలోచనలను మార్చివేసింది. 2023 వన్డే వరల్డ్‌కప్‌కు సైతం హార్దిక్ పాండ్య గాయంతో దూరమయ్యాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో పాండ్య పని భారంపై సెలక్షన్ కమిటీ దృష్టి నిలిపింది. ఈ నేపథ్యంలోనే పాండ్యకు కెప్టెన్సీ పగ్గాలు ఇవ్వలేదని సమాచారం.

భవిష్యత్ అతడే

అజిత్ అగార్కర్ సారథ్యంలోని సీనియర్ సెలక్షన్ కమిటీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆసియా క్రీడల్లో భారత్‌కు సారథ్యం వహించిన రుతురాజ్ గైక్వాడ్‌ను కాదని.. జింబాబ్వే పర్యటన పగ్గాలు శుభ్‌మన్ గిల్‌కు అప్పగించింది. తాజాగా శ్రీలంక పర్యటనకు సైతం శుభ్‌మన్ గిల్‌కు కీలక బాధ్యతలు అప్పగించింది. భవిష్యత్‌ను గమనంలో ఉంచుకుని శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్సీ అప్పగించింది. 2027 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ కోసం శుభ్‌మన్ గిల్‌ను సారథ్య బాధ్యతలకు సిద్ధం చేస్తున్నట్టు చెప్పవచ్చు. ఇటీవల జింబాబ్వే పర్యటనలో ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌ను 4-1తో సాధించిన శుభ్‌మన్ గిల్.. సెలక్షన్ కమిటీని ఆకట్టుకున్నాడు.

ఆ ఇద్దరు వస్తున్నారు

: సీనియర్ క్రికెటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ శ్రీలంకతో వన్డే సిరీస్‌లో ఆడనున్నారు. టీ20 ప్రపంచకప్ విజయం అనంతరం ఆ ఫార్మాట్‌కు గుడ్ బై పలికిన దిగ్గజ క్రికెటర్లు.. ద్వైపాక్షిక సిరీస్‌తో చాంపియన్స్ ట్రోఫీ వేటకు సన్నద్ధం కానున్నారు. వాస్తవానికి గతంలో చిన్న జట్లతో ద్వైపాక్షిక సిరీస్‌లకు స్టార్ క్రికెటర్లు దూరంగా ఉండేవారు. యువ క్రికెటర్లను ఆ సిరీస్‌ల్లో ఆడించేవారు. కీలక ఆటగాళ్లకు ద్వైపాక్షిక సిరీస్‌ల్లో విశ్రాంతి ఇవ్వటంపై గౌతం గంభీర్ ఆలోచనలు వేరుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో వన్డే సిరీస్‌లో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ బరిలోకి దిగుతున్నారని చెప్పవచ్చు. ఇక టీమ్ ఇండియా చీఫ్ కోచ్‌గా నియమితులైన గౌతం గంభీర్‌కు సైతం శ్రీలంక పర్యటనలో తొలి పరీక్ష ఎదురు కానుంది. ఐపీఎల్ 2024 టైటిల్ విజయంతో ఊపుమీదున్న గంభీర్‌కు భారత జట్టు బాధ్యతలు సరికొత్త పరీక్ష పెట్టనున్నాయి. గంభీర్ తనదైన శైలిలో జట్టును నడిపించేందుకు శ్రీలంక పర్యటనతోనే షురూ చేయనున్నాడు. ఇక బీసీసీఐ వార్షిక కాంట్రాక్టు కోల్పోయిన శ్రేయస్ అయ్యర్ తిరిగి భారత జట్టులోకి రావటం గమనార్హం.



భారత టీ20 జట్టు : సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రింకూ సింగ్, రియాన్ పరాగ్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, శివం దూబె, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, ఖలీల్ అహ్మద్, మహ్మద్ సిరాజ్.

భారత వన్డే జట్టు : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, రియాన్ పరాగ్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హర్షిత్ రానా, శివం దూబె, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, ఖలీల్ అహ్మద్, మహ్మద్ సిరాజ్.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

సెన్సెక్స్@81వేలు



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు కొనుగోళ్ల మద్దతుతో ఆల్‌టైం రికార్డ్‌లను నమోదు చేస్తున్నాయి. సెన్సెక్స్ తొలిసారి 81,000, ఎన్ఎస్ఇ నిఫ్టీ 24,800 మార్క్‌ను అధిగమించాయి. గురువారం ఐటి, ఫైనాన్సీయల్, ఇతర స్టాక్స్ మద్దతుతో మార్కెట్లు పరుగులు పెట్టాయి. బిఎస్ఇ సెన్సెక్స్ ఉదయం ప్రతికూలతలోనే ట్రేడింగ్‌ను ప్రారంభించినప్పటికీ.. మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్ల మద్దతుతో పుంజుకుని చివరికి 627 పాయింట్ల లాభంతో 81,343 వద్ద ముగిసింది. నిఫ్టీ 188 పాయింట్ల లాభంతో 24,801కి చేరుకుంది. ఇంట్రాడేలో 24,837.75 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్-30లో టిసిఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. ఏషియన్ పెయింట్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఎన్‌టిపిసి, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 0.99 శాతం, 1.55 శాతం చొప్పున తగ్గాయి. నిఫ్టీలో ఐటి రంగ సూచీ ఏకంగా 2.2 శాతం పెరిగింది. ఫైనాన్సీయల్ సర్వీసెస్ 0.57 శాతం, ఎఫ్ఎంసిజి 0.96 శాతం, ఆటో 0.37 శాతం చొప్పున రాణించాయి.

యుఎఇలో వ్యాపార అవకాశాలపై క్యాంపెయిన్

- అసోచామ్ బి2బి సమావేశాలు

హైదరాబాద్ : యుఎఇలో వ్యాపార అవకాశాలపై క్యాంపెయిన్ చేపడుతున్నట్లు అసోచామ్ తెలిపింది. షార్జా, యుఎఇ ప్రభుత్వం సహకారంతో బి2బి సమావేశాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంది. దీనికి తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మద్దతును ఇస్తుందని వెల్లడించింది. జులై 22, 23 తేదిల్లో హైదరాబాద్‌లోని ఐటిసి హోటల్‌లో ఈ సమావేశాలను ఏర్పాటు చేస్తున్నట్లు అసోచామ్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణా డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఛైర్మన్ సిఎండి రవి కుమార్ రెడ్డి కటారు తెలిపారు. వ్యాపార ప్రోత్సాహకాలు, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, రష్యా, యూరప్లో వ్యూహాత్మక మార్కెట్‌లను చేరుకోవడంతో సహా, యుఎఇలో వ్యాపార కార్యకలాపాల ప్రారంభించే అవకాశాలపై అవగాహన కల్పించనున్నామన్నారు.

ఇన్ఫోసిస్‌లో తగ్గిన 1,908 మంది ఉద్యోగులు

- క్యూ1లో రూ.6,368 కోట్ల నికర లాభాలు



బెంగళూరు : దిగ్గజ టెక్ కంపెనీ ఇన్ఫోసిస్ 2024-25 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 7.1 శాతం వృద్ధితో రూ.6,368 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో రూ.5,945 కోట్ల లాభాలు నమోదు చేసింది. కంపెనీ రెవెన్యూ 3.6 శాతం పెరిగి రూ.39,315 కోట్లకు చేరింది. కాగా.. గడిచిన త్రైమాసికంలో ఇన్ఫోసిస్‌లో ఉద్యోగుల సంఖ్య 1,908 తగ్గింది. వరుసగా ఆరో త్రైమాసికంలోనూ మానవ వనరుల్లో తగ్గుదల చోటు చేసుకోవడం గమనార్హం. 2024 జూన్ ముగింపు నాటికి మొత్తంగా 3,15,332 మంది ఉద్యోగులకు పరిమితమయ్యారు. మార్చి ముగింపు నాటికి ఈ సంఖ్య 3,17,240గా ఉండగా.. ఏడాదిలో నికరంగా 20,962 మంది ఉద్యోగులు తగ్గడం గమనార్హం. కాగా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో కొత్తగా 20వేల మంది ఫ్రెషర్లను తీసుకోనున్నట్లు ఆ కంపెనీ వెల్లడించింది.

బిఎఫ్ఐఎల్‌కు రూ.497 కోట్ల నిధులు

హైదరాబాద్ : బాలు ఫోర్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (బిఎఫ్ఐఎల్) రూ.496.80 కోట్ల నిధులు సమీకరించనున్నట్లు తెలిపింది. ఈక్విటీ షేర్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా ఈ నిధులను పొందనున్నట్లు వెల్లడించింది. నిధుల కోసం రూ.10 ముఖ విలువ కలిగిన 45,00,000 ఈక్విటీ షేర్లను రూ.350తో జారీ చేయడానికి కంపెనీ బోర్డు ఆమోదం తెలిపిందని బిఎఫ్ఐఎల్ వెల్లడించింది. దీంతో రూ.162 కోట్లు, ఫుల్లీ కన్వర్టేబుల్ వారెంట్లను జారీ చేయడం ద్వారా 360 కోట్లు పొందనున్నట్లు పేర్కొంది. భారత్ ఆత్మనిర్భర్‌లో భాగంగా రక్షణ, రైల్వే, ఏరోస్పేస్ రంగాలలో స్వావలంబన చేయడంలో తన పాత్ర సామర్థ్యాన్ని బలోపేతం చేయాలని నిర్దేశించుకున్నట్లు ఆ కంపెనీ పేర్కొంది.

మాజీ విదేశాంగ, రక్షణ మంత్రులకు పార్టీ నుంచి ఉద్వాసన

- చైనా కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం



బీజింగ్ : తొలగించబడిన విదేశాంగ మంత్రి కమ్యూనిస్టు పార్టీకి చేసిన రాజీనామాలను చైనా పాలక పార్టీ గురువారం ఆమోదించింది. కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీకి కిన్ గాంగ్ చేసిన రాజీనామాను ఆమోదిస్తూ, మాజీ రక్షణ మంత్రి లీ షంగ్ఫూ, మరో ఇద్దరు సైనిక జనరల్స్‌ను కూడా పార్టీనుండి బహిష్కరిస్తూ తీసుకున్న నిర్ణయాలను ధ్రువీకరించింది. గురువారం ముగిసిన చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఉన్నత స్థాయి సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఏర్పాటైన నాలుగు రోజుల చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్లీనరీ సమావేశాల ముగింపులో ఈ మేరకు ప్రకటన వెలువడింది. చైనా విదేశాంగ మంత్రిగా అత్యంత తక్కువ కాలం పనిచేసిన కిన్ గాంగ్ అకస్మాత్తుగా 2023లో ప్రజలకు కనిపించకుండా పోయారు. ఆయన ఎక్కడున్నారో కూడా ఆచూకీ తెలియరాలేదు. ఆయనను ఎందుకు పదవి నుంచి తొలగించారో కారణం తెలియరాలేదు. కిన్ స్థానంలో వాంగ్ యిని విదేశాంగ మంత్రిగా తీసుకువచ్చారు. ఆయన పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడుగా కూడా వున్నారు. అంతకుముందు కిన్ గాంగ్‌ను స్టేట్ కౌన్సెలర్ పదవి నుంచి కూడా తొలగించారు. చైనా పార్లమెంట్ నుండి రాజీనామా చేసేందుకు అనుమతించారు. జనరల్ లి షంగ్ఫూ, మరో ఇద్దరు సీనియర్ జనరల్స్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తూ పార్టీ పొలిట్‌బ్యూరో తీసుకున్న నిర్ణయాన్ని కూడా ప్లీనరీ సమావేశం ధ్రువీకరించింది. షంగ్ఫూపై వచ్చిన అవినీతి ఆరోపణలపై ఆయనను విచారిస్తున్నారు. అవినీతి, క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడిన మరో జనరల్ సున్ జినింగ్‌ను కూడా పార్టీనుండి తొలగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని సమావేశం ధ్రువీకరించింది.

కాశ్మీర్‌లో ఎదురుకాల్పులు

- ఇద్దరు జవాన్లకు గాయాలు

జమ్ము : జమ్ముకాశ్మీర్‌లో గురువారం ఉదయం మరో ఎన్‌కౌంటర్ జరిగింది. దోడా జిల్లాలోని అటవీ గ్రామంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఎన్‌కౌంటర్ కొనసాగుతోందని అన్నారు. జడ్డాన్ బాటా గ్రామంలోని కస్టిఘర్ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో సెర్చ్ ఆపరేషన్ నిమిత్తం ఏర్పాటు చేసిన తాత్కాలిక సెక్యూరిటీ శిబిరంపై గురువారం తెల్లవారుజామున 2.00 గంటల సమయంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు అధికారులు తెలిపారు. దోడా జిల్లాలో గత మూడు రోజుల్లో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్ మూడవది. దోడాలోని డెస్సా ప్రాంతంలో సోమవారం ఉగ్రవాదులు జరిపిన దాడిలో నలుగురు జవాన్లు మరణించిన సంగతి తెలిసిందే.

ఏపీలో పంటల బీమా దారెటు?

- తొలుత మోడీ పథకాలకు మార్గం వేసింది టిడిపినే
- స్వంతంగా అని.. తిరిగి వెనక్కొచ్చిన వైసిపి
- పదేళ్లుగా విపత్తు రైతును ఆదుకోని స్కీమ్‌లు
- ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏం చేయబోతోంది?
- గడుస్తున్న ఖరీఫ్

అమరావతి : ఏపీలో గత ప్రభుత్వ హయాంలో అమలైన పంటల బీమా స్థానే రైతులకు మరింత ప్రయోజనం కలిగించేలా మెరుగైన పథకాన్ని తెస్తామని టిడిపి కూటమి సర్కారు నిర్ణయించడంతో వ్యవసాయదారుల్లో ఆసక్తి నెలకొంది. కొత్త పథకంపై అధ్యయనానికి ముగ్గురు మంత్రులతో కమిటీ వేయడంతోపాటు నెల రోజుల్లో సదరు కమిటీ నివేదిక ఇవ్వాలని రాష్ట్ర కేబినెట్ తీర్మానించడంతో రైతుల్లో ఒకింత కుతూహలంతో పాటు పలు సందేహాలూ వ్యక్తమవుతున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే నెలన్నర ముగియగా, ఇంకో నెల రోజుల్లో బీమా పథకంపై మంత్రుల కమిటీని నివేదిక ఇవ్వమన్నారు. నెల రోజుల్లో నివేదిక వచ్చినా, ఉత్తర్వులొచ్చి కార్యాచరణలోకి రావాలంటే మరింత సమయం పడుతుంది. కొత్త పథకం వచ్చే వరకన్నా ప్రస్తుత పథకాలు ఉంటాయా? లేదా? అనే ప్రశ్నలు తలెత్తాయి. ఒకవేళ సమయం మించిపోతే రైతులకు ప్రభుత్వం ఏ విధంగా న్యాయం చేస్తుందన్న చర్చ మొదలైంది.

అప్పుడు సై అని..

మోడీ ప్రభుత్వం 2016లో, అంతకుముందున్న పంటల బీమా పథకాలను రద్దు చేసి ఫసల్, వాతావరణ ఆధారిత బీమా స్కీంలను ప్రవేశపెట్టింది. అప్పటివరకు కేంద్ర ప్రభుత్వరంగంలోని వ్యవసాయ పంటల బీమా సంస్థ (ఎఐఎస్) ఒక్కటే క్రాప్ ఇన్సూరెన్స్‌ను నిర్వహించగా, ఆ రంగంలోకి ప్రైవేటు కంపెనీలను చొప్పించింది.



అప్పుడు ఎన్‌డిఎలో ఉన్న టిడిపి మన రాష్ట్రంలోనూ ఆ పథకాలకు జైకొట్టింది. వైసిపి వచ్చాక కేంద్ర పథకాల వలన రైతులకు న్యాయం జరగట్లేదని చెప్పి స్వంతంగా పంటల బీమాను 2019 రబీ నుంచి రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించింది. అయితే కేంద్ర పథకాల గైడ్‌లైన్స్‌నే ఇక్కడా పాటించింది. రైతుల తరఫున ప్రీమియాన్ని తానే చెల్లించి ఉచిత పంటల బీమా అమలు చేసింది. అంతేకాకుండా ఎపి ప్రభుత్వం స్వంతంగా ఇన్సూరెన్స్ కంపెనీని నెలకొల్పేందుకు ప్రయత్నాలు చేయగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ వద్ద మోకాలడ్డింది. దాంతో పాటు రైతుల ప్రీమియంలో భరించాల్సిన తన వాటా నిధులివ్వకుండా బిగబట్టింది. కేంద్ర పథకాల్లో చేరాలన్న కేంద్ర ఒత్తిడికి తలొగ్గిన వైసిపి ప్రభుత్వం 2022 ఖరీఫ్ నుంచి తిరిగి కేంద్ర పథకాల్లో చేరింది. మళ్లీ ప్రైవేటు కంపెనీలు వచ్చి పడ్డాయి. కాగా ఇప్పటి వరకు 2022-23 రబీ, 2023 ఖరీఫ్, 2023-24 రబీ క్లెయిములు చెల్లించలేదు. టిడిపి హయాంలో, వైసిపి స్వంతంగా నిర్వహించిన పథకాల్లో, అనంతరం కేంద్ర పథకాల్లో విపత్తుల వల్ల వాస్తవంగా నష్టపోయిన రైతులందరికీ బీమా దక్కలేదు.

కేంద్రాన్ని కాదంటుందా?

ఇ-క్రాప్‌లో నమోదే అర్హతగా వైసిపి సర్కారు బీమాను అమలు చేయడం మూలంగా గుర్తింపునకు నోచుకోని కౌలు రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. సాంకేతిక కారణాలు, సిబ్బంది తప్పిదాలు, నిర్వహణా లోపాలు, ఎర్రర్స్ వలన పెద్ద సంఖ్యలో భూమి కలిగిన రైతులు సైతం బీమా కోల్పోయారు. ఈ అంశాలపై టిడిపి కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. రైతుల భాగస్వామ్యంతో బీమా అంటోంది సర్కారు. దాంతో ఉచిత పంటల బీమా అమలవుతుందా లేదా అన్న భయాలు రైతుల్లో కలుగుతున్నాయి. ఇ-క్రాప్‌ను ఎత్తేసి గతంలో మాదిరి బ్యాంకుల్లో రుణాలు తీసుకునే సమయంలోనే రైతుల నుంచి ప్రీమియం మినహాయించుకునే పద్ధతిని ప్రవేశపెడతారా? అలా అయితే ప్రీమియాన్ని రైతులే భరించాల్సి ఉంటుంది. బ్యాంకుల్లో లోన్లు ఇవ్వని కారణంగా కౌలు రైతులకు ఇక్కడా నష్టం వాటిల్లుతుంది. ఒక వేళ ఉచిత పంటల బీమా అయితే రైతుల వాటా ప్రీమియాన్ని ప్రభుత్వం రైతుల అకౌంట్‌లో డిబిటి పద్ధతిలో జమ చేయాల్సి ఉంటుంది. నాన్-లోనీ ఫార్మర్స్‌కు బీమా అవకాశం ఉన్నా అది రైతుల ఇష్టా ఇష్టాలపై ఆధారపడి ఉంటుంది. ఈ కేటగిరీలోకి కౌలు రైతులొచ్చినా ప్రీమియం భారం వారిపైనే పడుతుంది. ఈ కేటగిరీలో ఉన్న కౌలు రైతుల ప్రీమియాన్ని ప్రభుత్వం పెట్టుకుంటేనే వారికి న్యాయం జరుగుతుంది. ఇంకో ముఖ్య విషయం ఏంటంటే... మోడీ ప్రభుత్వం 2016లో ఫసల్ బీమాను ప్రవేశపెట్టినప్పుడు దాన్ని టిడిపి సర్కారు రాష్ట్రంలో అమలు చేసింది. వైసిపి సర్కారు ఆ పథకం వద్దన్నా ఒత్తిడి చేసి మరీ తిరిగి కేంద్ర పథకాల్లో చేర్చింది బిజెపి సర్కారు. ఇప్పుడు కేంద్ర పథకాలను కాదని ఎన్‌డిఎలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందా అనేది అతి పెద్ద సందేహం.

ఏపీలో ఉద్రిక్తతలు

- పుంగనూరులో మిథున్‌రెడ్డిని అడ్డుకున్న టిడిపి నేతలు
- పరస్పరం రాళ్ల దాడులు
- పలు వాహనాలు ధ్వంసం
- వినుకొండలో వైసిపి కార్యకర్త దారుణహత్య





రెడ్డెప్ప ఇంటిముందు ఇరు పార్టీల శ్రేణులకు సర్దిచెబుతున్న పోలీసులు , దగ్ధమవుతున్న రెడ్డెప్ప వాహనం (ఇన్‌సెట్‌లో)

పుంగనూరు, వినుకొండ : చిత్తూరు జిల్లా పుంగనూరులో, పల్నాడు జిల్లా వినుకొండలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం ఉదయం ఎంపి మిథున్‌రెడ్డిని టిడిపి నేతలు అడ్డుకున్నారు. దీంతో ఇరువురు కార్యకర్తలు రాళ్ల దాడికి దిగారు. పలు వాహనాలు ధ్వంస మయ్యాయి. బుధవారం రాత్రి వినుకొండలో వైసిపి యువజన నాయకుడిని దారుణంగా హత్య చేశారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో ఇటీవల కూల్చివేసిన ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించేందుకు మాజీ ఎంపి రెడ్డెప్పతో కలిసి వెళ్లేందుకు ఆయన ఇంటికి రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి వెళ్లారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు నగరంలోని అంబేద్కర్ సర్కిల్ నుంచి ప్రదర్శనగా టీచర్స్ కాలనీలోని రెడ్డెప్ప ఇంటి వద్దకు చేరుకున్నారు. అప్పటికే అప్రమత్తమైన పోలీసులు రెడ్డెప్ప ఇంటి చుట్టూ పహారా ఏర్పాటు చేశారు. ఇంటి సమీపంలోకి వెళ్లిన టిడిపి నాయకులపై వైసిపి కార్యకర్తలు రాళ్లు రువ్వారు. దీంతో రెడ్డెప్ప ఇంటిని టిడిపి కార్యకర్తలు చుట్టుముట్టి రాళ్లదాడి చేశారు. వైసిపి నాయకులకు చెందిన పలు వాహనాలను ధ్వంసం చేశారు. చిత్తూరు మాజీ ఎంపి రెడ్డెప్ప వాహనానికి నిప్పుపెట్టారు. ఉదయం నుంచి మధ్యాహ్నం మూడు గంటలకు వరకూ ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఇరువురుని చెదరగొట్టినా పరిస్థితి అదుపులోకి రాలేదు. దీంతో ఎంపి మిథున్‌రెడ్డి గన్‌మెన్ మూడురౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. అతికష్టం మీద ఎంపిని అడిషనల్ ఎస్‌పి బయటకు తీసుకువచ్చారు. ఎంపి వెళ్లిన తర్వాత పోలీసులు ఇరువురు కార్యకర్తలను చెదరగొట్టారు. ఈ ఘర్షణలో టిడిపికి చెందిన వారు 12 మంది, వైసిపికి చెందిన వారు ఇద్దరు గాయపడ్డారు.

పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని ముళ్లమూరు బస్టాండ్‌లోని ప్రభుత్వ మద్యం దుకాణం సూపర్‌వైజర్, వైసిపి యువజన నాయకుడు షేక్ రషీద్‌ను (28) బుధవారం రాత్రి నడిరోడ్డుపై అందరూ చూస్తుండగా జిలాని అనే వ్యక్తి నరికి చంపాడు. మెడ, తల, చేతులను నరికివేశాడు. జిలాని టిడిపి కార్యకర్త అని వైసిపి నాయకులు ఆరోపిస్తున్నారు. ఉద్రిక్తత నేపథ్యంలో పట్టణంలో పోలీసులు 144 సెక్షన్‌ను విధించారు. ఎస్‌పి సహా పోలీసు యంత్రాంగంతో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోస్టుమార్టం పూర్తయ్యే వరకూ ఆస్పత్రి వద్ద స్పెషల్ పార్టీ పోలీసులు మోహరించారు. మృతదేహాన్ని చూడ్డానికి వచ్చిన వారిని పరిమితంగానే అనుమతిస్తున్నారు. ప్రస్తుతం మృతుని ఇంటి వద్ద, పట్టణంలోనూ పోలీసులు బందోబస్తు కొనసాగుతోంది.

రాజకీయ కోణం లేదు : గుంటూరు రేంజ్ ఐజి , పల్నాడు ఎస్‌పి

ఈ హత్య వెనుక రాజకీయ కోణమేమీ లేదని, పాత, వ్యక్తిగత కక్షల నేపథ్యంలో జరిగిందని గురువారం విలేకరుల సమావేశంలో గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, పల్నాడు జిల్లా ఎస్‌పి కె.శ్రీనివాసరావు చెప్పారు. గతంలో ఇరువురు వైసిపి నాయకుడు పిఎస్ ఖాన్ గ్రూపులో తిరిగేవారని, పరస్పర విద్వేషాలతో బయటకు వచ్చారు. గతంలో కూడా ఒకరి బైక్‌ను మరొకరు ధ్వంసం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి రషీద్‌ను జిలాని హత్య చేశారని ఐజి, ఎస్‌పి చెప్పారు. నిందితుడితో పాటు మరో ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామన్నారు.

జిటి మాల్‌పై చర్యలు



బెంగుళూరు : పంచె కట్టుతో వచ్చారన్న కారణంతో ఫక్కీరప్ప అనే రైతుకు ప్రవేశం నిరాకరించిన బెంగళూరులోని జిటి మాల్‌పై కర్ణాటక ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ఏడు రోజుల పాటు మాల్‌ను మూసివేయాలని ఆదేశించింది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బి సురేష్ శాసనసభలో గురువారం వెల్లడించారు. ఈ నెల 16న తన కుమారుడుతో కలిసి సినిమా చూసేందుకు మాల్‌కు వచ్చిన రైతును సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవడం దేశవ్యాప్తంగా విమర్శలకు దారి తీసిన సంగతి తెలిసిందే.


బహుళ రంగాల్లో పరిష్కారాల కేంద్రంగా భారత్

- సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధిస్తాం : భారత్ నిబద్ధతను నొక్కి చెప్పిన నిటి అయోగ్ వైస్ ఛైర్‌పర్సన్ బెరీ

ఐక్యరాజ్య సమితి : పబ్లిక్ సర్వీస్ డెలివరీ, డిజిటలైజేషన్‌తో సహా పలు రంగాల్లో పరిష్కారాలను అందించే వనరుగా భారత్ రుజువు చేసుకుంటోందని నిటి అయోగ్ వైస్ ఛైర్‌పర్సన్ సుమన్‌బెరీ వ్యాఖ్యానించారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లుగా పిలిచే బహుళ జాతీయ కార్పొరేషన్లతో సహా అనేక రంగాల్లో భారత్ తనదైన పరిష్కారాలు చూపుతోందన్నారు. ఐక్యరాజ్య సమితికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. జీ-20 అధ్యక్ష బాధ్యతల నిర్వహణలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను పొందుపరచడం ద్వారా పెద్దగా అవకాశాలు లేని తమ ప్రజలకు అంతర్జాతీయ సమాజం ఇచ్చే పవిత్రమైన నిబద్ధత ఇదేనని ప్రకటించిందన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో భారత్ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. 'ప్రభుత్వాలు తమ ప్రజలకు ప్రకటించే నిబద్ధతే ఈ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, 21వ శతాబ్దంలో మంచి జీవితానికి ఇదొక తరహా నిబద్ధత' అని ఆయన వ్యాఖ్యానించారు. 2047కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న ప్రధాని మోడీ దార్శనికతపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, 25ఏళ్ల కాలంలో ఒకే అంశంపై ఏక దృష్టితో కేంద్రీకరించడం ద్వారా ఎంత వరకు సాధించగలమన్నదీ మోడీ ప్రస్తావించారని బెరీ చెప్పారు. భారత కార్మిక వర్గానికి చాలా మంచి అవకాశాలున్నందున ఇది అమృతకాలమని స్పష్టం చేశారు. నైపుణ్యాలను పెంచుకోవడం, మరింత మెరుగైన ఉపాధి అవకాశాలు, ఉత్పాదకతను పెంచుకోవడం ద్వారా వున్న వాటిల్లో ఎక్కువ అవకాశాలను మనం ఉపయోగించుకోవాల్సి వుందన్నారు. జులై 8 నుంచి 17 వరకు ఆర్థిక సామాజిక మండలి ఆధ్వర్యంలో ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో సుస్థిరాభివృద్ధిపై ఉన్నతస్థాయి రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పిఎఫ్) సమావేశాల్లో పాల్గొనేందుకు బెరీ న్యూయార్క్ వచ్చారు. పలు సంక్షోభాలు ముసిరిన వేళ దారిద్ర్యాన్ని నిర్మూలించడం, 2030 ఎజెండాను అమలు చేయడమన్నది ఈ వేదిక ప్రధాన ఉద్దేశ్యంగా వుంది.

మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు

- కేంద్రహోంమంత్రి అమిత్‌షా



న్యూఢిల్లీ: గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సూచించారు. ఆయన అధ్యక్షతన నార్కో-కో ఆర్డినేషన్ సెంటర్ 7వ అపెక్స్ లెవెల్ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో వర్చువల్‌గా రాష్ట్ర ప్రభుత్వాల తరఫున సీఎస్, హోం శాఖ ముఖ్యకార్యదర్శులు ,ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శులు, పీసీసీఎఫ్ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధించి ప్రత్యేక టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేయడంతోపాటు పెద్దయెత్తున చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు.. అలాగే విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు తీసుకొచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వివరించారు.

ఈయూ నాయకత్వాన్ని నిర్ణయించనున్న ఇద్దరి మహిళల ఘర్షణ - పొలిటికో



యూరోపియన్ కమీషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్ భవిత చాలా మటుకు ఇటాలియన్ ప్రధాన మంత్రి జార్జియా మెలోని తీసుకున్న నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని వార్తాసంస్థ పొలిటికో రాసింది. మెలోని కన్జర్వేటివ్స్ అండ్ రిఫార్మిస్ట్స్ (ఈసీఆర్) గ్రూప్‌ను విడిచిపెట్టిన ఆరుగురు జాతీయ నాయకుల మధ్య జరిగిన రహస్య ఒప్పందంతో జర్మన్ రాజకీయ నాయకురాలు గత నెలలో యూరోపియన్ యూనియన్ పదవికి రెండోసారి నామినేటైంది. గురువారం మధ్యాహ్నం యూరోప్‌లోని ఇద్దరు అత్యంత శక్తివంతమైన మహిళలు తమ ప్రాబల్యం కోసం పోటీపడుతున్నారు. వారిలో ఒకరు మాత్రమే విజేతగా నిలిచే అవకాశం ఉంది అని పొలిటికో పేర్కొంది. 720 మంది సభ్యుల యూరోపియన్ పార్లమెంట్‌లో వాన్ డెర్ లేయెన్‌కు 361 ఓట్లు అవసరం. ఆమెకు సంప్రదాయవాదులు, ఉదారవాదులు, గ్రీన్స్, సోషలిస్టుల మద్దతు ఉంది. అయితే యూరోపియన్ పార్లమెంట్ సభ్యులలో 15 శాతం వరకు రహస్య బ్యాలెట్‌లో ఆమెకు మద్దతు ఇవ్వకపోవచ్చు. పొలిటికో ప్రకారం మెలోని కి గల 78 ఓట్లు ఫలితాన్ని మార్చవచ్చు. మెలోని గ్రూపు ఈసీఆర్ ఏ వైపు మొగ్గు చూపుతుందనేది ఇప్పటికీ అస్పష్టంగా ఉంది.

ఇటాలియన్ ప్రధాని కార్యసాధకురాలు. యూరోపియన్ యూనియన్ నాయకత్వానికి దగ్గరగా ఉండాలా లేదా ఇటలీలో తన రాజకీయ సూత్రాలు, సంకీర్ణ భాగస్వాములకు విధేయతతో ఉండటం మధ్య ఎంపికను ఆమె ఎదుర్కొంటుంది. ఆమె సంకీర్ణ భాగస్వామి మాటియో సాల్విని వాన్ డెర్ లేయెన్‌పై వ్యతిరేకతను కీలకమైన విధానంగా మార్చింది. పొలిటికో ప్రకారం, ఇటలీని సంతోష పరచడానికి యూరోపియన్ యూనియన్ నాయకత్వం అనేక రాయితీలను అందించింది. వాన్ డెర్ లేయన్ విఫలమైతే బ్రస్సెల్స్‌లో ప్లాన్ లేదు. అయితే కోవిడ్-19 వ్యాక్సిన్ల కోసం ఫైజర్‌తో చేసుకున్న ఒప్పందాల గురించి వాన్ డెర్ లేయన్ ప్రజలతో తగినంత పారదర్శకంగా వ్యవహరించలేదని బుధవారంనాడు యూరోపియన్ యూనియన్ జనరల్ కోర్ట్ తీర్పు చెప్పింది. ఈ కేసును గ్రీన్స్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు తీసుకువచ్చారు. గురువారం నాడు జరగబోయే ఓటులో ఆమెకు వారి మద్దతు అవసరం. జూన్ ఆరంభంలో జరిగిన యూరోపియన్ పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లు సోషలిస్టులు, డెమొక్రాట్‌లు, గ్రీన్స్, రెన్యూ యూరోప్‌లను ఓడించటంతో వీరంతా సీట్లు కోల్పోయారు. వాన్ డెర్ లేయెన్ యూరోపియన్ పీపుల్స్ పార్టీ (ఇపిపి) కూటమి కేవలం ఒక్క సీటును మాత్రమే గెలుచుకుంది. మెలోనీకి చెందిన ఈసీఆర్, ఐరోపాలో తిరుగుబాటు చేసిన పేట్రియాట్స్ గణనీయమైన లాభాలను పొందాయి.

ఎన్నికల ఫలితాన్ని మార్చేందుకు మస్క్ యత్నం :బైడెన్

ప్రపంచ సమకం



రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు మద్దతునిచ్చే సమూహానికి బిలియనీర్ ఎలోన్ మస్క్ పెద్దఎత్తున సహకారం అందించాలని యోచిస్తున్నట్లు వచ్చిన వాదనలను అనుసరించి, ఎలోన్ మస్క్ ముఠాలోని సంపన్నులు అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆరోపించాడు. 'నేను అనారోగ్యంతో ఉన్నా' అని బైడెన్ వ్యక్తిగత సోషల్ మీడియా ఖాతాలో బుధవారం ఒక పోస్ట్ పేర్కొంది. అదే రోజు బైడెన్‌కు కోవిడ్ -19 పాజిటివ్ అనే వార్త వెలువడింది. డెమొక్రాటిక్ విరాళాల వేదిక యాక్ట్ బ్లూ ద్వారా బైడెన్ ప్రచారంలో పాల్గొనాలని పోస్ట్ అమెరికన్లకు పిలుపునిచ్చింది. శనివారం జరిగిన ర్యాలీలో ట్రంప్‌ను హత్య చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తి థామస్ క్రూక్స్ తన 17వ ఏట దానికి చిన్న విరాళం అందించినందున ఈ నిధుల సేకరణ వేదిక ప్రజల దృష్టిని ఆకర్షించింది. బైడెన్ పిచ్‌పై స్పందిస్తూ, మస్క్ ఇలా అన్నాడు: ' నేను అతని తలపై అద్దె లేకుండా జీవిస్తున్నాను. బైడెన్ 2020లో తన డెమొక్రాటిక్ నామినేషన్‌ను ఎలైట్ కుట్ర కతజ్ఞతలుగా పొందినట్లు ఆరోపణలను ఎదుర్కొన్నాడు. ప్రైమరీ రేసులో ముందంజలో ఉన్న ప్రోగ్రెసివ్ సెనేటర్ బెర్నీ శాండర్స్‌ను తగ్గించేందుకు శక్తివంతమైన పార్టీ ఆపరేటర్లు, సంపన్న దాతలు , మీడియా అతని అభ్యర్థిత్వం చుట్టూ చేరిందని విమర్శకులు పేర్కొన్నారు. డెమొక్రాటిక్ పార్టీలోని విస్తత విభాగాలు బైడెన్‌ను ఈ సంవత్సరం రేసు నుండి తప్పుకోవాలని ఒత్తిడి చేస్తున్నందున, అతని మానసిక స్థితి, అతను ట్రంప్‌ను మళ్లీ ఓడించలేడనే ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో ట్రంప్‌నకు వ్యతిరేకంగా జరిగిన వినాశకరమైన చర్చ తర్వాత బైడెన్ ఎక్కువ పరిశీలనకు గురయ్యాడు.

అతను మానసికంగా మరో నాలుగేండ్లు పదవిలో ఉండలేడనే భావనకు ఆజ్యం పోశారు. సరిహద్దు భద్రతను పెంచడం, కొన్ని సంప్రదాయవాద విధానాలకు మస్క్ బహిరంగంగా మద్దతునిస్తున్నాడు. ఈ వారం అతను తన వ్యాపారాలను కాలిఫోర్నియా నుండి టెక్సాస్‌కు తరలిస్తానని ప్రకటించాడు. ట్రంప్‌నకు మద్దతు ఇచ్చే కొత్త సూపర్ పొలిటికల్ యాక్షన్ కమిటీ (పీఏసీ)కి నెలకు దాదాపు 45 మిలియన్ డాలర్లు విరాళంగా ఇవ్వాలని మస్క్ యోచిస్తున్నట్లు మీడియా తెలిపింది.